ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్ fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 243 పేజీలు: 10+4 వెల: 6.50

హెజ్బుల్లా కొత్త చీఫ్ హాషేం సైఫుద్దీన్
ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీ 'జన్ సురాజ్' 5

# ఇక పిసిసి ప్రక్షాళన



## జిల్లా కాంగ్రెస్ పగ్గాలు ఎమ్మెల్యేలకు అప్పగించాలనే ప్రతిపాదనలు
## మూడు లేదా ఐదు వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు
## కార్యవర్గం ఏర్పాటు తర్వాత అనుబంధ సంఘాలు
## పార్టీ బలోపేతం దిశగా మార్పులు, చేర్పులు

**హైదరాబాద్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మమహేష్ కుమార్ ఎంపిక కావడంతో కొత్త కార్యవర్గం కూర్పుతో టిపిసిసి ప్రక్షాళనకు దృష్టిని సారించారు. మహేశ్‌కుమార్ పదివీ బాధ్యతలు స్వీకరించాక పాత కార్యవర్గం పూర్తిగా రద్దైపోయింది. డిసిసిలు అధ్యక్షులుగా ఎమ్మెల్యేలకు బాధ్యతలు ఇవ్వాలనే ప్రతిపాదన కొత్త టిపిసిసి చీఫ్ ముందుకు వచ్చింది. జిల్లా కాంగ్రెస్ పగ్గాలు ఎమ్మెల్యేల చేతిలో పెడితే ఎలా ఉంటుందనే అంశపై కూడా తర్జనభర్జనలు పడుతున్నారు. ఇదిలా ఉంటే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులు మాత్రం రద్దుకాలేదని పాతవారు కొనసాగుతూనే ఉన్నారని టిపిసిసి చీఫ్ మహేష్ ప్రకటించారు. పిసిసి కార్యవర్గం ఏర్పాటు తరువాత మిగితా అనుబంధ సంఘాలు సంస్థాగత మార్పులపై మహేష్ దృష్టిపెట్టే అవకాశం ఉంది. మూడు నుంచి ఐదు వర్కింగ్ ప్రసిడెంట్లు నియమించే అవకాశం ఉందని బొమ్మ మహేష్‌గౌడ్ సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు మార్పులు చేర్పులు చేసేందుకు మహేష్ దృష్టిని కేంద్రీకరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 38నెలపాటు టిపిసిసి అధ్యక్షుడిగా కొనసాగినారు. ప్రతికూల పరిస్థితిలో ఆయన పార్టీ పగ్గాలు చేపట్టి విజయం వైపు కార్యకర్తలను నాయకులను నడిపించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడమే కాకుండా లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు గౌరవప్రదమైన స్థానాలు వచ్చి ఢిల్లీ తలెత్తుకొని ప్రతిపక్షంగా నిలుచొనే ప్రయత్నంచేశాడు. తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన తరువాత ఇప్పటి వరకు ముగ్గురు పార్టీని నాయకత్వం వహించారు. టిపిసిసి నాలుగవ అధ్యక్షుడిగా బొమ్మ >>2



## దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటాం
### లక్ష్యాలు మించి నాటిన తెలంగాణ
### పదేళ్లు పూర్తి చేసుకున్న 'మన్‌కీబాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మన్‌కీబాత్ పేరిట ఆకాశవాణి కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ ఉద్వేగభరితం అయ్యారు. 'మాకే నామ్‌సే ఏక్‌పేడ్' అన్న నినాదంతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని చెపుతూ దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటామన్నారు. 114వ మన్‌కీబాత్ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను ప్రశంసించారు. అనుకున్న లక్ష్యంకంటే ఎక్కువగా మొక్కలను నాటి తెలంగాణ ప్రజలు కొత్తరికార్డు సాధించారని అన్నారు. తెలంగాణతోపాటు యుపి, గుజరాత్; మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా రికార్డు అధిగమించాయని అన్నారు. గుజరాత్‌లో 15 కోట్లు, యుపిలో 26 కోట్లకుపైగా మొక్కలు నాటారన్నారు. తల్లిపేరుతో మొక్కలు నాటడం అనేది ఒక సెంటిమెంట్ అని అందుకే దేశ ప్రజలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారన్నారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారని, ఈ కారణంగానే దేశంలో కొతనత మొక్కలు పుట్టాయన్నారు. తగ్గిపోతున్న వన సంపద మళ్లీపెరుగుతుండటం ఎంతో సంతోషకరమని అన్నారు. అదేవిధంగా మేకిన్ ఇండియా కార్యాచరణను ప్రారంభించి కూడా పదేళ్లు పూర్తిచేసుకున్నామని దీనివల్ల మనకు >>2



ఆదివారం అమెరికాలోని సదరన్ కాలిఫోర్నియాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## పేదలను అడ్డంపెట్టి బిల్డర్ల వ్యాపారం
### ఆక్రమణలను ఆపకపోతే హైదరాబాద్‌కే ప్రాణాంతకం
### నదీ గర్భంలో ఇళ్ల నిర్మాణాలా?
### అభివృద్ధి, స్వేచ్ఛకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత
### అమెరికాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్29:** అభివృద్ధి, స్వేచ్ఛ ప్రధాన అంశాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అమెరికాలోని సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అమెరికాలో స్థిరపడిన తెలుగువారి మేధస్సు అంతా తెలంగాణ రాష్ట్రంతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం అవకాశం ఉన్నా ఉపయోపడాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించాలని వారిని కోరారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్.. ఇళ్లనిర్మాణం పేరిట రాళ్లు కనుమరుగైపోయాయి. లేక్స్ కబ్జాచేసి ఇళ్లు కట్టుకున్నారు. పార్కులు లేకుండా పోయాయని >>2



ఆదివారం పింక్ పవర్ రన్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## మహిళల సంపూర్ణ ఆరోగ్యం కుటుంబాలకు బలం
### పింక్ పవర్ రన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి 6
### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ముఖ్యమంత్రి

## సిపిఎం జాతీయ సమన్వయకర్తగా ప్రకాశ్ కరత్

పార్టీ కేంద్ర కమిటీ కీలక నిర్ణయం

జాతీయ మహాసభల వరకు కొనసాగించే అవకాశం 2



## రెవెన్యూ చట్టాలు సవరిస్తాం
### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
### ప్రజలకు దగ్గరగా ఉంటూ పాజిటివ్‌గా ఆలోచించండి
### 33 జిల్లాల తహశీల్దార్లతో ముఖాముఖిలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేయాలని, ప్రభుత్వ అన్ని శాఖల్లో రెవెన్యూ శాఖ కీలకమని, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో 33జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. దీనిలో ఆయనతో పాటు ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేక మైనదని, అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగ పరోక్షంగ మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు కూడ అవసరమైన మేరకు పరిగణలోకి తీసుకుంటామని మంత్రి అన్నారు. ఏ విధంగ ఏమి చేస్తే ప్రజలకు ఉపయోగకరంగ ఉంటుందో ఎలా చేస్తే మంచి పరిష్కారం దొరుకుతుందో అన్ని విధాల ఆలోచించి రెవెన్యూ చట్టాలను సవరిస్తామని అన్నారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పనను చేశారని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దీనిలో ఉన్నవారందరు కూడ ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉంటారు కనుక రైతుల సమస్యలు మీఅందరికి తెలుసు అని ఎవరైనా రైతులు పేదవారు ఏవైనా సమస్యలతో మీ వద్దకు వస్తే వారిని విసుకోక్కుండా కనీస మర్యాదతో సౌమ్యంగా మాట్లాడాలని తహసీల్దార్లకు మంత్రి సూచించారు. రెవెన్యూ శాఖలో ఎంత నిజాయితీగా పనిచేసినా కూడ నిందలు తప్పవని, మన అంతరాత్మను సాక్షిగా పెట్టుకుని పనులు చేయాలన్నారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో కాని ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పాజిటీవ్‌గా ఆలోచిస్తూ ప్రజలకు మంచి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరుతేవాలని మంత్రి తహసీల్దార్లను కోరారు. రెవెన్యూ శాఖకు పెద్దన్నలా నేను ఉంటూ న్యాయమైన మీ అందరి సమస్యలను తీరుస్తానని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోనే ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు అని నా 28సర్వీసులో రెవెన్యూమంత్రి తహసీల్దార్లతో ముఖాముఖి మాట్లాడటం మొదటి సారి అని అన్నారు. మీ సమస్యలను వినటానికి, వాటికి తగురీతిలోపరిష్కరించటానికి మంత్రి విచ్చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నల్సార్ లావర్సిటీ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావును మెమొంటో అందజేసి మంత్రి సన్మానించారు. ఆ తరువాత 33జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్‌లు గ్రూప్‌ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు.



శామీర్‌పేటలోని 'నల్సార్'లో ఆదివారం తహశీల్దార్ల కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



ఆదివారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తదితరులు

## 24 గంటల బిజెపి రైతు దీక్ష
### నేటి ఉదయం 11గం.కు మొదలు
### సిఎం హామీలు అమలయ్యేలా లేవు: ఎంపి ఈటల

**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా, ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీసుకుని వచ్చే లక్ష్యంతో బిజెపి నేతలు రైతు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం ఉదయం 11గంటల నుంచి మంగళవారం ఉదయం 11గంటల వరకు 24గంటల పాటు ఇందిరాపార్కు వద్ద దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులతో పాటు ఎంపిలు, ఎమ్మెల్యేలు, నాయకులు అందరూ పాల్గొంటున్నారు. రైతు దీక్షకు సంబంధించి ఆదివారం బిజెపిరాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపిఈటల రాజేందర్, బిజెఎల్పీ >>2





జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆదివారం జస్రోటలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

# ఇక పిసిసి ప్రక్షాళన

>> మహేష్‌కుమార్‌గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించడంతో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా తన దృష్టిని ప్రభుత్వపాలనపై పెట్టేందుకు అవకాశం ఏర్పడింది. భారీ జట్టుతో గత టిపిసిసి ఉన్నట్లు కొత్తగా రాబోయే కార్యవర్గం ఉండదనే సంకేతాలు వెలువడుతున్నాయి. నూతనంగా ఎంపికైన పిసిసి అధ్యక్షుడి ఆలోచన విధానాలకు అనుగుణంగా 153 మందితో కార్యవర్గంను ఏర్పాటు చేసి దశలవారిగా అవసరాన్ని బట్టి విస్తరించుకొనే అవకాశం ఉంటుంది. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ పదవి ఇచ్చి గతంలో టిపిసిసి అధ్యక్ష పదవికి పోటీపడిన వారిని సంతృప్తి పరిచారు. ప్రస్తుతం కూడా మూడు నుంచి ఐదు వర్కింగ్ ప్రసిడెంట్ పదవులు భర్తీ చేసే దిశగా మహేష్‌కుమార్ ఆలోచన చేస్తున్నారు. సీనియర్ ఉపాధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు పదవులు సామాజిక సమతుల్యలతో పంపిణీ చేసేందుకు ఢిల్లీలోని అధిష్ఠానం సలహాలు సూచనలు కూడా ఎప్పటికప్పుడు మహేష్‌కుమార్‌కు అందుతున్నాయి.

ప్రచారకమిటి చైర్మన్ పదవి ప్రస్తుత వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజగ్గారెడ్డికి వరిస్తుందని ప్రచారం జరుగుతోంది. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పదవికాలం ముగియడంతో ఆమె స్థానంలో గద్వాల మాజీ జడ్పి చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్యకు ఇస్తారని ప్రచారం జరుగుతోన్నది. ప్రస్తుత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు వర్కింగ్ ప్రసిడెంట్ బెర్త్ రిజర్వు చేశారని ప్రచారం జరుగతోంది.ఎంపి బలరామ్‌నాయక్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు కూడా వర్కింగ్ ప్రసిడెంట్ల పదవులు ఇవ్వడానికి పరిశీలన చేస్తున్నారని వినికిడి. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కు ఏఐసిసి కార్యదర్శి పదవి ఇచ్చింది కనుక ఎస్సీ సామాజిక వర్గం నుంచి అడ్లూరికి లైన్ క్లియర్ అవుతుందని అంటున్నారు. రెడ్డి సామాజికవర్గం నుంచి ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహన్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ,మాజీఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. రోహన్‌రెడ్డి చామల కిరణ్ ఇద్దరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటారు. వీరిలో ఒకరికి వర్కింగ్ ప్రసిడెంట్ ఇవ్వడానికి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి సుముకంగా ఉండటంతో వారిపేర్లు ఏఐసిసిసి నుంచి వెలువడే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు. మైనార్టీ విభాగం నుంచి మాజీ మంత్రి షబ్బీర్ అలీపేరు కూడా వినిపిస్తున్నది. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీబలోపేతంకు తెలంగాణ ఏర్పాటు నుంచి కృషిచేసిన నాయకులకు కార్యవర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి,ఏఐసిసి ఇంచార్జ్ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమై సమాలోచనలు జరుపుతూ కార్యవర్గం కూర్పుకు దృష్టిని కేంద్రీకరించారు. ఇప్పటికే పార్టీ కోసం గత పది సంవత్సరాలుగా ప్రతికూల పరిస్థితిలో పనిచేసిన నాయకుల వివరాలు పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గాంధీభవన్ నుంచి తీసుకున్నారు.

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
**ఆపరేషన్ : మెదక్ సర్కిల్**
**టెండరు ప్రకటన : నం.01/2024-25**

టెండర్ స్పెసిఫికేషన్ నం: T-01, 02, 03/2024-25 యొక్క SE/OP/MDK కొరకు మెదక్‌లో మరియు మెదక్ సర్కిల్ తూప్రాన్ డివిజన్‌లో వివిధ పనులు. బిడ్స్ విక్రయం తేది: 03.10.2024 ప్రారంభించి తేది: 16.10.2024 16.00గం. వద్ద ముగిస్తుంది. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ : 17.10.2024 15.00గం. వద్ద. మరియు తేది: 17.10.2024 16.00గం. వద్ద తెరువబడును. తదుపరి సమాచారం వెబ్‌సైట్ www.tssouthernpower.com నుండి పొందవచ్చును. ఫోన్ నం: 08452-221442 &7901093668, 7901677780.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, మెదక్, TGSPDCL.
DIPR.No.4656-PP/CL/Advt/1/2024-25 తేది: 27.09.2024

## THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 743852
2nd Prize Rs.7000/- 50094
3rd Prize Rs.3500/-
39781 39803 42336 72150 78839
81745 82104 86420 91724 98881
4th Prize Rs.200/-
0530 1531 1914 2402 5670
7591 7919 8156 8832 9951
5th Prize Rs.100/-
0397 1198 3995 4408 4714
4843 5322 8360 9059 9907
6th Prize Rs.50/-
0007 1795 3574 5010 6434 7891
0025 1839 3642 5098 6465 7912
0103 2106 3725 5161 6482 8072
0110 2240 3772 5271 6575 8160
0485 2266 3780 5317 6680 8161
0490 2293 3844 5352 6696 8372
0495 2364 3887 5394 6744 8413
0715 2785 3989 5610 7161 8637
0728 2838 4122 5622 7257 9389
0839 2867 4363 5776 7320 9456
0918 2940 4386 5839 7521 9690
0978 3104 4423 5876 7546 9753
1026 3231 4468 5896 7576 9843
1287 3401 4725 6014 7670 9858
1408 3483 4861 6083 7699 9987
1453 3511 4882 6295 7737
1512 3570 5009 6383 7819

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 891327
2nd Prize Rs.7000/- 14278
3rd Prize Rs.3500/-
23198 27048 38688 40142 40218
53820 59447 65804 76965 91094
4th Prize Rs.200/-
0331 0581 0798 0984 3362
4495 5487 5731 5994 8042
5th Prize Rs.100/-
1637 2647 3346 3914 4979
5643 7122 7239 7416 7891
6th Prize Rs.50/-
0059 1597 2566 4807 7114 9132
0117 1657 2624 4893 7536 9150
0159 1758 2700 5132 7653 9173
0194 1771 2792 5310 7799 9175
0474 1776 3095 5328 7897 9178
0524 1862 3633 5580 8142 9306
0685 1884 3679 5638 8179 9325
0710 1962 3723 5640 8250 9646
0775 2117 3860 6110 8360 9665
1036 2225 3879 6128 8391 9672
1038 2297 4003 6175 8447 9744
1080 2326 4122 6280 8502 9752
1092 2378 4230 6356 8789 9799
1188 2389 4410 6551 8950 9909
1333 2443 4586 6618 8981 9966
1471 2508 4680 6739 8992
1497 2565 4710 6748 9013

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 955920
2nd Prize Rs.7000/- 44971
3rd Prize Rs.3500/-
14992 16601 25847 29376 38381
46708 62058 71967 85824 96699
4th Prize Rs.200/-
0222 0788 1412 2778 2964
4864 5054 6246 7518 9375
5th Prize Rs.100/-
0255 0697 2243 2541 3100
3870 4455 5392 6767 8875
6th Prize Rs.50/-
0010 2779 4596 5723 7127 8275
0325 2900 4598 5777 7166 8277
0749 3026 4621 5802 7366 8766
0763 3101 4767 5898 7592 8785
0931 3140 4808 5932 7598 8872
1112 3177 4831 6048 7633 8941
1312 3236 4866 6074 7713 9120
1522 3449 4895 6110 7799 9174
1630 3483 4901 6151 7817 9176
1634 3733 5073 6171 7896 9291
1868 3989 5187 6338 7949 9348
1876 4049 5220 6493 8022 9483
1945 4270 5234 6592 8076 9744
2227 4353 5260 6717 8177 9815
2302 4391 5538 6753 8200 9943
2681 4431 5557 6998 8217
2698 4574 5637 7113 8221

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 468574
2nd Prize Rs.7000/- 28047
3rd Prize Rs.3500/-
00448 05330 07326 18008 36196
71719 71998 76948 77796 96282
4th Prize Rs.200/-
0698 0842 2888 3045 3135
3632 5684 8062 8163 9320
5th Prize Rs.100/-
3047 3954 4683 5638 5911
7877 7979 8399 8517 9541
6th Prize Rs.50/-
0189 1873 3506 4829 6408 8348
0242 1971 3584 4959 6504 8597
0337 2258 3653 5045 6705 8815
0384 2484 3709 5058 6727 8846
0431 2566 4070 5116 7010 9035
0482 2569 4149 5446 7230 9207
0580 2574 4340 5495 7231 9299
0781 2644 4379 5730 7411 9347
0868 2870 4396 5739 7414 9420
0869 2905 4429 5799 7438 9591
0956 2966 4463 5847 7489 9594
1274 2983 4513 5906 7522 9637
1383 3009 4602 6013 7533 9857
1409 3181 4621 6047 7560 9858
1489 3246 4682 6290 7898 9897
1521 3335 4706 6360 8281
1622 3338 4739 6396 8334

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 319422
2nd Prize Rs.7000/- 98772
3rd Prize Rs.3500/-
08249 15346 21641 34337 34421
39763 54800 92184 92450 94997
4th Prize Rs.200/-
0957 2078 3326 4263 5284
5875 6185 6550 8120 9318
5th Prize Rs.100/-
0857 1091 2093 3264 5145
5177 5602 5977 7030 8077
6th Prize Rs.50/-
0001 1825 3530 4737 6177 8442
0020 2187 3535 4811 6334 8612
0150 2342 3552 4868 6388 8658
0162 2400 3729 4897 6463 8674
0320 2616 3827 4907 6537 8796
0558 2631 3895 4937 6734 8836
0869 2708 3938 5021 6807 8920
0887 2738 3944 5053 6858 8935
0972 2790 4034 5272 6941 8944
1083 2873 4131 5376 7038 9105
1088 2968 4174 5408 7075 9107
1153 3041 4297 5694 7155 9391
1225 3208 4332 5784 7361 9438
1263 3356 4379 5913 7371 9735
1525 3424 4533 6009 7480 9744
1566 3452 4572 6034 7759
1688 3509 4654 6055 8100

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 365285
2nd Prize Rs.7000/- 61542
3rd Prize Rs.3500/-
24387 25213 29109 34066 39390
51245 51579 73326 77971 98750
4th Prize Rs.200/-
0992 1314 2903 4292 4901
5707 6066 6301 6769 7822
5th Prize Rs.100/-
0358 0585 2140 3539 4201
5180 5415 8945 9678 9904
6th Prize Rs.50/-
0008 1964 3768 5118 6250 8268
0304 1980 3781 5142 6613 8426
0589 2070 3806 5328 6723 8432
0599 2280 3812 5364 6726 8453
0924 2317 4058 5374 6750 8471
1020 2458 4067 5403 6992 8699
1106 2542 4105 5423 7038 8956
1156 2549 4118 5663 7413 8965
1221 2683 4246 5846 7461 9027
1259 2687 4508 5886 7463 9264
1369 2717 4547 5909 7557 9273
1432 2821 4629 5910 7694 9369
1538 2921 4649 5912 8040 9683
1639 3059 4694 6012 8107 9692
1653 3313 4860 6055 8164 9916
1794 3565 4888 6147 8186
1799 3585 4943 6234 8250

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 344719
2nd Prize Rs.7000/- 68944
3rd Prize Rs.3500/-
06385 13064 13531 13755 41027
44082 54503 67994 79248 89937
4th Prize Rs.200/-
1906 2160 2585 4639 4685
5077 5732 6654 8622 9607
5th Prize Rs.100/-
0122 0842 2199 2450 4652
7009 7964 8840 9727 9969
6th Prize Rs.50/-
0010 1232 3815 5840 7306 8554
0070 1266 3825 5910 7411 8577
0112 1489 3851 6006 7505 8602
0270 1586 3913 6011 7545 8612
0403 1697 3948 6098 7587 9051
0504 1731 4026 6169 7690 9057
0693 2116 4032 6197 7787 9149
0725 2321 4093 6290 7813 9282
0736 2452 4158 6450 7940 9476
0872 2601 4198 6483 8189 9568
0952 2624 4448 6499 8290 9690
1076 3089 4961 6742 8308 9708
1087 3107 5147 6945 8430 9743
1102 3489 5212 7062 8459 9800
1139 3490 5605 7174 8476 9835
1164 3541 5692 7192 8486
1219 3724 5729 7220 8507

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 673220
2nd Prize Rs.7000/- 76126
3rd Prize Rs.3500/-
02440 05286 08951 27202 53265
54181 78246 79223 81787 87313
4th Prize Rs.200/-
0279 2988 3146 4904 5429
5724 6115 6291 7317 9014
5th Prize Rs.100/-
0025 0359 2747 3023 3383
6672 7365 7420 7556 7598
6th Prize Rs.50/-
0062 1333 3596 5466 7075 8535
0120 1391 3667 5503 7173 8796
0214 1407 3684 5596 7241 9102
0393 1447 3766 5728 7353 9121
0476 1666 3767 5971 7392 9124
0557 1853 4013 6000 7462 9228
0625 1871 4357 6036 7594 9256
0764 2078 4572 6043 7624 9387
0780 2085 4617 6307 7677 9396
0890 2290 4748 6457 7754 9512
0930 2602 4791 6490 7813 9523
1151 2777 4968 6722 7914 9782
1163 2826 5000 6777 7950 9831
1204 3081 5177 6789 8084 9919
1226 3221 5186 6814 8103 9943
1246 3224 5333 6846 8464
1289 3236 5419 6957 8498

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 988134
2nd Prize Rs.7000/- 76762
3rd Prize Rs.3500/-
07144 21089 22469 41035 41739
48486 48566 52801 53512 72115
4th Prize Rs.200/-
2613 2700 2806 5175 6019
7287 7727 7761 9128 9455
5th Prize Rs.100/-
0113 1708 2633 3974 6261
7021 7130 8054 8607 9615
6th Prize Rs.50/-
0003 2443 4102 5651 6851 9320
0558 2467 4151 5861 7126 9326
0844 2754 4207 5924 7208 9333
0881 2767 4274 5966 7338 9434
0937 2775 4317 6021 7366 9486
1000 2824 4387 6042 7383 9545
1305 2843 4497 6046 7429 9607
1313 2932 4505 6051 7474 9618
1659 2950 4506 6077 7554 9640
1759 2986 4661 6096 7666 9826
1809 2987 4881 6125 7755 9828
1812 3003 5129 6154 7877 9902
1935 3156 5148 6238 7921 9923
1972 3218 5228 6331 8495 9946
2104 3299 5317 6420 8497 9967
2162 3305 5362 6427 8737
2266 3668 5578 6456 8890

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 436333
2nd Prize Rs.7000/- 06016
3rd Prize Rs.3500/-
05709 09485 26414 52243 57900
65441 73945 74944 82781 83869
4th Prize Rs.200/-
2321 2424 2511 2597 2940
3549 5235 7010 8121 9693
5th Prize Rs.100/-
1159 1609 1619 2721 5052
6321 6349 8343 8548 9559
6th Prize Rs.50/-
0127 1673 3101 5110 6532 8420
0209 1741 3196 5411 6586 8609
0449 1938 3310 5574 6636 8694
0484 2037 3338 5648 6945 8784
0653 2230 3362 5753 6946 9121
0752 2265 3576 5826 7021 9196
0787 2324 3730 5849 7114 9212
0862 2441 3811 5916 7207 9263
0927 2454 4176 6022 7230 9271
1122 2463 4332 6044 7511 9378
1357 2468 4582 6064 7520 9414
1430 2546 4636 6115 7543 9455
1435 2564 4666 6162 7941 9586
1520 2598 4891 6226 7991 9750
1581 2735 5073 6324 8080 9828
1584 3020 5075 6381 8124
1663 3093 5096 6418 8372

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 281952
2nd Prize Rs.7000/- 81555
3rd Prize Rs.3500/-
13249 13657 24820 46160 46370
57984 79228 79803 79923 92438
4th Prize Rs.200/-
0163 1424 1758 2096 2110
4664 5747 7241 8049 9964
5th Prize Rs.100/-
0513 2829 4319 4976 5410
6626 6754 6866 8115 9525
6th Prize Rs.50/-
0054 2314 3942 5925 7269 8782
0200 2477 3949 6016 7407 8792
0208 2609 3973 6234 7441 8961
0385 2628 4077 6294 7510 9087
0424 2657 4481 6307 7518 9126
0468 2688 4509 6436 7676 9156
0511 2732 4617 6438 7689 9157
0546 2865 4767 6471 7701 9370
0965 3040 4811 6505 7747 9420
1283 3275 4997 6577 7943 9431
1385 3364 5100 6701 8071 9666
1479 3392 5117 6719 8174 9712
1853 3433 5170 6858 8305 9965
1963 3581 5259 6863 8375 9984
1979 3717 5686 7036 8381 9997
1993 3798 5812 7039 8468
2020 3842 5828 7093 8476

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 434285
2nd Prize Rs.7000/- 56858
3rd Prize Rs.3500/-
12768 23535 34567 45485 56229
67591 67743 78459 89527 91289
4th Prize Rs.200/-
0599 1460 2436 2991 3008
5298 5517 5888 6687 9276
5th Prize Rs.100/-
0202 0426 2533 2562 3763
4812 6043 7892 8950 9396
6th Prize Rs.50/-
0153 2176 3437 5153 6737 8386
0288 2215 3527 5423 6770 8389
0457 2245 3859 5436 6796 8660
0494 2255 4114 5698 6886 8716
0537 2319 4230 5901 6952 8740
0738 2480 4250 6211 6978 8966
0842 2527 4300 6261 6981 8974
1189 2656 4328 6339 7000 9246
1261 2668 4425 6459 7150 9546
1311 2765 4436 6484 7187 9592
1396 2842 4458 6507 7266 9606
1401 2894 4510 6526 7518 9629
1765 3016 4841 6534 7574 9721
1949 3066 4954 6606 7605 9763
1957 3239 5052 6631 7920 9950
2027 3360 5053 6650 8149
2060 3415 5109 6724 8181

## వారం - వర్జ్యం

తేది : 30-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.7.07
మఖ ఉ.6.18
వర్జ్యం : మ.3.17-5.05
దు.మ.12.30-1.18,
(2) మ.2.54-3.42
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం:** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**మిథునం:**కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:**దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 24 గంటల బిజెపి రైతు దీక్ష

>> నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంల, ఖర్గేల సమక్షంలో ఆరు గ్యారెంగీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చారన్నారు. అందులో రైతుల కోసం రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా, వడ్లకు రూ.500బోనస్, రైతులకు రైతుబంధు, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని హామి ఇచ్చారు. కానీ హామీలు అమలు చేయలేదన్నారు. ఇంకా ఒక అడుగు ముందుకు వేసి ఎవరైనా లోన్ లేని వాళ్లు ఉంటే వెంటనే బ్యాంకులకు వెళ్లి రుణం తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మాఫీ చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాష్ట్రంలో 17వేల రుపాయల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేశారని, కానీ ఇప్పటి వరకు ఎంత రుణమాఫీ అయిందనేది అధికారుల వద్ద సమాచారం లేదన్నారు. రుణమాఫీ జరగలేదని మేడ్చేల్ ఎంపిడిఓ కార్యాయలంలో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డన్నారు. రైతున్నలకు నష్టంచేస్తే మంచికాదనే సోయి రేవంత్‌రెడ్డికి లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రేవంత్ మాటలు చూస్తే ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కనిపించడం లేదన్నారు. ప్రభుత్వ మెడలు వంచడానికి తాము ధర్నా చేస్తున్నామని, ఈ ధర్నాలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓట్ల కోసం అలవికాని హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఇన్నకల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తుందన్నారు. హామీలు నెరవేర్చే విధంగా పెద్ద ఎత్తున వేలాది మంది రైతన్నల సమక్షంలో దీక్ష చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నప్రజల పక్షాన నిలబడి, ప్రజా గొంతుకై రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం బిజెపి ఎల్లప్పుడు పనిచేస్తుదన్నారు.

# పేదలను అడ్డంపెట్టి బిల్డర్ల వ్యాపారం

>> ఆవేదన వ్యక్తం చేశారు. లేక్స్ లేకపోతే వరదలు వచ్చినపుడు ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటీవల విజయవాడ నగరం వరదలో చిక్కుకు పోయిన పరిస్థితులు హైదరాబాద్‌లోనూ ఏర్పడతాయన్నారు. నది గర్భంలో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని, వీటిని ఇప్పటికీ ఆపకపోతే భవిష్యత్తు తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుందన్నారు. హైదరాబాద్‌కు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. పేదవాళ్లను అడ్డం పెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ధన,ప్రాణ,ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని,అందులో భాగంగా చెరువులను రక్షించి,భవిష్యత్తు తరాలకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వందల చెరువులు కనపడకుండా పోయాయని, కనీసం చెరువు గర్భంలో కట్టుకోకుండా అయినా ఆపాలి అనేది ప్రభుత్వ ఆలోచన అన్నారు. మూసీ నదిలో మంచినీరు పారించడం, పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు.మూసీ పునర్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,వారి పిల్లలు చదువుకునేందుకు అవకాశం కల్పించడం,వారి ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు చేపట్టడం, వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడటమే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు.గతంలో ఫ్యూడల్ మనస్తత్వంతో బందీ చేయబడిన రాష్ట్రాన్ని పూర్తి స్వేచ్ఛయుత రాష్ట్రంగా మార్చామని, భవిష్యత్తులో ఓవిధానం కొనసాగుతుందని తెలిపారు. ఎవరుప భావజాలమైనా వ్యక్తపరిచే వాతావరణాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పరిచామని వివరించారు. కాలిఫోర్నియాలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టితో పాటు,సింగరేణి సిఎండీ బలరాం నాయక్,ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సిఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సునీత, విల్‌మోర్‌లకోసం ప్రత్యేక స్పేస్‌ఎక్స్ క్రూ-9

**న్యూయార్క్, సెప్టెంబరు 29:** స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌లో సమస్యలు రావడంతో వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారిని తిరిగి భూమికి తీసుకువచ్చేందుకు స్పేస్ ఎక్స్ క్రూ-9 మిషన్‌నుప్రయోగించినట్లు నాసా ప్రకటించింది. ఫ్లోరిడాలోని కేప్‌కెనరవాల్‌నుంచి ప్రయోగించిన ఈరాకెట్ అంతరిక్షంలోని వ్యోమగాములను తీసుకుని ఫిబ్రవరిలో తిరిగి లక్ష్యనిర్దేశిత స్థావరానికి చేరుతుందని తెలిపారు. వీటిలో నాసా వ్యోమగామి నిక్‌హేగ్, రష్యన్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నట్లు నాసా తెలిపింది. అంతరిక్షంలో చిక్కుకున్న వ్యోమగాములను తిరిగి తీసుకొచ్చేందుకు ఇందులో రెండుసీట్లు ఖాళీగా ఉంచినట్లు వివరించింది. ఈస్పేస్ ఎక్స్‌క్రూ9ను విజయవంతంగాప్రయోగించిన నాసా స్పేస్‌ఎక్స్‌లకు నాసా చీఫ్ బిల్‌నెల్సన్ అభినందనలు తెలిపారు. ఇక ఎనిమిదిరోజులు మిషన్‌లోభాగంగా సునీత, విల్‌మోర్‌లు జూన్ ఆరున బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరిగిప్రయాణం కావాల్సి ఉండగా వ్యోమనౌకలో హీలియం లీకేజి కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యను పరిష్కరించిన బోయింగ్ వ్యోమగాములను తిరిగిభూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్‌లైనర్ సురక్షితమే అని చెప్పింది. కానీ నాసా అందుకు అంగీకరించలేదు. దీనితో స్టార్‌లైనర్ న్యూమెక్సికోలోని వైట్‌శాండ్స్ స్పేస్ హార్బర్‌లో సురక్షితంగా కిందకు ల్యాండ్ అయింది. ఈ క్రూనైన్ మిషన్‌కు కమాండర్‌గా నాసా నిక్ హేగ్; రష్యా రాస్కోస్మోస్ మిషన్ స్పెషలిస్ట్ అలెగ్జాండర్ గోర్బునోవ్‌లు ఉన్నారు. అన్ని సవ్యంగా సాగితే క్రూమిషన్ సోమవారం ఐఎస్ఎస్‌తో డాక్‌చేయగలుగుతారు.




బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరిగిన హింసకు వ్యతిరేకంగా అగర్తలాలో ఆదివారం నిరసన తెలుపుతున్న ప్రజలు

# సిపిఎం జాతీయ సమన్వయకర్తగా ప్రకాశ్ కరత్

### పార్టీ కేంద్ర కమిటీ కీలక నిర్ణయం

### జాతీయ మహాసభల వరకు కొనసాగించే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) జాతీయ సమన్వయకర్తగా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ వ్యవహారించనున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈ నెల 12న మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న పార్టీ జాతీయ మహాసభలు జరిగే వరకు పార్టీని ముందుండి నడిపించడానికి ఏచూరి కంటే ముందు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన ప్రకాష్ కరత్‌ను జాతీయ సమన్వయ కర్తగా కొనసాగించాలని సీపీఎం కేంద్ర కమిటీ నిర్ణయించింది. సీపీఎం కేంద్ర కమిటీ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో సీపీఎం జాతీయ మహాసభలు మధురైలో జరగనున్న నేపథ్యంలో అప్పటి వరకు కేంద్ర కమిటీని, పొలిట్‌బ్యూరోను సమన్వయం చేయడం కోసం ప్రకాష్ కరత్‌ను జాతీయ సమన్వయకర్తగా కొనసాగించాలని సీపీఎం కేంద్ర కమిటీ నిర్ణయించింది. సీపీఎం జాతీయ మహాసభలు ముగిసే వరకు ప్రకాష్ కరత్ సీపీఎం పార్టీకి ఒకరకంగా తాత్కాలిక జాతీ యప్రధాన కార్యదర్శిగా వ్యవహరించనున్నారు.

### దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు

# నాటాం

>> ఉపాధిపెరిగిందని, ఉత్పత్తిరంగం వృద్ధిలోకి వచ్చిందని,తద్వారా పెట్టుబడులు పెరిగాయని మోడీ అన్నారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వాములు కావాలన్న పిలుపుమేరకు ఉత్పత్తిదారులు ఎక్కువ ముందుకు వస్తున్నారన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం ప్రగతిని సాధించిందన్నారు. రానున్న పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువ కొనుగోలుచేయాలని మోడీ పిలుపునిచ్చారు. పదేళ్లక్రితం అక్టోబరు 3న మనసులో మాట పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు అధిగమించామని ఆయన ఉద్వేగభరితం అయ్యారు. నీటి సంరక్షణ ఎంతక ఈలకమో వర్షాకాలం సూచిస్తుందని, జలసంరక్షణకు అనేకకార్యక్రమాలు అమలుకు తెచ్చామని అన్నారు. 20వేల భాషలకు భారత్ పుట్టినిల్లు అని చెప్పినమోడీ వాటిపరిరక్షణకు చర్యలుచేపట్టాలన్నారు. మన్‌కీబాత్‌లో వచ్చిన ఉత్తరాలను చదువుతున్నపుడు విజయగర్వంతో పొంగిపోయేవాడినన్నారు. స్పూర్తివంతమైన కథలు, ప్రేరణ పొందే వ్యక్తులకు సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు ప్రజలు ఆసక్తిచూపుతున్నారన్నారు. నీటి నిర్వహణ గురించి ప్రస్తావించిన ఆయన నీటి సంరక్షణ కూడా ఎంతోకీలకమని అన్నారు. మన్‌కీబాత్ కార్యక్రమం తనకు గుడికివెళ్లి దేవుడిని దర్శించుకున్నంత ఆనందం కలిగించిందని ప్రధాని అన్నారు. ఎంతోమంత్రి ప్రతిభావంతులు దేశంలో ఉన్నారని, వారందరికీ దేశానికి,సమాజానికి సేవచేయాలనే తపన వారిలో ఉందని గ్రహించినట్లు మోడీ వెల్లడించారు.

# మూసీపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు

### అవకాశవాదులు ప్రజలను రెచ్చగొడుతున్నారు

### డబ్బులిచ్చి సిఎంకు వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారు

### హైడ్రా ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే

### మూసీ మాస్టర్ బ్లూప్రింట్‌తో హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయి: ఐటి,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో చెరువుల పరిరక్షణ, మూసి రివర్ ఫ్రంట్‌తో ప్రక్షాళన చేస్తుంటే అవకాశవాద రాజకీయ పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయని పరిశ్రమలు,ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మూసి నిర్వాసితులు ఆందోళన పడవద్దని నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే మూసి ప్రక్షాళన చేస్తామని శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. హైడ్రా మూసి ప్రక్షాళనపై ఎటువంటి అనుమానాలు,అభద్రత భావం పెట్టుకోవద్దని మంత్రి చెప్పారు. చట్టబద్దంగా,ప్రణాళిక యుతంగా మూసి హైడ్రా పై ముందుకు వెళ్తున్నామని వివరించారు. బిఆర్ఎస్‌లో కొందరు నేతలు బూతద్దంలో పెట్టి చూపెట్టే ప్రయత్నం ఉన్నారని విమర్శించారు. ఎఫ్‌టిఎల్ దాచిపెట్టి అమ్మిన బిల్డర్లపై చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు. చెరువుల్లో మూసిలో నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులకోసం అధికారులపై ఒత్తిడి తెచ్చింది ఎవరన్నది బయటపెడుతాం అని శ్రీధర్‌బాబు హెచ్చరించారు.మూసి పరివాహక ప్రజల అనుమానాలు తొలగించేందుకు త్వరలో కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తామని శ్రీధర్‌బాబు ప్రకటించారు. అవకాశవాద రాజకీయాలకోసం ప్రతపక్షాలు చిన్నచిన్న అంశాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నిర్వాసితులందరికి కడుపులో పెట్టుకొని చూస్తామన్నారు. రివర్‌బెడ్‌లో గుర్తించే నివాసాలకు కూడా భూసేకరణ చట్టం2013 ప్రకారం నష్టపరిహారం చెల్లింస్తామని తెలిపారు. మూసి విషయంలో బిఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరుకారుస్తున్నారని మంత్రి విమర్శించారు.మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికి తెలుసని శ్రీధర్ ఎద్దేవా చేశారు. మల్లారెడ్డి అనేరైతు చితిపెట్టుకొని అహుతయ్యాడని గుర్తు చేశారు. 2013 భూ నిర్వాసితుల చట్టం అమలు చేయకుండాకొత్త జివో తీసుకొచ్చిందని దానితో హైకోర్టు అనేక సార్లు మొట్టికాయలువేసిందని దాని సంగతి మరవద్దని అన్నారు. భూనిర్వాసితులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదని మండి పడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా మాప్రభుత్వం వ్యవహరిస్తుంటే గులాబినేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. డబ్బులిచ్చి ముఖ్యమంత్రిపై ప్రభుత్వంపై వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారని అరాచకశక్తులకు బిఆర్ఎస్ ప్రోత్సహిస్తుందని ఇది రాజకీయం కాదని హెచ్చరించారు. మల్లన్నసాగర్ నిర్వాసితులపైకి,రైతు సోదరులపైకి బుల్డోజర్‌లు పంపింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. మా హస్తం ఎప్పుడు పేదల పక్షమే ఉంటుందని మల్లన్న సాగర్ నిర్వాసితుల కోసం దామోదర రాజనర్సింహ పోరాటం చేశారనిఅన్నారు.,మీ పాలనలో మల్లన్నసాగర్‌వైపు రేవంత్,భట్టి, ఉత్తమ్‌లను ఎవరిని రానివ్వలేదని కానీ ప్రతిపక్షం ఎక్కడికైనా వెళ్ళేఅనుమతి ఇస్తున్నామని శ్రీధర్‌బాబు చెప్పారు.

హైడ్రా ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే అని బిల్డర్ల చేతిలో మోసపోయిన పేదలు,మధ్యతరగతి వారి నివాసాల విషయంలో తొందరపకుండా నిర్ణయాలు తీసుకొంటున్నదని శ్రీధర్‌బాబు చెప్పారు. ఎవరు ఆందోళన పడవద్దని అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. అపార్ట్‌మెంట్ నిర్వాసితులకు ఏ రకంగా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని బాబు తెలిపారు. బిల్డర్ల చేతిలో మోసపోయిన వారి విషయంలో మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. మూసిప్రక్షాళన చేస్తామని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా చెప్పిందని గుర్తుచేశారు.హైడ్రా విషయంలో ఎవరైనా ఒక్కటే సిఎం రేవంత్ సోదరుడికి కూడా నోటిసులు ఇచ్చారని అన్నారు. ఈస్ట్‌వెస్ట్‌కారిడార్ లింక్‌రోడ్లు ప్రణాళిక సిద్దం చేశామని మూసిపై ఫ్లైఓవర్లు నిర్మిస్తామని పిసిసి మోడల్‌లో నిర్మాణాలుంటాయని తెలిపారు. మూసిబ్లూప్రింట్ తయారు చేశామని తెలిపారు.

# సమాజంలో పెరుగుతున్న అవినీతిని పెకలిద్దాం

## 1996లో ఆరంభమై, బడుగువర్గాల పక్షాన నిలిచిన 'వార్త'

## అవినీతి, అక్రమాల వెలికితీతలో మొదటి నుంచి ముందువరుసలో 'వార్త'

## పత్రికకు మళ్లీ పూర్వవైభవం తెస్తాం

### ఉమ్మడి మెదక్ జిల్లా పూర్వఉద్యోగుల సమ్మేళనంలో సంస్థ సిఎండి డా. గిరీష్‌సంఘీ

**సంగారెడ్డిబ్యూరో సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** సమాజంలో అవినీతి, స్వార్థం రాజ్యమేలుతున్నాయని, సమాజం కోసం ఆలోచించడం తక్కువైందని వార్త దినపత్రిక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) గిరీష్ సంఘీ అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మల్కాపూర్ సమీపంలోని విఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మెదక్ ఉమ్మడి జిల్లా వార్త పూర్వఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎండి గిరీష్ సంఘీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా పనిచేసి, అవినీతిని తగ్గించేందుకు ముందుకు సాగుదామని అన్నారు. సమాజంలోని అవినీతిపై, పేదలకు జరిగే అన్యాయాలను ప్రశ్నించేందుకు వార్త దినపత్రిక మొదటి నుండి ముందు ఉందని గుర్తు చేశారు. 1996లో తొమ్మిది ఎడిషన్లతో వార్త దినపత్రికను అప్పటి ప్రధాని పి.వి.నర్సింహారావుతో ప్రారంభించామని అన్నారు. వార్త దినపత్రిక పేదల, బడుగు, బలహీనవర్గాల పక్షాన నిలిచిందని, సమాజంలోని అవినీతి, అక్రమాలను వెలికితీసి సమాజంలో మార్పునకు నాంది పలికిందని, అందుకే తక్కువ సమయంలోనే ప్రజల మన్ననలు పొందిందని గుర్తు చేశారు. సంస్థలోని ప్రతి విలేకరి కష్టపడి పనిచేయడం వల్లనే వార్త పత్రికకు గుర్తింపు లభించిందని అన్నారు. సంస్థలోని ప్రతి ఉద్యోగి తన వెన్నంటి ఉన్నందుకు, తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ముందుచూపుతో సరైన ప్రణాళికతో చేపట్టే కార్యక్రమాలు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. బడుగు బలహీనవర్గాలకు అన్యాయం జరిగితే వార్త పత్రిక వారి పక్షాన నిలిచిందని అన్నారు. విలేకరులకు కూడ పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని గుర్తుచేశారు. సంచలనాలకు మారుపేరుగా నిలిచిన వార్తకు, పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. మంచి ఆలోచనలు ఉన్నాయని, కష్టపడి పనిచేసి ముందుకు వెళాదమని, సమాజంలో మంచి మార్పు తీసుకువద్దామని అన్నారు.




ఆదివారం వార్త ఉమ్మడి మెదక్ జిల్లా పూర్వ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ సిఎండి డా. గిరీష్‌సంఘీ, చిత్రంలో కె.రామచంద్రమూర్తి, లక్ష్మణ్‌రావు, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు

దేశ ప్రధాని మోడీ కోరుకుంటున్నట్లుగా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేయడానికి అందరం కృషి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పూర్వ ఉద్యోగుల సమేళ్మనం నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పూర్వ వార్త కుటుంబసభ్యుల సమ్మేళనం హైదరబాద్‌లో జరుపుకుందామని అన్నారు. తమ సంస్థను వదిలివెళ్లిన ఎవరితో తమకు భేదాభిప్రాయాలు లేవని గుర్తు చేశారు.

సమావేశానికి హాజరైన మాజీ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ వార్త దినపపత్రికలో పూర్తి స్వేచ్ఛ ఉండేదని గుర్తు చేశారు. ఏ పార్టీతో సంబంధం లేకుండా, నిస్పక్షపాతంగా వార్తలు రాసే ఏకైక పత్రిక వార్త అని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో మార్పులకు వార్త వేదికగా నిలిచిందని అన్నారు. వార్త పత్రిక ప్రయోగాలు చేసి విజయం సాధించిందని అన్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఇతర జిల్లాల్లో కూడ నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మిట్టపల్లి శ్రీనివాస్, ఎస్.ఉపేందర్, ఆర్.సత్యనారాయణ మాట్లాడారు. సమావేశం ప్రారంభానికి ముందు వార్త పత్రికలో పనిచేసి మృతి చెందిన అక్షర యోధులకు నివాళులు అర్పించారు. సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేసిన ఉపసంపాదకులు, విలేకరులు, ఎడివిటిలు, సర్క్యులేషన్‌లో పనిచేసిన ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూపై సుప్రీంలో నేడు విచారణ

### జస్టిస్ బిఆర్ గవాయి, విశ్వనాథన్ బెంచ్‌కు కేటాయింపు

### వైవి సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యస్వామి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** తిరుమల లడ్డూ వివాదంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టనుంది. లడ్డూలలో కల్తీ జరిగిందని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెను దుమారం రేపాయి. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ వేసి ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గు తేల్చాలని కోరుతూ వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇటీవల సుప్రీం కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం నేడు విచారణ ప్రారంభం కానుంది. ఐటెం నం.63గా కేసును లిస్ట్ కాగా, జస్టిస్ బిఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్ బెంచ్ లడ్డూ వివాదంపై విచారణ జరుపనున్నారు. ఈ లడ్డూ వ్యవహారాన్ని చంద్రబాబు నాయుడు రాజకీయ స్వార్థం, స్వలాభం కోసం వాడుకునే అవకాశం ఉందన్న అభిప్రాయంతో సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు స్వామి తెలిపారు. కాగా, తిరుమల లడ్డూ అంశంపై దాఖలైన పిటిషన్లపై అక్టోబర్ 4న విచారణ జరుపనున్నట్లు సుప్రీం కోర్టు ముందుగా ప్రకటించింది. తిరుమల లడ్డూ అంశంపై నిజాలు నిగ్గు తేల్చాలని వైఎస్సార్సీపీ ఎంపి నేత సుబ్బారెడ్డి పిటిషన్ దాఖలు చేయగా, ఆ తరువాత ఇదే అంశంపై సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంను ఆశ్రయించారు. దీంతో ఈ రెండు పిటిషన్లను కలిపి సుప్రీం కోర్టు ఒకేరోజు విచారణ జరుపనుంది.


సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ : మెదక్ సర్కిల్
టెండరు ప్రకటన : నం.01/2024-25

టెండర్ స్పెసిఫికేషన్ నం: T-01, 02, 03/2024-25 యొక్క SE/OP/MDK కొరకు మెదక్‌లో మరియు మెదక్ సర్కిల్ తూప్రాన్ డివిజన్‌లో వివిధ పనులు. బిడ్స్ విక్రయం తేదీ: 03.10.2024 ప్రారంభించి తేదీ: 16.10.2024 16.00గం. వద్ద ముగిస్తుంది. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ : 17.10.2024 15.00గం. వద్ద. మరియు తేదీ: 17.10.2024 16.00గం. వద్ద తెరువబడును. తదుపరి సమాచారం వెబ్‌సైట్ www.tssouthernpower.com నుండి పొందవచ్చును. ఫోన్ నెం: 08452-221442 & 7901093668, 7901677780.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, మెదక్, TGSPDCL.
DIPR.No.4656-PP/CL/Advt/1/2024-25 తేదీ: 27.09.2024


## నేటి నుంచి ఒఆర్ఆర్ మీదుగా విజయవాడకు ఇ-గరుడ బస్సులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** విజయవాడకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. బీహెచ్‌ఎల్ డిపో నుంచి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడకు కొత్తగా రెండు ఇ గరుడ బస్సులను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీలత తెలిపారు. సోమవారం ఈ గరుడ బస్సులను ప్రారంభిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ బస్సులు రామచంద్రాపురం, బీరంగూడ, చందానగర్, మియాపూర్, నిజాంపేట్ క్రాస్ రోడ్స్, హౌసింగ్ బోర్డు మీదుగా జేఎన్టీయూ రైతుబజార్, మలేషియన్ టౌన్‌షిప్, శిల్పారామం, సైబర్ టవర్స్, మై హోమ్ భుజా, సైబరాబాద్ కమిషనరేట్, టెలికాంనగర్ మీదుగా ఓఆర్ఆర్ నుంచి విజయవాడకు ప్రయాణిస్తాయని తెలిపారు. దీంతో ప్రయాణికులకు ట్రాఫిక్ జాం సమస్య నుంచి విముక్తి కలుగుతుందన్నారు. ప్రతీ రోజూ రాత్రి 9.30, 10.30 గంటలకు ఈ బస్సులు బయలుదేరుతాయన్నారు. ఈ అవకాశాన్ని విజయవాడ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా శ్రీలత కోరారు.

## కూల్చివేతలపై అధికార, ప్రతిపక్షం ట్విట్టర్ వార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైడ్రాతో చెరువుల పరిరక్షణకు... మూసీ ప్రక్షాళనకు చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై క్షేత్ర స్థాయి రాజకీయ సమరానికి దారి తీసింది. ఇంత కంటే సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ట్విట్టర్ యుద్ధం ప్రజల్లో ఆసక్తిని రగిలిస్తుంది. హైడ్రా కూల్చివేతల పర్వం ప్రారంభించి బడాబాబుల అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన తొలి రోజుల్లో పొగడ్తలు అందుకున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం... మూసీ నది పరివాహకంలో పేదలు,మధ్యతరగతి ప్రజల నిర్మాణాల కూల్చివేత వద్దకు వచ్చే సరికి పొగడ్తల కంటే విమర్శలను. నిరసనలనే ఎక్కువగా ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందుకు మూసీ నది పరివాహకంలో బడాబాబుల నిర్మాణాల కంటే పేద,మధ్య తరగతి ప్రజల నిర్మాణాలు అధికంగా ఉండటం ఒక కారణమైతే,బిఆర్ఎస్ సోషల్ మీడియా బృందాల దాడి మరో కారణంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి తమ పార్టీ వాదనకు అనుకూలంగా... ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండే అంశాలతో... బాధితుల గోడుతో కూడిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తున్నాయి. అటు బిఆర్ఎస్ పార్టీ నేతలు సైతం బాధితుల సమస్యలపై స్పందించి వారితో కలిసి ఆందోళనలు,పరామర్శల పేరుతో రాజకీయాన్ని వేడెక్కించడం కూడా బిఆర్ఎస్ సోషల్ మీడియా బృందాలకు మరింత పని కల్పించగా... వారు ప్రభుత్వంపై ట్విట్టర్ దాడిని మరింత ముమ్మరం చేశారు. దీంతో సదుద్దేశంతో చేపట్టిన మూసీ ప్రక్షాళన ఆపరేసన్ కాస్తా రాజకీయ సమరంగా మారింది. ఈ పరిస్థితిని పొలిటికల్‌గా జరుగుతున్న డ్యామేజ్‌ని కొంత ఆలస్యంగా గ్రహించిన అధికార కాంగ్రెస్ పార్టీ తమ సోషల్ మీడియా బృందాలను అప్రమత్తం చేసింది. దీంతో మూసీ ప్రక్షాళనకు,హైడ్రాకు అనుకూలంగా కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్‌లు, వ్యతిరేకంగా బిఆర్ఎస్ టీమ్‌లు ట్విట్టర్ వేదికగా పోటా పోటీ వీడియోలు,ట్వీట్ల దాడులతో హోరెత్తిస్తున్నాయి. మూసీ ఆపరేషన్ బాధితుల విమర్శలకు బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టు చేస్తుంటే... కౌంటర్‌గా బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సహా వారు హైడ్రా,మూసీ ప్రక్షాళనను సమర్థిస్తూ మాట్లాడిన వీడియోలను పోస్టు చేస్తున్నారు.

# ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్ మార్పు

### 6 కారిడార్లు 116 కి.మీ.. రెండోదశకు తుదిమెరుగులు

### రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు పనులు

### ఈ దశలో కొత్తగా ఫోర్త్ సిటీ వరకు మెట్రో

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** మెట్రో రైలు రెండోదశ డీపీఆర్‌కు తుది మెరుగులు దిద్దారు. మొత్తం 116.2 కిలోమీటర్లలో మెట్రో రెండు దశ నిర్మాణం జరగనుంది. రూ.32.237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు రెండో దశ చేపట్టనున్నారు. రెండో దశలో కొత్త ఫ్యూచర్ సిటీకి మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి స్కిల్ వర్సిటీ వరకు 40 కి.మీ మేర మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. ఇటీవలే మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లపై సిఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు రెండో దశ పనులు చేపట్టనున్నారు. ఆరాంఘర్- బెంగళూరు హైవే కొత్త హైకోర్టు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రో ఖరారు చేశారు. కారిడార్-4 నాగోల్- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కి.మీ మార్గానికి ఆమోదం తెలిపింది.



ఈ కారిడార్‌లో 1.6కి.మీ మేర భూగర్భంలో మెట్రో వెళ్లనుంది. రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో ఫోర్త్ సిటీకి మెట్రోను ఏరానపటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతుల కోసం త్వరలోనే మెట్రో రెండో దశ డీపీఆర్‌లు పంపనున్నారు. మొదటి దశలో 3 కారిడార్లలో 69కి.మీ మేర మెట్రో నడుస్తోంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కి.మీ మేర మెట్రో ప్రయాణించనుంది. రెండో దశ పూర్తయితే మొత్తం 9 కారిడార్లలో 185 కి.మీ మెట్రో పరుగులు తీయనుంది.

# హైడ్రా దాడులపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలి

### పేదల ఆస్తులకు బిజెపి అండగా ఉంటుంది

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్




ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** హైడ్రా దాడులపై తెలంగాణ ప్రభుత్వం పున: సమీక్షించుకోవాలని, తెగించి కొట్లాడేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఆదివారం బర్కత్‌పురాలోని బీజేపీ సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫోటో ఎగ్జిబిషన్‌ను రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌతంరావులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్ ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని సూచించారు. అక్టోబర్ 2 గాంధీజయంతి సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా హైడ్రా దాడులపైనే చర్చ జరుగుతోందని, ప్రభుత్వం ఎందుకు పున: సమీక్షించుకోవటం లేదో అర్థం కావటం లేదన్నారు. పెద్దలు ఆక్రమించిన భవనాలను కూలగొడతారని మేము ముందు భావిస్తే పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని అనుమతులు తీసుకుని, బ్యాంకు ఋణాలు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే వాటి కూల్చటం ఏం న్యాయమని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరువల్ల హైదరాబాద్‌లో రియలెస్టేట్ వ్యాపారం దెబ్బతిందని, ఆర్థిక పరిస్థితి పూర్తిగా పాడయిపోతున్నా, దీనిపై ప్రభుత్వం ఆలోచించ కుండా మొండిగా వైఖరి అవలంభించటం సరికాదన్నారు.ప్రభుత్వం దిగివచ్చేదాకా పేదల పక్షాన బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల ఇండ్లపై బుల్డోజర్లు దిగాలంటే ముందు మాపై బుల్డోజర్లు దిగిన తరువాతనే పేదల ఇండ్లు తాకాలని, అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లపై హైడ్రా దాడులు చేస్తోందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని హెచ్చరించారు.


పావర్‌గ్రిడ్ POWERGRID

ప్రకటన

1. 2019-24 కొరకు ప్రసార సంబంధిత పన్నుల టారిఫ్ ట్రూయింగ్ అప్ నిమిత్తం పిటిషన్ మరియు 2024-29కు టారిఫ్ బ్లాక్‌కు ప్రసార సంబంధిత టారిఫ్ నిర్ణయానికి పిటిషన్-1: దక్షిణాది ప్రాంతానికి విద్యుత్ దిగుమతి కొరకు అదనపు ఇంటర్-రీజినల్ AC లింక్‌తో అనుబంధ సబ్‌స్టేషన్ పనులు అనగా వరోరా-వరంగల్ మరియు చిలకలూరిపేట-హైదరాబాద్- కర్నూల్ 765KV లింక్. పిటిషన్-2: తమిళనాడు-పార్ట్-A1(b) యొక్క నాగపట్టిణం/కడలోర్ ప్రాంతంలో ISGS ప్రాజెక్టులతో అనుబంధంగా సాధారణ ప్రసార పథకం. పిటిషన్-3: -XXI-సిస్టమ్ పటిష్టపరచుట. పిటిషన్ -4: XIX పథక సిస్టమ్ పటిష్టత & పిటిషన్-5: దక్షిణ ప్రాంతంలో సిస్టమ్ పటిష్టత-II.
2. పైన పేర్కొనబడిన ప్రసార పద్ధతి వలన లబ్దిదారులు వీరు : (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM (n) APCPDCL (o) WKTL & (p) PNMTL.
3. టారిఫ్ వివరాలు :

(ఎ) 2019-24 బ్లాక్ — రూ. లక్షల్లో

| పిటిషన్ నెం. | ఆస్తి వివరం | DOCO/ ECOD | 31.03.2024 నాటికి పూర్తి అవధానికి ధర | | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | 2023-24 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పిటిషన్-1 | అసెట్ -1 | 11.03.2019 | 10648.68 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 1708.56 | 1746.24 | 1768.15 | 1777.37 | 1788.60 |
| | అసెట్ -2 | 09.11.2019 | 13372.96 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 828.07 | 2176.98 | 2227.66 | 2242.39 | 2245.47 |
| పిటిషన్-2 | సంయుక్త ఆస్తి | 30.05.2017 | 7464.77 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 1359.71 | 1334.38 | 1309.89 | 1291.98 | 1273.15 |
| పిటిషన్-3 | అసెట్ -I | 04.09.2019 | 2862.36 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 507.66 | 920.18 | 938.78 | 948.74 | 960.65 |
| | అసెట్ -II | 20.12.2019 | 3571.32 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 305.89 | 1130.59 | 1152.11 | 1162.88 | 1176.12 |
| | అసెట్-III | 28.12.2019 | 2976.36 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 235.10 | 937.48 | 953.56 | 964.31 | 976.09 |
| పిటిషన్-4 | సంయుక్త ఆస్తి | 17.03.2019 | 182824.40 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 29791.46 | 28863.20 | 28161.77 | 27562.72 | 26955.07 |
| పిటిషన్-5 | సంయుక్త ఆస్తి | 01.02.2024 | 4596.06 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 819.20 | 824.43 | 830.04 | 840.91 | 859.26 |

బి) 2024-29 బ్లాక్ — రూ. లక్షలలో

| పిటిషన్ నెం. | ఆస్తి వివరం | 31.03.2029 నాటికి పూర్తి అవధానికి ధర | | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|---|---|
| పిటిషన్-1 | సంయుక్త ఆస్తి | 24030.25 | AFC | 4010.15 | 3935.77 | 3855.75 | 3777.07 | 3656.40 |
| పిటిషన్-2 | సంయుక్త ఆస్తి | 7464.77 | AFC | 1300.74 | 1267.74 | 1242.49 | 1200.12 | 1184.82 |
| పిటిషన్-3 | సంయుక్త ఆస్తి | 9512.98 | AFC | 3180.22 | 3236.44 | 3232.02 | 3242.34 | 3294.94 |
| పిటిషన్-4 | సంయుక్త ఆస్తి | 182824.40 | AFC | 25260.82 | 24494.28 | 23710.40 | 15884.68 | 15804.66 |
| పిటిషన్-5 | సంయుక్త ఆస్తి | 4596.06 | AFC | 739.87 | 759.25 | 779.35 | 800.66 | 823.37 |

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై www.powergrid.in వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు వుంటే ఏ వ్యక్తి అయినా లబ్దిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ మరియు 8వ అంతస్తు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము వున్న ఇతర చిరునామాకు) దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పోరేట్ కార్యాలయం చిరునామా వద్దకు ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం : గురుగావ్
తేది: 24.09.2024
సం/-
చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్/RC)

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రిజిస్టర్డ్ కార్యాలయం : బి-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ 110 016
కార్పొరేట్ కార్యాలయం : "సౌదామిని", ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగావ్-122001, (హర్యానా)
వెబ్‌సైట్ : www.powergrid.in, CIN : L40101DL1989GOI038121
మహారత్న PSU
PG/CC/Notice-86/Advt-107/2024-25/Dot Communications


## తెలుగు యూనివర్సిటీకి పొట్టిశ్రీరాములు పేరు మార్పు సరికాదు

### అసెంబ్లీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలి: టిజి వెంకటేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29:** హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు మార్చుతూ తెలంగాణ కేబినెట్ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును మార్చాలనుకుంటే అసెంబ్లీకి పెట్టాలని సూచించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీటు కోసమే తెలంగాణ ఉద్యమం మొదలైన రాష్ట్ర విభజన జరిగిందన్నారు.లేకుంటే సమైక్య రాష్ట్రంలో అందరం కలిసి చాలా బాగుండేవాళ్లమన్నారు. ఎక్కువ కాలం ఆంధ్రప్రాంతం వాళ్లు సిఎం ఉండటం వల్ల తెలంగాణ వారు విసుగెత్తి పోయారన్నారు. విభజన సమయంలో తాను మొట్టమొదటి సారిగా సమైక్యాంధ్ర ఉండాలని డిమాండ్ చేశానన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక టీజీ కనిపించకూడదనే టిఎస్‌గా కెసిఆర్ పెట్టారన్నారు. దాన్ని ఇప్పుడు రేవంత్‌రెడ్డి టీజీగా మార్చారని పేర్కొన్నారు. కెసిఆర్ తన కుమారుడికి తారక రామారావు పేరు పెట్టారు. ఇప్పుడు ఈ పేరును మార్చుతారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా పేర్లు మార్చడం మంచి పద్ధతి కాదన్నారు. పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యులే అయినా ఆయన అన్ని వర్గాల వారి కోసం పోరాటం చేశారన్నారు. ఎన్నో మంచి పనులు చేస్తున్న రేవంత్‌రెడ్డి యూనివర్సిటీ పేరును మార్చడం ద్వారా ఓ వర్గాన్ని ఎందుకు దూరం చేసుకుంటున్నారన్నారు. పేర్లు మార్చడం రేవంత్‌రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరే సరైందని, ఆ పేరు మార్చడం భావ్యం కాదని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రాంతానికో లేక ఒక సామాజిక వర్గానికో చెందినవాడు కాదని,ఆయన గాంధీజీకి ప్రత్యక్ష శిష్యుడని, గాంధీ సిద్ధాంతాలతో ప్రభావితుడై,మద్రాసు నగరం తెలుగు వారికే చెందాలని 58 రోజుల పాటు కఠోరమైన నిరాహారదీక్ష చేశారని దామోదర్ అన్నారు. దీక్షలో 45 రోజుల తర్వాత ఆయన నోటిలో నుంచి,ముక్కు,చెవుల నుంచి పరుగులు వచ్చినా చలించక అసువులు బాసే వరకు దీక్షను కొనసాగించారని తెలిపారు. ఇంతటి త్యాగం ఏ ముఖ్యమంత్రీ, ఏ ప్రధాన మంత్రి ఇంతవరకు చేయలేదన్నారు. ఇంతటి అసాధారణ వ్యక్తిత్వం గల పొట్టి శ్రీరాములు పేరును విశ్వవిద్యాలయం నుంచి తొలగించడం సమంజసం కాదని పేర్కొన్నారు.




వార్త


విచారణకు భయపడి పారిపోయే వ్యక్తి తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్లే.

-వైరస్

# అధ్యక్ష ఎన్నికల్లో సైబర్ గూఢచర్యం!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు రోజురోజుకూ కొత్త కొత్త ప్రచారాలతో రంగులు మారుతున్నాయి. అటు రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్, ఇటు డెమొక్రాట్ల అభ్యర్థి కమలా హ్యారిస్‌లు ప్రచారంలో పోటీపడుతుంటే కమలా దూకుడుకు కళ్లెం వేసేందుకు రిపబ్లికన్ అభ్యర్థి కొత్తకొత్త వ్యూహాలు అనుసరించాల్సి వస్తోంది. ఎన్నికల ప్రచారం సంగతి అటుంచితే ఈసారి ఎన్నికల ప్రక్రియలో ఇతర దేశాల జోక్యం పెరిగిందంటూ రిపబ్లికన్ అభ్యర్థి చేస్తున్న వాదనలు ఇప్పుడు ఎన్నికలను ప్రభావితం చేస్తున్నాయి. తన ప్రత్యర్థిని గెలిపించేందుకు ఇరాన్ హ్యాకర్లు ఆదేశ రివల్యూషనరీ గార్డ్స్ తరపున రంగంలో ఉన్నారని, ఇరాన్ తనను హత్య చేసేందుకు సైతం కుట్రలు చేస్తోందన్న ప్రచారం తెరపైకి తెచ్చారు. ఇప్పటికే రెండు పర్యాయాలు హత్యాప్రయత్నాల నుంచి తప్పించుకోగలిగిన ట్రంప్ ఇప్పుడు విదేశీ శక్తుల ప్రమేయంపై ఎక్కువ కలవరపడుతున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో కూడా రిపబ్లికన్లను ఓడించేందుకు డెమొక్రాట్లకు లబ్ధి చేకూర్చేందుకు రష్యా వేగులు పని చేసారని ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. అదే రీతిలో వచ్చే నవంబరులో జరిగే ఎన్నికల్లో కూడా తన ప్రత్యర్థులకు మేలు కలిగే విధంగా చైనా, ఇరాన్, రష్యా దేశాలు పనిచేస్తున్నాయంటూ కొత్త ప్రచారానికి ట్రంప్ శ్రీకారం చుట్టారు. సహజంగానే అమెరికా ఇతర దేశాల ఎన్నికలపై ఆసక్తి చూపిస్తుంటుంది. ఆ దేశ నిఘా వ్యవస్థ ఎన్నికలు జరిగే దేశాల్లోని పార్టీల వ్యవహారశైలి, ఆపార్టీ తీరుతెన్నులు అమెరికాకు లబ్ధి చేకూర్చే అంశాలు వంటి వాటిని సేకరిస్తుంది. అదే రీతిలో రష్యా, చైనా దేశాలు కూడా ఇప్పటివరకూ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నాయని, తాజాగా ఇప్పుడు ఇరాన్ కూడా అందుకు తోడయిందని ట్రంప్ చేస్తున్న వాదనల్లో ఎంతమేరకు బలం ఉందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ అనుమానించడానికి కారణాలు కూడా లేకపోలేదు. 2020లో ఇరాన్‌లో అత్యంత ప్రభావశీలురైన నాయకుల్లో ఒకరైన టాప్ జనరల్ ఖాసిం సులేమానీని ఇజ్రాయిల్ సాయంతో మట్టుబెట్టింది అమెరికాయే అని అందరికీ తెలిసిందే. సులేమాని హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలన్న లక్ష్యంతో అప్పటి నుంచే ఇరాన్ నిఘా సంస్థల రకరకాల ముసుగులో అమెరికాలో తిష్టవేసారని ట్రంప్ అభియోగం. అంతేకాకుండా తనకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీకి చెందిన అనేక మంది ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్రలు చేస్తోందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయని కూడా ట్రంప్ తన ప్రచారంలో అన్నిచోట్లా చెప్పుకుంటూ వస్తున్నారు. అమెరికా ప్రభుత్వ ఉన్నత స్థాయిలోని అధికారులు సైతం ఈ ముప్పును కొట్టిపారేయలేకపోతున్నారు. ఈ వాదనకు మరింత బలం చేకూరుస్తూ ఇరాన్‌కు చెందిన ముగ్గురిపై అభియోగాలు కూడా అమెరికా ఏజెన్సీలు కేసులు నమోదు చేసాయి. ఏడుగురు ఇరాన్ జాతీయులపై ఆంక్షలు కూడా విధించారు. సైబర్ గూఢచర్యానికి సంబంధించి వీరు అమెరికాలో తిష్టవేసి ప్రచారానికి సంబంధించిన కీలక పత్రాలను తస్కరించి తమ దేశాలకు పంపిస్తున్నారని, అలాగే ప్రత్యర్థులకు సైతం చేరవేస్తున్నట్లు దర్యాప్తు అధికారుల అభియోగాలు. ఇప్పటికే చైనా, రష్యాలు అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకుంటున్నాయన్న ఆరోపణలు న్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు ఇరాన్‌పైనా అమెరికా ఆరోపణలు చేస్తోంది. సైబర్ గూఢచర్యం కింద కీలక పత్రాలను దొంగిలించి ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న ముఖ్య వ్యక్తులకు పంపించారని ప్రాసిక్యూటర్ల అభియోగం. జోబైడెన్‌తోపాటు ప్రస్తుత అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందించారని ట్రంప్ తరపు న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. స్పియర్ ఫిషింగ్, సోషల్ ఇంజినీరింగ్ టెక్నిక్‌లు వంటి అనేక వ్యవస్థలతో ఈ గూఢచర్యం సాగిస్తున్నట్లు ట్రంప్ ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. అమెరికా ఉన్నతాధికారులు, రాజకీయ ప్రచారంతో సంబంధం ఉన్న వ్యక్తుల ఖాతాలను హ్యాక్ చేయడం వీరి ప్రధాన కర్తవ్యం. ఈ ఆరోపణలకు తోడు ప్రముఖ సర్చింజన్ గూగుల్ సైబర్ సెక్యూరిటీ విభాగం కూడా ఇరాన్ నుండి వచ్చిన హ్యాకర్లు ముందు జోబైడెన్ ప్రచారాన్ని కూడా హ్యాక్ చేసేందుకు యత్నించారని ప్రకటించింది. ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు ఈ సంస్థ సెక్యూరిటీ విభాగం చేసిన ఆరోపణలు తోడవడంతో కేవలం దొనాల్డ్ ట్రంప్‌పైనే ఇరాన్ సైబర్ గూఢచర్యం చేస్తోందా లేక బరిలో ఉన్న ఇతర అభ్యర్థులపైనా చేసిందా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. విదేశీ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం అనేది నిజానికి అమెరికా నుంచే వ్యాపించింది. తనకు సానుకూలం కాని దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం, ప్రత్యర్థులు ఎన్నికైతే ఈ ఎన్నికలను తాము గుర్తించడం లేదని ప్రకటించడం వంటివి చేయడం అమెరికాకు అలవాటే. ఇప్పుడు అదే పద్ధతిని తన శత్రుదేశాలు అనుసరిస్తుండటంతో అమెరికాకు సుతరాము మింగుడు పడటం లేదు. అందుకే ఇప్పుడు ఈ మూడు దేశాలపైనా అమెరికా నిప్పులు కురిపిస్తున్నదనే చెప్పుకోవాలి. గతంలో అమెరికాపై అటు పాకిస్థాన్, ఇటు బంగ్లాదేశ్, వెనిజులా వంటి దేశాలు తమ దేశ ఎన్నికల్లో జోక్యం చేసుకుని కుట్రలు చేస్తోందని అమెరికా ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లు ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ మూడు దేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్న అంశాలుగా పరిణమించాయని సైబర్ గూఢచర్య సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇపుడు ఈ గూఢచర్యం నుంచి ట్రంప్ బయటపడతారో లేదో తెలియదు కాని ఆయనకు ఓటమి భయం మాత్రం వెంటాడుతున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ముందు ఇతరులు చెప్పేది మారు మాట్లాడకుండా వినడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం.



ఫ్రాన్సిస్ బేకన్

ఎక్కువగా చదవడం కాదు, ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు



### కించపరిచే వ్యాఖ్యలు తగదు!

**తిరుమల** లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడకంపై కొంత మంది అన్య మతస్తులు, నాస్తికుల ముసుగులో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. కల్తీ జరిగితే ఏమైంది, ఎవరూ చనిపోలేదుగా అంటూ మీడియా ముందుకు వస్తున్నారు. ఇది భక్తులమనోభావాలకు సంబంధించిన అంశం. ఇందులో ఇతరుల జోక్యం వ్యాఖ్యలు సబబు కాదు. అయితే కొన్నిఛానళ్లు దుర్బుద్ధితో ఇటువంటి వారిని ప్రలోభ పెట్టి ప్రభుత్వంపై బురద జల్లడం, ప్రజల మధ్య ద్వేషభావం పెంచే వికృత విన్యాసాలకు తెరలేపాయి. ప్రభుత్వం ఇలా ఉద్దేశ్యపూర్వకంగా విద్వేషాలను పెంచుతున్నవారిపై చట్టపరమైనచర్యలుతీసుకోవాలి. అలాగే ఒక్కనెయ్యి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని వివిధ దేవస్థానములు కొనుగోలు చేస్తున్న అన్ని వస్తువులపై పూర్తిస్థాయిలో పరీక్షలు జరపడానికి తగిన యంత్రాంగాన్ని, నాణ్యత పరీక్షలకు ఆధునిక పరికరాలతోప్రయోగశాలలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### జీతాలు కట్..

**దెబ్బతగిలితే** కానీ నొప్పితెలియదన్నట్లు హిమాచలం నుండి ఒక బిల్ తయారుఅయింది. అదే పార్టీఫిరాయింపుల చట్టంను ప్రతిష్టతను పెంచేదిశగా చర్యలు చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల జీతాలు పెన్షన్‌కట్ చేయడం, ఇంతకుముందు తీసుకున్న పెన్షన్స్ కూడా కట్ చేయాలి అని నిర్ణయం చేయడం గొప్ప ముందడుగు. స్పీకర్లు ప్రభుత్వం చేతిలో తోలు బొమ్మలుగామారడం దానివల్ల సుప్రీంకోర్టు మేమే సుమోటుగా స్వీకరించి మేమేవిచారణ చేపడుతామని చెప్పడం పరిస్థితి తీవ్రతను అద్దంపడుతోంది.

-భారత అవినాష్, జనగామ

### హుందాగా వ్యవహరించాలి

**ఇటీవల** ప్రసార మాధ్యమాల్లో పాన్ మసాలా యాడ్స్ విపరీతంగా వస్తున్నాయి. సమాజంలో హోదా కలిగిన సెలెబ్రిటీలు వీటిలో నటించడం చాలా బాధాకరం. వీటి వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉంది. సమాజ హితంకోసం ప్రభుత్వ యంత్రాంగంవీటిని నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో డబ్బు కోసం ఇలాంటి వాణిజ్యప్రకటనల్లో నటించకుండా సెలబ్రిటీలు హుందాగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

### దివ్య దర్శన యాత్ర పథకాన్ని పున: ప్రారంభించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఆర్థిక కారణాల రీత్యా తీర్థయాత్రలకు నోచుకోని ఎస్సీ, ఎస్టీ, బిసిసామాజిక వర్గాలకు చెందిన హిందూ కుటుంబాలలో ఆధ్యాత్మిక భావన కలిగించేందుకు దేవాలయాల సందర్శన కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అన్ని ఖర్చులు భరించి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 'దివ్యదర్శన యాత్ర' పథకాన్ని2017వసంవత్సరంలో అప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించి విజయవంతంగా అమలు చేశారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి పదివేలమంది యాత్రికులకు రూ.వంద కోట్లబడ్జెట్ కేటాయించి రాష్ట్రంలోనిప్రతిజిల్లా నుంచి మండలాల వారీగా ఒక్కో కుటుంబం నుండి అయిదుగురు చొప్పున నెలకు 200మందికి దశలవారీగా అవకాశం కల్పించారు. ఎంతో ప్రాముఖ్యతగల ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించాలి.

- అప్పన్న గొనప, విశాఖపట్నం

### గుడ్ గవర్నెన్స్‌కి నిర్వచనం..

**ఫ్రెండ్లీపోలీసు** తరహాలో అన్ని ప్రభుత్వ శాఖల వారికి కూడా వర్తింప చేయాలి. ముఖ్యంగా ఆస్పత్రులు మున్సిపల్ కార్యాలయాలుమండల ఆఫీసులు రిజిస్ట్రేషన్ ఆఫీసులు సచివాలయం, ఇన్కమ్‌టాక్స్ డిపార్మెంట్ ఇలా అన్ని రంగాలకు దీన్ని విస్తరించాలి. ప్రజలకు అవసరమైన సేవ చేయడానికి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వెనుకడుతారు. వారిని గౌరవించారు. కనీస మర్యాదలు సైతం ఇవ్వరు. పల్లెలో మరీ దారుణం. సర్కారు ఆఫీసులో ఉద్యోగులకు వొంగివొంగి సలాం కొట్టే పరిస్థితులున్నాయి. ఇక పట్నం ఆస్పత్రుల తీరు ఘోరం. గుడ్ గవర్నెన్స్ అంటే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అధికారులు ప్రజలకు దగ్గరవ్వాలి. వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఎన్‌కౌంటర్ సబబే

**మహారాష్ట్రలోని** బద్లాపూర్లో ఇద్దరు స్కూలు విద్యార్థినులను మానభంగం చేసి ఆపై హత్య చేసిన నేరస్తుడు అక్షయ్‌షిండేను పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసి చంపడం అందరూ ఆమోదించారు. దీనిని కోర్టులు హ్యూమన్‌రైట్స్ సంఘాలు తప్పుపట్టాయి. ఇవి పోయిన మాన ప్రాణాలను తిరిగి తీసుకురాలేవు. మనదేశంలో న్యాయస్థానాలలో న్యాయం జరగడం దుర్లభం. జరిగినా ఏళ్లు పడుతుంది. ఈలోగా నిందితుడు వయసైపోయిసహజ మరణం పొందుతాడు. లేదా సామాన్యశిక్షతో బయటపడతాడు. కఠిన శిక్షలు, విచారణలోజాప్యం కారణంగానేఇవి పెరిగిపోతున్నాయి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సమస్యల్ని పక్కదారి పట్టించడానికే జమిలి ఎన్నికలు!

**జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలిక తత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూ ఉంటే ప్రజాస్వామ్య భావాలు వ్యక్తం చేయడానికి వీలుంటుంది. నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం.**

నాదెండ్ల శ్రీనివాస్

ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ తీవ్ర వివాదాస్పదమైన జమిలి ఎన్నికల దిశగా కీలక అడుగువేసింది. దీని అమలుతీరుపై ఎన్నో సందేహాలు ఉన్నా ఇదేదో చాలా సింపుల్ వ్యవహారంగా కేంద్రం భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. వాస్తవానికి మీడియాతో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ పదవీ కాలంలోనే జమిలి ఎన్నికలను అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజే కేంద్రం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను ఆమోదించింది. అయితే ఇక్కడ సందేహమేమంటే జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు ఐదు రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాలి అని 2018లో లా కమిషన్ ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించిన పలు సవరణలు చేయాలని ఇదే బిజెపి ప్రభుత్వానికిఆనాడు సూచించింది. వాటిని ఒకసారి పరిశీలిస్తే ఆర్టికల్ 356 రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమైనప్పుడు మాత్రమే ఈ ఆర్టికల్‌ను ఉపయోగించి కేంద్రం ఈ చర్యకు దిగాల్సి ఉంటుంది. ఒకవేళ వేరే సందర్భంలో చట్టసభ రద్దుకు నిర్ణయిస్తే అది రాజ్యాంగ విరుద్ధమే అనిపించుకొంటుంది. ఆర్టికల్ 172(1) ప్రకారం అసెంబ్లీ కాలవ్యవధి ఐదేండ్లుగా కొనసాగుతుంది. అత్యయిక స్థితిలో తప్పించి అసెంబ్లీ కాలవ్యవధిని మరే ఇతర సందర్భాల్లో పొడిగించకూడదు. సభ తొలిసారిగా సమావేశమైన నాటి నుండి కాల పరిమితి మొదలవుతుంది. ఆర్టికల్ 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసన మండలి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. సమయానుసారం, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఈ ఎన్నికలు జరుగుతాయి. పార్లమెంట్, శాసనసభ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే చట్టసభ కాల వ్యవధిని సహేతుక కారణాలతో సవరించాల్సి ఉంటుంది. ఆర్టికల్ 83(2) ప్రకారం ప్రజా తీర్పుతో కొలువుదీరిన లోక్‌సభ కాలవ్యవధి ఐదేండ్లు. ప్రత్యేక సందర్భాల్లో మినహాయించి దిగువ సభను రద్దు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 83 ప్రకారం పెద్దల సభ కాలపరిమితికి సంబంధించి ఆర్టికల్ 83 సూచిస్తుంది. దీంతో పాటు రాజ్యాంగంలోని 2, 3 చాప్టర్స్, పార్ట్-15లోని పలు అంశాలను, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని కొన్ని నిబంధనలను జమిలి బిల్లు కోసం సవరించాల్సి ఉంటుంది. మరి ఇన్ని సవరణలు చేయాల్సిన బిజెపికి ఇప్పుడు లోక్‌సభలో సొంతంగా ఉన్నవి 240 సీట్లు మాత్రమే. అసలు సొంతంగా ప్రభుత్వాన్నే ఏర్పాటు చేసుకోలేని స్థితిలో టిడిపి, జెడియు, ఎల్‌జెపి (రాంవిలాస్) వంటి పార్టీల మద్దతు ఆధారంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అలాంటప్పుడు మరి ఈ జమిలి ఎన్నికలకు ఈ పక్షాలు మద్దతు ఇస్తాయా లేదా అన్నది ప్రశ్నార్థకం. అయితే బిజెపి మాత్రం ఈ విషయంలో ఎన్డీయే పక్షాలన్నీ బిజెపికి మద్దతుగా ఉన్నాయని, ఈ సంస్కరణల ప్రక్రియ తమకు తగినంత సంఖ్యాబలం ఉన్నదని చెబుతున్నది. కేంద్రం భావిస్తున్నట్టు 2029 ఎన్నికల నాటికి జమిలి ప్రక్రియ అమల్లోకి రావాలంటే అందుకు ఏర్పాట్లు ఇప్పటి నుంచే మొదలు పెట్టాల్సి ఉంటుంది. అంటే లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితులను పార్లమెంటు సవరించిన తర్వాత అనేక రాష్ట్రాల అసెంబ్లీలు తమ కాలపరిమితికంటే ముందే 2029లో రద్దవుతాయి. అప్పుడు వాటికి 2029లోక్‌సభ ఎన్నికలతోపాటే పోలింగ్ నిర్వహిస్తారు. గత ఏడాది 2023లో పది రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవి మళ్లీ 2028 నాటికి ఎన్నికలకు వెళతాయి. అప్పుడు 2028లో ఏర్పడే కొత్త ప్రభుత్వాల పదవీకాలం సుమారుగా ఏడాదికి అటూ ఇటూగా మాత్రమే ఉంటుంది. వాటిలో హిమాచల్‌ప్రదేశ్,




మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఉన్నాయి. ఇకపోతే ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు మళ్లీ2027లో నిర్వహిస్తారు. అంటే 2027లో ఆ రాష్ట్రాల్లో ఏర్పడే కొత్త ప్రభుత్వాలు సుమారు రెండేళ్లే అధికారంలో ఉంటాయి. ఇక పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు 2026లోనే నిర్వహించనున్నందున వాటి పదవీకాలం మూడేళ్లకు పరిమితమవుతుంది. కాబట్టి ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభల్లో బిజెపికి ఉన్న సంఖ్యాబలం రీత్యాకీలక బిల్లులు ఆమోదం పొందడంలో ప్రతిపక్షాలనుండి తీవ్ర వ్యతిరేకతను మోడీ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. ఎందుకంటే జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే ఇది అంతిమంగా అధ్యక్ష పాలనకు దారితీసి సమాఖ్య స్ఫూర్తినే దెబ్బతీసే అవకాశం ఉన్నది. కాబట్టి వాస్తవంగా ఇప్పుడు కావాల్సింది ఒకేసారి ఎన్నికలు కాదు. ప్రజాస్వామ్యం మరింతగా వర్ధిల్లే విధంగా, ధన ప్రలోభాలను గణనీయంగా తగ్గించి, ప్రజాభిప్రాయానికి చట్టసభల్లో తగు ప్రాతినిధ్యం లభించేందుకు ఉన్నంతలో మెరుగైన దామాషా పద్ధతి ఎన్నికల సంస్కరణలు కావాలి. అమెరికాలో అయితే దేశాధ్యక్ష ఎన్నికల్లో 50రాష్ట్రాల్లో రెండు చోట్ల తప్ప మిగిలినచోట్ల మెజారిటీ ఓట్లు తెచ్చుకున్న పార్టీకి అధ్యక్షుడిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధులను మొత్తంగా కేటాయిస్తారు. కానీ మన దేశంలో నియోజకవర్గాల ప్రాతిపదిక విధానంలో డబ్బున్నపార్టీలే ప్రాతినిధ్యం పొందగలుగుతున్నాయి. కొన్ని పార్టీలకు వచ్చిన ఓట్ల మేరకు ప్రాతినిధ్యం ఉండటం లేదు. దామాషా ప్రాతినిధ్య విధానంలో డబ్బుతో ఓట్లు కొన్నప్పటికీ అలాంటివారు ఎన్నికయ్యే అవకాశం ఉండదు కనుక ఎవరూ డబ్బు పెట్టరు. నిజమైన ప్రజాభిప్రాయం వెల్లడి కావటానికి అవకాశాలు ఎక్కువ. ఇప్పుడు అధికారమే పరమావధిగా ఉన్న పార్టీలు, వ్యక్తులు డబ్బున్న వారికే పెద్దపీట వేస్తూ అధికారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. అందుకే ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తే అన్ని సీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్యం గురించి ఒక్క వామపక్షాలు తప్ప మిగిలిన పార్టీలేవీ మాట్లాడవు. తరచూ ఎన్నికల వలన ప్రభుత్వాలు దీర్ఘకాలిక విధానాలను రూపొందించే అవకాశాలకు ఆటంకం కలుగుతుందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే ఇలాంటి అవకాశం ఉండదనేది కేంద్రంలో బిజెపి వాదన. పాలకులు మారినా లక్ష్యాల నిర్దేశం, పథకాలు కొనసాగేందుకు ఏర్పాటుచేసిన ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసిన పెద్దలు దీర్ఘకాలిక విధానాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం, జనాన్ని తప్పుదారిపట్టించే వ్యవహారమే. అభివృద్ధి, ఖర్చు తగ్గించాలనే పేరుతో ప్రజాస్వామిక సూత్రాలకే విఘాతం కలిగించే ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఇది ఫెడరల్ సూత్రాలకు, రాజ్యాంగ మౌలిక స్వభావానికే విరుద్ధం. ఇది ఏక వ్యక్తి ఆధిపత్యానికి దారి తీస్తుంది. అందువలన ఇది ఇక్కడికే పరిమితం అవుతుందన్న హామీ ఏముంది? పాలకపార్టీ, అధికార యంత్రాంగంలో జరుగుతున్న ఈ చర్చ, కదలికల కారణంగానే అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ జాగ్రత్తలు తాము చేసుకుంటున్నాయి. దేశ అభివృద్ధి, ప్రయోజనాల గురించి తమకు తప్ప మరొకరికి పట్టవని, అలాగే దేశభక్తి ఇతరులకు లేనట్లుగా, దేశద్రోహులకు మద్దతు ఇస్తున్నట్లు గత 10 సంవత్సరాలుగా ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నారు. కానీ జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలికతత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూఉంటే ప్రజాస్వామ్య భావాలువ్యక్తం చేయడానికి వీలుంటుంది. నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం. జమిలి ఎన్నికల ప్రతిపాదనను ముందుకు తోయడం అంటే జనాభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం లేకుండా చేయడమే. ●

# 'సెమి రెసిడెన్షియల్' ఏర్పాటు అవసరం

కొలిపాక వెంకన్న

పూర్వం ఆశ్రమ పాఠశాలలో గురువుల వద్ద విద్యార్థులు విద్యను అభ్యసించేవారు. గతంలో దళిత విద్యార్థులను నిరక్షరాస్యత వాతావరణం నుంచి బడి వాతావరణంలోకి రప్పించడానికి సంక్షేమ హాస్టల్స్‌ను ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టలలో ఉంటూ పాఠశాలకు వెళ్లే విధంగా ఉండేవి. హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు తదానంతరం గురుకులాలుగా రూపాంతరం చెందినవి. గురుకులాలు అనేవి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, జనరల్ అని విధంగా ఉండేది. గత ప్రభుత్వం కేజి టు పిజి కార్యక్రమంలో 700పైగా గురుకులాలను ప్రారంభించింది. మౌలిక సౌకర్యాలైన మరుగుదొడ్ల నిర్మాణం, ఆట స్థలాలు, సొంత భవనాలు, ఫ్యాన్లు సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్స్, ఫర్నిచర్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఏర్పచడంలో విఫలమైంది. ఇప్పటికీ సుమారు 700పైగా అద్దె భవనాలలో గురుకులాలు నడుస్తున్నాయి. గురుకుల పాఠశాలలంటే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలు ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట నుండి రాకుండా క్యాంపస్ ఆవరణలో ఉండే విధంగా చూడాలి. కానీ ఇప్పుడు ఉన్న గురుకుల పాఠశాల ఆ విధంగా లేవు. అందుకే ఇన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గురుకుల పాఠశాలలో తరచూ జరుగుతున్న పలు సంఘటనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి. పాము కాట్లకు లోనవడం, ఎలుకలు కరవడం, కాంపౌండ్ వాల్స్ లేక, పిల్లలు పారిపోవడం, అన్నంలో పురుగులు రావడం, ప్రభుత్వాలు తగిన సౌకర్యాల కల్పనలో ఆశించినంతగాలేవు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని అకారణంగా సస్పెండ్ చేస్తూ వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఉపాధ్యాయులను కేవలం టీచింగ్‌కే పరిమితం చేయకుండా నాన్ టీచింగ్ పనులైన డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్, కేర్ టేకర్, నైట్ స్టే డ్యూటీలు, హాలిడే డ్యూటీలు, టైం టేబుల్ మార్చడం మొదలగు డ్యూటీలతో శారీరక, మానసిక, ఒత్తిడితో ఉపాధ్యాయులు సతమతవుతున్నారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జనరల్ అనే కులాల పేరుతో గురుకులాలు ఉండడం సమాజంలో విద్యార్థుల అంతరాన్ని పెంపొందిస్తుంది. దీన్ని రూపుమాపుటకు అన్ని విద్యాసంస్థలను ఒకే గొడుకు కిందకుతీసుకువచ్చి, సమాజంలోని అన్ని సామాజికవర్గాలను ఒకే చోటుకి తెచ్చి విద్యను అందించవలసిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది. దానిలో మార్పులు సంస్కరణలు తప్పక తీసుకురావాల్సింది. సెమీ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇంటి వద్ద నుండే బస్సు సౌకర్యాన్ని కల్పించాలి. నేడు విద్యకు మంచి వాతావరణ పరిస్థితులను కల్పించవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. కానీ ఉపాధ్యాయులు విద్యార్థులు మానసిక ఒత్తిడితోఉండడం సమాజానికి అంత శ్రేయస్కరంకాదు. ప్రభుత్వం వాటిని కల్పించడంలో శ్రద్ధను కనపరిచి మంచి సమాజాన్ని నెలకొల్పాలి. పిల్లలు, తల్లిదండ్రులు పర్యవేక్షణలో మూడో తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంటి వద్ద ఉండడం వల్ల వాళ్లకు మంచి చెడుల మధ్య తేడాలను చెప్పి తగు క్రమశిక్షణత మెలిగేవిధంగా తల్లిదండ్రులు వారి పిల్లల్ని తీర్చిదిద్దుతారు. కుటుంబ బాంధవ్యాలు బలపడతాయి. గురుకులాల వద్ద తల్లిదండ్రులు తమపిల్లలను చూసి వెళ్లే సందర్భంలో జైలు వాతావరణాన్ని తలపిస్తుంది. వాళ్లు ఏడవడం, వీళ్లు ఏడవడం వంటి చాలా బాధాకరమైన సంఘటనలు కనిపిస్తాయి. వీటిని నివారించడానికి సెమి రెసిడెన్షియల్ విధానాన్ని తీసుకొచ్చి పిల్లలు ఇంటి వద్దనుంచే వచ్చేవిధంగా వాళ్లకు తగిన బస్సు సౌకర్యం కల్పించినట్లయితే పిల్లల్లో మానసిక ఒత్తిడినీ, తల్లిదండ్రుల్లో అభద్రతను తొలగించి నాణ్యమైన విద్యను, భోజన సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయాన్ని తీసుకోవాలి. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యకుబడ్జెట్లో 20శాతం నిధులు కేటాయించాలి. విద్యను రాజకీయంగా కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి వెంటనే తగు నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయాలు ఆలస్యం అయ్యే కొద్దీ ఒక తరం వెనుకపడుతుందని రాజ్యమేలే పెద్దలు గుర్తించాలి. ●

# వృద్ధిరేటు సరే.. ఉపాధి కల్పనే అతిపెద్ద సవాల్

సట్ల మురళీకృష్ణ

దేశంలో కరోనా మహమ్మారి గాయాల తర్వాత ఇప్పుడిప్పుడే జిడిపి వృద్ధిరేటు ఆశాజనకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్‌తోపాటు అనేక అంతర్జాతీయ ఆర్థిక సర్వేలు ఏడు శాతానికి పెరగనున్నట్లు ప్రకటించడం శుభపరిణామం. వ్యవసాయరంగంలో రికవరీతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పుంజుకోవడం ఇందుకు కారణమని ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్ నుంచి అనేక సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ మధ్యకాలిక దృక్పథం సానుకూలంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతోపాటు, ఆసియా భివృద్ధి బ్యాంకు సైతం ఇంచుమించు భారత్ ఆర్థికవృద్ధిరేటు విషయంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. 2024-25లో దేశవాస్తవ జాతీయోత్పత్తి (జిడిపి) 6.57 శాతానికి పెరుగుతుందని ఆర్థిక సర్వే సైతం అంచనా వేసింది. భారత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి 7.2 శాతంగా ఉంటున్నట్లు తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ అంచనాలను ఏవైపు నుంచి చూసినా, ఏ విధంగా లెక్కగట్టినా భారత్ వృద్ధిరేటు, పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. ఇది దేశ ప్రగతికి ఎంతో ఆశాజనకంగా ఉంటుందని చెప్పవచ్చు. దేశంలో వృద్ధిరేటు పెరుగుతున్నప్పటికీ, ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో భారత్ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ విషయంలో పలు ఇంటర్నేషనల్ సంస్థలు, సర్వేలు ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే వస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో నైపుణ్యాల అభివృద్ధి విషయంలోమరిన్ని చర్యలు తీసుకుంటేనే పరిస్థితి మెరుగవుతుందని, లేకుంటే నిరుద్యోగ సమస్య మరింత పెరిగి దేశంలో అసహనం, అశాంతి తాండవించి పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ జిడిపిలో 20 శాతం వాటా కలిగిన వ్యవసాయరంగంలో అత్యధికంగా 46శాతం మంది ఉపాధి పొందుతున్నప్పటికీ మొత్తం ఉద్యోగాల్లో తయారీ రంగం వాటా 11.4 శాతంగా ఉంది. ఈ వాటా 2018 కంటే తక్కువగా ఉందన్న విషయాన్ని పాలకులు గుర్తించి అందుకు తగిన చర్యలు చేపడితే భవిష్యత్తులో మరిన్ని ఆశాజనకమైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చన్నది ఆర్థిక నిపుణుల అభిప్రాయంగా ఉంది. కరోనా



తర్వాత ఉపాధి కల్పన రంగం ఇంకా పూర్తిస్థాయిలో పుంజుకోలేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న వారివాటా కేవలం 25.7శాతం మాత్రమే. ఇది 18 సంవత్సరాల కనిష్టమని సిటీ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. మొత్తం వర్క్‌ఫోర్సులో ఇది 21శాతం మాత్రమేనని లెక్క కట్టింది. కరోనాకు ముందు వర్క్‌ఫోర్సులో ఉద్యోగం చేస్తున్న వారు 24 శాతంగా ఉన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య దినదినం పెరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇటీవల ఎన్నికల సమయంలో వీరిలో ఉన్న సంతృప్తి పాలకపార్టీ సీట్లు తగ్గడానికి ప్రధాన కారణమని పలుసంస్థలు ఇప్పటికే తేల్చి చెప్పాయి. నిరుద్యోగ సమస్యను అధిగమించి ఉద్యోగ కల్పనకు సత్వరమే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తయారీ రంగంలో ఉన్న అవకాశాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్ల భారత దేశ జనాభాలో ఇప్పటికిప్పుడు ఉద్యోగం కోరుకుంటున్న వాళ్ల సంఖ్య22 కోట్లుగా ఉందంటేనిరుద్యోగ భారతం ఎంతగా పెరిగిపోతుందో అర్థంచేసుకోవచ్చు. డిగ్రీలు పూర్తయిన 42 శాతం యువతకు ఉద్యోగ అవకాశాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ఉద్యోగ కల్పన విషయంలో భారతదేశం జీ-20 సభ్యదేశాలన్నింటికన్నా పూర్తిగా వెనుకబడిపోయిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీత గోపీనాథ్ ఇటీవల దేశ పర్యటన సందర్భంగా కుండబద్దలు కొట్టినట్టు తేల్చిచెప్పారు. 2030 నాటికి దేశంలో సుమారు 15కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె తన పర్యటనలో నొక్కి చెప్పారు. జీ20 దేశాలతోపాటు ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఉద్యోగాల కల్పన అతి తక్కువగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు కూడా. ప్రభుత్వరంగంలో ఖాళీలుగా ఉన్నటువంటి 15లక్షల ఉద్యోగ ఖాళీలను సత్వరమే భర్తీ చేసి నిరుద్యోగులకు ఊరట కల్పించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ప్రభుత్వం భారీగా ఉపాధి కల్పన కార్యక్రమాలను ఏకీకృతం చేస్తే మెరుగైన ఫలితాలు మన కళ్లముందు ప్రత్యక్షమవుతాయి. మనదేశానికి బలమైన వృద్ధి అవకాశాలు ఎన్నో ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వాటన్నింటినీ అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి తమ నిబద్ధతను చాటుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి పేదరికం తగ్గించడంలో అది ఎంతో కొంత సహాయపడుతుంది. ఇలాంటి సమయంలో దేశం ప్రపంచ వాణిజ్య సామర్థ్యాన్ని అందిపుచ్చుకొని మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తేనే భారత్ ప్రగతి అనేదారిలో మరింతగా పరుగులు పెట్టగలుగుతోంది. ●

# ప్రతీకార దాడులకు రంగంలోకి హెజ్బుల్లా 'బ్లాక్ యూనిట్'



## అప్రమత్తమైన ఇజ్రాయెల్

**జెరూసలేం, సెప్టెంబరు 29:** హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను మట్టుబెట్టడంతో ఇప్పుడు ఆ సంస్థ ప్రతీకారం ఎలా తీర్చుకొంటుందనే అంశాన్ని ఇజ్రాయెల్ వ్యూహకర్తలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. గతంలో ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెలీలను లక్ష్యంగా చేసుకొన్న ఓ యూనిట్ మళ్లీ రంగంలోకి దిగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అదే యూనిట్ 910. దానిని బ్లాక్ యూనిట్ లేదా షాడో యూనిట్‌గా చెబుతుంటారు. ఆ ఉగ్ర సంస్థలో యూనిట్ 910 ఓ కోవర్ట్ విభాగం. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో ఇజ్రాయెల్ వాసులను లక్ష్యంగా చేసుకొని పలు దాడులు చేసింది. దాదాపు 32 యేళ్ల క్రితం కూడా నాటి హెజ్‌బొల్లా నాయకుడు అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలో ఈయూనిట్ ప్రతీకార దాడులు చేసింది. హెజ్‌బొల్లా వద్ద ఉన్న అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో దీనిని ఒకటిగా భావిస్తారు. తలాల్ హమియా అలియాస్ అబు జాఫర్ దీనికి నాయకత్వం వహిస్తున్నాడు. లెబనాన్ బయట హెజ్‌బొల్లా దాడులను ఇదే నిర్వహిస్తుంది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోరుతో కలిసి పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి టెర్రర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని రీసెర్చర్ తాల్ బారీ పేర్కొన్నారు. వాటి సాయంతో ఇది వేగంగా దాడులు చేస్తుందన్నారు. గతంలో 1992లో ఈ యూనిట్ బ్యూనస్ ఎయిర్స్‌లో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయంపై బాంబు దాడి చేసింది. 1994లో అర్జెంటీనాలో యూదు కమ్యూనిటీ సెంటర్‌పై, 2012లో ఇజ్రాయెలీ పర్యాటకుల బస్సుపై ఆత్మాహుతి దాడి చేసింది. కొన్నేళ్ల నుంచి ఈ యూనిట్ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో కార్యకలాలు నిర్వహిస్తోంది. అమెరికా, ఐరోపాలో కూడా దీని కదలికలు గుర్తించారు. పశ్చిమ దేశాలపై పరోక్ష యుద్ధానికి ఈ యూనిట్ ఇరాన్‌కు బాగా ఉపయోగపడుతోంది బారీ అన్నారు. ఇటీవల కాలంలో యూనిట్ 910 అమెరికాలోని జెకెఎఫ్ ఎయర్‌పోర్టుపై దాడికి ప్రణాళిక సిద్ధం చేయగా చివరి నిమిషంలో భగ్నం చేశారు. దాని ఆపరేటివ్ అలీకౌరానిని అరెస్టు చేయడంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా కుట్ర వెలుగుచూసింది.

## ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హెజ్బుల్లా కీలకనేత హతం



లెబనాన్ ఉగ్రవాద గ్రూపు హెజ్‌బొల్లాకు మరో సారి ఊహించని దెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ ఆదివారం జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కీలక నేత నబిల్‌కౌక్ హతమయ్యాడు. హెజ్‌బొల్లా సెంట్రల్ కౌన్సిల్‌లో డిప్యూటీ హెడ్‌గా ఉన్న నబిల్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే, దీనిపై హెజ్‌బొల్లా నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గత కొన్ని వారాలుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న భీకర దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు హతమైన సంగతి విదితమే. శుక్రవారం జరిగిన దాడిలో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా (64) మృతి చెందడం ఆ గ్రూపునకు శరాఘాతంలా మారింది. ఈ సమయంలో మరో కీలక నేతను కోల్పోవడం గమనార్హం. నబిల్ 1995 నుంచి 2010 వరకు దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సైనిక కమాండర్‌గా పనిచేశాడు. 2020 లో అతడిపై అమెరికా ఆంక్షలు విధించింది.

# దివ్యాంగ పిల్లల సమస్యల్ని న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలి

## సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయవ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు.చైల్డ్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ డివై చంద్రచూడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉంటున్నారు. దివ్యాంగ పిల్లల సమస్యలను న్యాయ వ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించేలా దృష్టి సారించాలన్నారు. సమస్యల పరిష్కారానికి 'రెస్టోరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడం ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనెల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేదన్నారు. లింగం, కులం, జాతి సామాజిక ఆర్థిక హోదా వంటి గుర్తింపులను వైకల్యం అడ్డుగీత గీస్తుందన్న ఆయన దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.



# బెంగాల్ వరదలకు కేంద్ర సాయం శూన్యం

## సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, సెప్టెంబరు 29:** పశ్చిమబెంగాల్‌లోని ఉత్తరాది జిల్లాల్లో వరదలపరిస్థితి ఆందోళన కరంగా ఉందని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తంచేసారు. ఈ ప్రకృతి విపత్తులో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి సాయం అందడంలేదని ఆరోపించారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తరాదిజిల్లాలను పరిశీలించిన ముఖ్యమంత్రి సహాయ చర్యలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంద న్నారు. ఉత్తర బెంగాల్ వరదలతో కొట్టు మిట్టాడుతోందని కూచ్‌బెహార్, జల్పాయిగురి ఇతర జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కోశినది పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇతర జిల్లాలుకూడా అతలాకుతలం అవుతున్నాయని ఆమె అన్నారు. విపత్తును ఎదుర్కొనడానికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించట్లేదన్నారు. ఫరక్కాబ్యారేజి నిర్వహణ పనులు సైతం చేపట్టలేదని దానివల్ల అందులో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతున్నదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలం అయిందని, అందువల్లనే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డివిసిదే బాధ్యత అని అన్నారు. జార్ఖండ్ బెంగాల్ సరిహద్దుల్లో మైథాన్, పంచేత్‌లవద్ద డివిసి డ్యామ్‌లు ఉండగా డివిసి ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్లనే తాజా వరదల పరిస్థితికి కారణమయిందని ఆమె ఆరోపించారు.

# హెజ్బుల్లా తదుపరి చీఫ్ హాషీం సైఫుద్దీన్



**బీరూట్, సెప్టెంబరు 29:** ఇజ్రాయిల్ నిర్వహించిన న్యూఆర్డర్ ఆపరేషన్‌తో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా, సంస్థ ఆపరేషన్స్ చీఫ్ ఇబ్రహీం అకీల్, టాప్ కమాండర్ ఫౌద్ షుక్ర్ ఇపుడు సెంట్రల్ కౌన్సిల్‌డిప్యూటీ హెడ్ నబిల్‌కౌక్‌లు ఇలా ఒకరివెంట ఒకరిని హతమార్చడంతో ఒక్కసారిగా హెజ్‌బొల్లాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ వాతావరణంలో హెజ్‌బొల్లా చీఫ్‌గా దివంగత చీఫ్ నస్రల్లాకు వరుసకు సోదరుడయ్యే హాషీం సైఫుద్దీన్ పేరు వినిపిస్తోంది. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గా ఉన్నాడు. హెజ్‌బొల్లాప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో ఆతడు సైతం మరణించినట్లు వార్తలు వచ్చాయి. కానీ అదేమీ లేదని ఇతర వార్తాసంస్థలు తర్వాతప్రకటించాయి. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గానే కాక సంస్థ జీహాద్ కౌన్సిల్‌లో కీలక సభ్యుడు. 2017లోనే అమెరికా ఆతడిని ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలో ప్రకటించింది. హెజ్‌బొల్లాకు కొమ్ముకాసే ఇరాన్‌తో ఆతడికి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. 2020లో అమెరికా మట్టుపెట్టిన ఇరాన్ సైనిక జనరల్ ఖాసిం సులేమాని కూతురు జైనబ్‌కు హాషీం మామ అవుతాడు. నస్రల్లా మాదిరిగానే ఇతడు కూడా మతాధికారి. తలపాగతో అచ్చం నస్రల్లాను తలపించేవిధంగా కనిపిస్తాడు. 1964లో దక్షిణ లెబనాన్‌లో పుట్టాడు. 1990ల్లో ఇరాన్‌లో ఉన్నత చదువులు చదువుతుండగానే హెజ్‌బొల్లా ఆతన్ని వెనక్కు పిలిపించింది. తర్వాత ఏడాదికే నస్రల్లా హెచ్‌బొల్లాకు చీఫ్ అయ్యాడు. రెండేళ్లకే హాషీం సంస్థ కార్యనిర్వాహక మండలి సారధి అయ్యాడు. అప్పటినుంచే దివంగత నస్రల్లా వారసునిగా గుర్తింపు పొందుతూ వస్తున్నాడు. విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవహారాలు తదితరాలు చూసుకుంటున్నాడు. మారినపరిస్థితుల్లో హెజ్‌బొల్లాకు సారథి కావాలంటే సంస్థ ఇతర అగ్రనేతలతో పాటు ఇరాన్ మద్దతునూ హాషీం కూడగట్టుకోవాల్సి ఉంటుందని హెజ్‌బొల్లాకేడర్ భావిస్తోంది. ఇప్పటివరకూ నస్రల్లా హెజ్‌బొల్లాను తిరుగులేని సాయుధశక్తిగా నడిపించాడు. ఇపుడున్న కష్టకాలంలో హెజ్‌బొల్లాకు హాషీం వంటి నాయకులే ఉండాలన్న వాదన బలంగా వినిపిస్తోంది.

# నేపాల్ వరదల్లో పెరిగిన మృతుల సంఖ్య

## హిమాలయ దేశంలో 112 మంది మృతి



**ఖాట్మండు, సెప్టెంబరు 29:** నేపాల్ దేశాన్ని భారీ వర్షాలు వరదలు సతమతం చేస్తున్నాయి. గడచిన మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో వరదలు వెల్లువెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండుతోపాటు ఎనిమిది జిల్లాల్లో భారీ సంఖ్యలో చనిపోయారు. ఆదివారం ఉదయానికి నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 112 కు చేరుకుంది. మరో 68 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియ రాలేదు. మృతుల్లో కావ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందినవారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందినవారు 20 మంది దాడింగ్‌కు చెందినవారు 15 మంది, ఖాట్మండుకు చెందినవారు 12 మంది మక్వాన్‌పూర్‌కు చెందినవారు ఏడుగురు, సింధ్‌పాల్‌చౌక్‌కు చెందినవారు నలుగురు, డోలఖ్‌కు చెందినవారు ముగ్గురు, పంచ్‌తర్ భక్తపూర్ జిల్లాలకు చెందినవారు ఐదుగురు చొప్పున ఉన్నారు. వరదనీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేకప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకుపోయాయి. దాదాపు 1244 ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దేశంలోని 44 జిల్లాల్లో వరదలు భీభత్సం సృష్టించాయని నేపాల్ మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులనుపూర్తిగా మూసివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలుచేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. సుమారు మూడువేలమంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకూ వెయ్యిమందికిపైగా బాధితులను సురక్షితప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.


# బస్సు, ట్రక్ ఢీ: ఆరుగురు మృతి, 24 మందికి గాయాలు



**భోపాల్, సెప్టెంబరు 29:** మధ్యప్రదేశ్‌లోని మైహార్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు రోడ్డుపక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి కూడా ఉంది. ప్రయాగరాజ్‌నుంచి నాగ్‌పూర్ వెళుతుండగా ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 45మంది ప్రయాణీకులున్నారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగాధ్వంసం అయింది. జెసిబి, గ్యాస్ కట్టర్ సాయంతో బస్సు డోర్ కట్‌చేసి ప్రయాణీకులను బయటకు తీసుకు వచ్చారు. ప్రయాణీకుల్లో కొందరు కిటికీలోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. గాయపడినవారిని సమీప ఆసుప్రతులకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# మనతో మంచిగా ఉంటే పాక్‌కు ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చే వాళ్లం

## జమ్ముకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** పొరుగుదేశం పాకిస్థాన్ భారత్‌తో సత్సంబంధాలుకొనసాగించి ఉంటే ఐఎంఎఫ్‌కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజి ఇచ్చేవాళ్లమని కేంద్రమమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించిన రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ పాక్‌తీరుపై ధ్వజమెత్తారు. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న దేశంగా ఉంటే ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చేవారమని అన్నారు. 370వ అధికరణం రద్దుపై అక్కసుతో జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తోందని ఇక్కడ ప్రజాస్వామ్యం వేళ్లూనుకోవడం ఆదేశానికి ఇష్టంలేదన్నారు. 2014-15లోనే జమ్ముకాశ్మీర్‌కు ప్రధాని మోడీప్రత్యేక ప్యాకేజి ఇచ్చారని, ఆప్యాకేజి ఇపుడు 90 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు. ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్ కోరిన బెయిల్ ఔట్ ప్యాకేజికంటే మాప్యాకేజి ఎంతో పెద్దదని ఒకవేళ ఆదేశం స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించి ఉంటే ఐఎంఎఫ్‌కంటే ఎక్కువే సాయం చేసేవారమని గురేజ్ ఎన్నికల సభలో రాజ్‌నాథ్ ప్రకటించారు. పొరుగుదేశం చాలాకాలంగా ఆర్థికసాయం దుర్వినియోగంచేస్తోందని, తనభూభాగంపై ఉగ్రకార్యకలాపాల నిర్వహణకు ఇతరదేశాలనుంచి సొమ్ములు అడుగుతోందని ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ ఇపుడు దాని మిత్రదేశాలు కూడా వదిలేసాయని, అంతర్జాతీయ వేదికలపై ఒంటరిగా మారిందన్నారు. పాక్‌కు మద్దతుగా నిలిచే తుర్కియే ఇటీవల యుఎన్‌జిఎలో కాశ్మీర్‌గురించి ప్రస్తావించలేదని గుర్తుచేసారు. భారత్‌పై ఎవరైనా దాడికి పాల్పడితే వాళ్లభూభాగంపైనే గుణపాఠం చెపుతామన్నారు. ఇదిలా ఉండగా తీవ్ర ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్న పాకిస్థాన్ సాయంకోసం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలను ప్రాధేయ పడుతున్న సంగతి తెలిసిందే.

# సిరియాలో అమెరికా దాడులు

## 37 మంది ఉగ్రవాదులు హతం



**డమాస్కస్, సెప్టెంబరు 29:** పశ్చిమాసియాలో పెరిగిపోయిన ఉద్రిక్తపరిస్థితులకు తోడు ఇపుడు అమెరికా బలగాలు సిరియాలో కూడా వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడులుతో ఈ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అమెరికా చేసిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. వారంతా కూడా ఇస్లామిక్ స్టేట్‌గ్రూప్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు తెలిపింది. అల్‌ఖైదా అనుబంధ హుర్రాస్ ఆల్‌దీన్‌గ్రూప్‌నకు చెందినొక సీనియర్ ఉగ్రనేతతోపాటు మరో ఎనిమిది మంది లక్ష్యంగాచేసుకుని వాయవ్య సిరియాపై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్‌కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు మధ్యసిరియాలోని ఐసిసి శిక్షణ స్థావరంపై పెద్ద ఎత్తున వైమానిక దాడి నిర్వహించి 28మంది ఉగ్రవాదులను అంత మొందించినట్లు చెప్పింది. తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు క్షీణించాయని అమెరికా తెలిపింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా గతంలో స్థానికంగా పెద్ద ఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్‌గ్రూప్‌మళ్లీ పంజా విసరకుండా అడ్డుకునేందుకుగాను సిరియాకు అమెరికా ప్రస్తుతం సుమారు 900 మంది భద్రతా సిబ్బందిని పంపించింది.



# ప్రశాంత్‌కిశోర్ కొత్తరాజకీయ పార్టీ 'జన్‌సురాజ్'

**పాట్నా,సెప్టెంబరు 29:** జన్‌సురాజ్ నేత ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీపేరు నాయకత్వం తదితర వివరాలను అక్టోబరు రెండో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబరు రెండున జన్‌సురాజ్‌పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్లు పూర్తి కానున్న సందర్భంగా పాట్నాలో ఆయన ఆదివారం మాట్లాడారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలుచేపట్టేందుకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపార్టీకి తాను నాయకుడిని కాదని అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్‌కిశోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్‌సురాజ్ జర్నీ మొదలవుతోందని తానుప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశ్యాలతో జన్‌సురాజ్ యాత్ర చేపట్టానని, ప్రజలతో చర్చించానని అన్నారు. రెండున్నరేళ్లపాటు సాగినప్రయాణం అక్టోబరు రెండోతేదీ కీలకమైలురాయికి చేరుకుంటున్నదన్నారు. ఇప్పటివరకూ సాగించిన ప్రయత్నాలతో జన్‌సురాజ్ అక్టోబరు రెండున కొత్త రాజకీయపార్టీగా అవతరిస్తుందన్నారు. రాష్ట్రప్రజలు వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం మొదటిదని ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేసామని, తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండవ లక్ష్యం అన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడోలక్ష్యమన్నారు. విద్య, వ్యవసాయం ఉద్యోగితపై దృష్టిపెట్టి 8500 పంచాయతీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం తమ ఉద్దేశ్యమని చెప్పారు.

# ఎన్నికల సభలో సొమ్మసిల్లి పడబోయిన ఖర్గే

## ఆస్పత్రికి తరలింపు



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అస్వస్థతకు లోనయ్యారు. కళ్లతిరిగి కిందపడపోబోయారు. ఖర్గేపరిస్థితిని గమనించిన కాంగ్రెస్‌నేతలు వెంటనే ఆయన్ను పట్టుకుని ఆస్పత్రికి తరలించారు. ఈ విడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆదివారంనిర్వహించిన ఎన్నికల ప్రచాసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకూడా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేసారు. కేంద్ర ప్రభుత్వం బిజెపిపై నిప్పులుకురిపించే విమర్శలుచేసారు. ఈ వ్యక్తులు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదని, సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతనే ఎన్నికలకు సిద్ధం అయ్యారని వారికి ఎన్నికలు అవసరం లేదని, లెఫ్టినెంట్ గవర్నర్లతో రిమోట కంట్రోల్‌తో ప్రభుత్వం నడిపేద్దామనుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదన్నారు. పదేళ్లలో మీశ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరెందుకు విశ్వసిస్తారని బిజెపినేత మీముందుకు వస్తే ముందు మీశ్రేయస్సు మాటేమిటని అడగాలని ఆయన కోరారు. మాట్లాడుతూనే ఖర్గే కళ్లుతిరిగి కిందపడిపోతుంటే కాంగ్రెస్‌నేతలు ఆయన్ను పట్టుకున్నారు. అయినా కూడా ఖర్గే ప్రసంగించారు. నాకు 83 ఏళ్లు నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారంనుంచి తొలగించేంత వరకూ నేను బతికే ఉంటానని అన్నారు. అనంతరం ఖర్గేను కాంగ్రెస్ నాయకులు ఆయన సీటువద్దకు తోడ్కొని వెళ్లారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను తీసుకువస్తామని, అందుకోసం పోరాడుతూనే ఉంటామని ఖర్గే ప్రకటించారు. చివరి విడతగా అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్ కోసం జమ్ముకాశ్మీర్‌లో రాజకీయ పార్టీలు పోటీపడుతూ ప్రచారం చేస్తున్నాయి.

# తమిళనాట సన్‌రైజ్, డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 29:** తమిళనాట డిఎంకె రాజకీయాల్లో పుత్రోత్సాహం ఊపందుకుంది. డిఎంకె గుర్తు ఉదయించే సూర్యుడి తరహాలోనే వారసుడిని డిఎంకె అధినేత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. తమిళనాడు యువజన క్రీడలశాఖ మంత్రి ఉదయనిధిస్టాలిన్ ఆదివారం ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. మంత్రవర్గ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసారు. మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీలో గడిపి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కూడా మంత్రిగా ప్రమాణంచేయడం గమనార్హం. గోవి చెళియన్,ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. సెంథిల్‌కు విద్యుత్ ఎక్సైజ్‌శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు రాజేంద్రన్‌కు పర్యాటక శాఖలను కేటాయించారు. పునర్‌వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు అప్పగించడంతోప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లేముందు మాట్లాడిన ఉదయనిధి ఉపముఖ్యమంత్రి అనేది తనకు పదవికాదని, ఒక పెద్ద బాధ్యత అని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీసిఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. కాగా గతకొంతకాలంగా ఉదయనిధికి డిప్యూటి సిఎం బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే సీఎం స్టాలిన్ వీటికి చెక్‌పెడుతూ కాలక్రమంలో పార్టీ నిర్ణయాలు అమలవుతాయని చెప్పుకుంటూ వచ్చారు. రాజకీయాల్లో పరిణతి సాధిస్తే ఏదైనా సాధించవచ్చని నర్మగర్భంగా మాట్లాడుతూ దాటవేస్తూ వచ్చినా చివరకు ఆదివారం డిప్యూటి సీఎంగా పదోన్నతి కల్పించడంతో ఆప్రచారం నిజం అయింది.

# పట్టణ ఓటర్లలో పోలింగ్ పట్ల పెరుగుతున్న అనాసక్తి

## సమీక్షలో సిఇసి రాజీవ్‌కుమార్



**ముంబయి, సెప్టెంబరు 29:** పట్టణ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనడానికి అనాసక్తత చూపడం ఆందోళనకరమని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గరిష్ట ఓటింగ్ జరిగేలా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. శాసనసభ కాలపరమితి ముగిసే నవంబరు 26 లోపు జరగనున్న ఎన్నికలు ఏర్పాట్లను పరిశీలించడానికి సహా ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో కలిసి మహారాష్ట్రలో పర్యటించారు. నగరానికి చుట్టుపక్కల కొలాబా, కల్యాణ్‌ప్రాంతాల్లో ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ పోలింగ్ నమోదయినట్లు తెలిపారు. అసంఘటిత రంగంలోని రోజువారి కూలీలకు పోలింగ్‌ర ఓజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుందనిఅధికారులు ప్రచారం చేయాలని సూచించారు. మూడేళ్లకు మించి ఒకే చోట, సొంతజిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులను బదిలీచేసి రెండుమూడు రోజుల్లో తమకు నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించామన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, ఇతర కానుకలు ఇవ్వడానికి హెలికాప్టర్లను ఉపయోగించకుండా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల వేళ సామాజిక మాధ్యమాల ద్వారా బోగస్ వార్తలు, డీప్‌ఫేక్ విడియోలు వ్యాపింపచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకోసం 1,00,186 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేస్తామని సిఇసి తెలిపారు. ఎన్నికల సన్నద్ధతపై రాజకీయ పార్టీలు అధికారులు సహా అందరితో సమావేశం అయి చర్చించినట్లు వెల్లడించారు. అభ్యర్థులకు నేర చరిత్ర ఉంటే రాజకీయ పార్టీలు ఆ విషయాన్ని ఓటర్లకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యం కుటుంబాలకు బలం




పింక్ పవర్ రన్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## పింక్ పవర్ రన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

### విజేతలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి మూలం మహిళలని, వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే కుటుంబాలు బలంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా మారుస్తారని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అని తెలిపారు. బ్రెస్ట్ కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెయిల్ ఫౌండేషన్ సహకారంతో సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలిలో పింక్ పవర్ రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన ఈ రన్‌లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన మహిళలు, ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తెల్లవారు జామున నిర్వహించిన ఈ రన్‌ను 10, 5, 3 కిలోమీటర్ల కేటగిరీల్లో ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమైన 10 కిలోమీటర్ల రన్ ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా ఐఎస్‌బి, టిఎన్‌జిఓ కాలనీ వరకు కొనసాగి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది. 5 కిలోమీటర్ల రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా ఐఎస్‌బి వరకు.. అక్కడి నుంచి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి వచ్చారు. 3 కిలోమీటర్ల రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా పుల్లెల గోపీచంద్ స్టేడియం నుంచి తిరిగి గచ్చిబౌలి స్టేడియం వరకు సాగింది. పింక్ పవర్ రన్ సందర్భంగా వలంటీర్లు పక్షి ఆకారంలో అతిపెద్ద మానవ హారంగా ఏర్పడి అబ్బురపరిచారు. ఈ రన్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై జెండాఊపి ప్రారంభించగా, రన్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు సాధికారతతోపాటు ఆరోగ్యకర భవిష్యత్తును అందిస్తామ న్నారు. మహిళలు అనారోగ్యానికి గురికాకుండా, బ్రెస్ట్ కేన్సర్ బారిన పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్య సంరక్షణపై ద ృష్టి సారించాలని, ప్రతిరోజు వ్యాయామానికి తగిన సమయం కేటాయించాలని సూచించారు.

వ్యాధిని ముందుగానే నిర్ధారిస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు. పింక్ పవర్ రన్ నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలు బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. 2022 గ్లోబల్ బ్రెస్ట్ కేన్సర్ ఇండెక్స్‌లో భారత్ 3వ స్థానంలో ఉందని, వీటి మరణాల ఈ ఇండెక్స్‌లో భారత్ మొదటిస్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా రన్‌లో పాల్గొన్న వారికి న్యూట్రీషియన్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శాట్స్ చైర్మన్ శివ సేనారెడ్డి, మెయిల్ ఫౌండేషన్, సుధారెడ్డి ఫౌండేషన్ సభ్యులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి కన్నుమూత

### సిఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, పలు పార్టీల నేతల నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రాష్ట్రనీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. పురుషోత్తమ్‌రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడవడంతో సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటి పాములలో విశాదం నెలకొంది. పురుషోత్తం రెడ్డి భౌతికకాయానికి నివాళ్ళు అర్పించేందుకు పలువరు గ్రామస్తులు హైదరాబాద్ తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం మహాప్రస్తానంలో పురుషోత్తమ్‌రెడ్డి అంత్యక్రియలు ముగిసాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయంత్రం మహాప్రస్థానానికి వెళ్లి పురుషోత్తమరెడ్డి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళ్ళు అర్పించారు. మంత్రి ఉత్తమ్‌ను,ఆయన భార్య కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు ఉదయం పురుషోత్తమ్‌రెడ్డి మరణించినట్లు సమాచారం రావడంతో తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. పురుషోత్తంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తోపాటు పలువురు ఉత్తమ్ నివాసానికి వెళ్లి నివాళులె అర్పించారు. ఉత్తమ్ కుటుంబ సభ్యులకు మహేష్‌కుమార్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ ఉత్తమ్ కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. టిపిసిసి క్యాంపెన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ సంతాపం వ్యక్తం చేస్తూ ఈ విషాదకరమైన సందర్భంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తంచేశారు. మంత్రి సీతక్క ఉత్తమ్ నివాసానికి వెళ్లి పురుషోత్తమ్‌రెడ్డికి నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బిజెపి నాయకుడు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పురుషోత్తం పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళ్ళు అర్పించారు. ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి పురోషోత్తంరెడ్డితో ఉన్న అనుబంధం గుర్తు చేసుకున్నారు. మా చిన్నాన్న, పురోషత్తమ్‌రెడ్డి కలిసి ఏవీ కాలేజిలో చదువుకున్నారని, పురోషత్తమ్‌రెడ్డి వారి ఇల్లు,మా అమ్మమ్మ ఇల్లు పక్కపక్కనే ఉండేవని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పురుషోత్తమ్‌రెడ్డి మహోన్నతమైన వ్యక్తి అని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఎంతో క్రమశిక్షణగా పెంచి ఆర్మీ ఆఫీసర్‌గా ప్రజానాయకుడిగా తీర్చిదిద్దారని అన్నారు. ఎంపి మల్లురవి సానుభూతిని వ్యక్తంచేశారు. పురుషోత్తమ్‌రెడ్డి మృతి సమాచారం తెలియడంతో కొండాపూర్‌లోని ఉత్తమ్ నివాసంకు బిఆర్‌ఎస్ నాయకులు కౌశిక్‌రెడ్డి, తల సాని శ్రీనివాస్ యాదవ్ వెళ్ళి నివాళులు అర్పించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## రూ.24 కోట్ల సిఎమ్మార్ ధాన్యం మాయం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సిఎమ్మార్ బియ్యంలో అక్రమాలు జరుగుతున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ నిమిత్తం రైస్ మిల్లులకు అప్పగించగా, వాటిని పలు చోట్ల పక్కదారి పట్టిస్తుండటంతో ప్రభుత్వం వాటిపై దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలోని పలు రైస్ మిల్లులపై అధికారులు దాడులు చేయడంతో 24 కోట్ల 55 లక్షల 33 వేల రూపాయల సిఎమ్మార్ ధాన్యంను మాయం చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ధాన్యం మాయం చేసిన మిల్లులపై అధికారులు ఫిర్యాదు చేశారు. ఖరీఫ్, రబీ మార్కెటింగ్ సీజన్లకు సంబంధించి జిల్లాలోని పలు మిల్లులకు ధాన్యం కేటాయించగా, బియ్యంను అప్పచెప్పని మిల్లులను తనిఖీ చేయడంతో వీటి వ్యవహారం బట్టబయలైంది. రైస్ మిల్లులకు సరఫరా చేసిన ధాన్యం ఉండాల్సిన నిల్వలు లేకపోవడంతో వాటిని అమ్ముకున్నట్లు అధికారులు గుర్తించారు. వాటిపై రెవెన్యూ రికవరీ యాక్టు కింద చర్యలు తీసుకోవడంతోపాటు, క్రిమినల్ కేసులు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

## వచ్చే యేడాది హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహిస్తాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** వచ్చే ఏడాది జనవరిలో హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఇందుకోసం అంతర్జాతీయ ప్రమాణాలతో గోల్ఫ్ కోర్స్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఆదివారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ తెలంగాణ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విజేతగా నిలిచిన శంకర్‌దాస్‌కు ట్రోఫీ రూ.15 లక్షల ప్రైజ్ మనీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌ను ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ టోర్నమెంట్‌గా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందులో అంతర్జాతీయ గోల్ఫర్స్ పాల్గొంటారని చెప్పారు. ఏషియన్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ సర్క్యూట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి గోల్ఫ్ సీఈవో మనవి జైనీ, హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ప్రసిడెంట్ బీవీకే రాజు, డీఎస్‌ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్ అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు లక్ష్మయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సిఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్‌కు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి తక్షణమే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద అరెస్టు చేయాలని, ఎస్ఐ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన భార్య, న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఐ భార్య కృష్ణవేణి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు బండారు లక్ష్మయ్య, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ తదితరులు మాట్లాడుతూ సిఐ వేధింపులు భరించలేక వేధింపులు శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారని, సిఐ వేధింపుల గురించి జడ్జి ఎదుట శ్రీరాముల శ్రీనివాస్ చెప్పడం జరిగిందన్నారు. శ్రీరాముల శ్రీనివాస్ చనిపోయి మూడు నెలలు కావస్తున్నదని, పోలీసులు వారిని అరెస్టు చేయకుండా హైకోర్టు నుంచి ముందుస్తు బెయిల్ వచ్చేవరకు కాలయాపన చేశారని, ఇప్పుడు విచారణ ప్రారంభించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, శ్రీరా ముల భార్యకు గ్రూప్-1 ఉద్యోగం కల్పించాలని, పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వమే వహించాలని, నష్టపరిహారం ఒక కోటి రూపాయలు చెల్లించాలని, ఆయన కుటుంబానికి, సాక్షులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీరాముల సోదరి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జన్యుమార్పిడితో విత్తన సాధికారత కోల్పోనున్న రైతాంగం

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** జన్యుమార్పిడి విత్తనాలతో రైతులు విత్తనసాధికారత కోల్పోయి విత్తుకోసం కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడే దుస్థితి నెలకొంటుందని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఆ సంస్థచైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డ అధ్యక్షతన జన్యుమార్పిడి పంటలపై దక్షిణాది రాష్ట్రాలరైతు సంఘాల నాయకులరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ జన్యుమార్పిడి విత్తనాలతో పండిన పంటలు ప్రజల ఆరోగ్యంకు చేటుతెస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. పర్యావరణంపై జన్యుమార్పిడి విత్తనాలు తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం జన్యుమార్పిడి విత్తనాలను పంటలసాగుకు వినియోగించాలనే ఆలోచన నుంచి వెనక్కి పోవాలని ఆయన కోరారు. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రైతు సంఘాల నాయకులు హాజరయ్యారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ నాయకులు కోదండరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, రైతు స్వరాజ వేదిక ప్రతినిధులు కవిత, కె.రవి, తమిళనాడు రైతాంగం ప్రతినిధులు పిఎన్‌పాండ్యన్, సందర విమలనందన్, భారతీయ కిసాన్ సంఘం ప్రతినిధులుశ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 1.38 లక్షల కేసుల పరిష్కారం

### సైబర్ బాధితులకు రూ.27.2 కోట్లు అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** ఈ నెల 28వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్రంలో లక్షా 38 వేల 427 కేసు లు పరిష్కారం అయ్యాయి. ఇదే సమయంలో సైబర్ నేరాలకు సంబంధించి 5355 మంది బాధితులకు 27 కోట్ల 20 లక్షల రూపాయల నగదును చెల్లించారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం నాడు మీడియాకు వెల్లడించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్ కోసం ఈ నెల 10వ తేదీ నుంచి కసరత్తులు మొదలుపెట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పరిష్కారం అయ్యేందుకు వీలున్న లక్షా 38 వేల 427 కేసులను గుర్తించి వాటిని రె ండు పక్షాల మధ్య అంగీకారంతో శనివారం నాడు ఆయా ప్రాంతాల కోర్టుల్లో ఓ కొలిక్కి తెచ్చినట్లు ఆమె తెలిపారు. మొత్తం కేసుల్లో 23 వేల 252 కాంపౌండింగ్ వి భాగానికి చెందినవి కాగా 4186 కేసులు విపత్తులకు సంబంధించినవి. 57 వేల 475 కేసులు ఈ పెట్టి కేసులు కాగా 53 వేల 515 మోటార్ వాహన చట్టం కింద నమోదైనవి. మొత్తం కేసుల్లో నిజామాబాద్ జిల్లాలో 19,053, హైదరాబాద్‌లో 12,247, సూర్యాపేట్‌లో 11,178, సైబరాబాద్‌లో 10,935, రాచకొండలో 9,823 వున్నాయి. ఇక సైబర్ నేరాల వరకు వస్తే ఈ లోక్ అదాలత్‌లో భాగంగా 5355 మంది బాధితులకు 27.20 కోట్ల రూపాయలను అందజేశారు. గత జూన్ నెలలో జ రిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 4800 మంది బాధితులకు 21.60 కోట్ల రూపాయలను అందించగా ఈసారి ఇది 27.20 కోట్లకు పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ల బారినపడ్డ 11,868 మంది బాధితులకు 114.70 కోట్ల రూపాయలను నేరగాళ్ల ఖాతాల నుంచి జప్తు చేసి తిరిగి ఇప్పించారు. సైబర్ నేరాల బాధితులకు ఎక్కువగా డబ్బులు ఇప్పించిన పోలీసు విభాగాల్లో సైబరాబాద్ 1860 మంది బాధితులకు 13.73 కోట్ల రూపాయలు, రాచకొండలో మూడు కోట్ల లక్ష రూపాయలు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో 93 మంది బాధితులకు 2.50 కోట్ల రూపాయలు, సంగారెడ్డిలో 140 మంది బాధితులకు 1.91 కోట్ల రూ పాయలు, కరీంనగర్‌లో 176 మంది బాధితులకు 84.21 లక్షల రూపాయలు వున్నాయి. కాగా జాతీయ లోక్‌అదాలత్ విజయ వంతం అయినందుకు డిజిపి జితేంద ర్ రాష్ట్ర నేర గణాంకాల విభాగంతో పాటు ఆయా జిల్లా పోలీసు విభాగాలను అభినందించారు.

## హైడ్రా కారణంగా మూడు ప్రాణాలు పోయాయి



హైదర్షాకోట్‌లో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

### పేదలకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలం రక్షణ కవచంగా ఉంటాం

### రాహూల్‌గాంధీ.. తెలంగాణలో జరుగుతున్న బుల్డోజర్ పాలన ఆపండి

### కొడంగల్ కుంటలో కట్టుకున్న సిఎం ఇళ్లు ముందు కూల్చాలి

### సిఎంకు, ఆయన తమ్ముడికి ఓ రూలు.. పేదలకు మరో రూలా?: హరీశ్‌రావు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** పేదలంతా ధైర్యంగా ఉండండి... భయ పడకండి.. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలమంతా మీకు రక్షణ కవచంగా ఉంటాం... బుల్డోజర్ సర్కార్‌ను అడ్డుకుంటాం... అని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లో ఇళ్లు కోల్పోతున్న బాధితులను బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బృందం పరామర్శించింది. వారి ఇళ్లకు వేసిన మార్కింగ్‌ను పరిశీలించారు.

మీడియా ముందే బాధితులతో మాట్లాడించారు. బాధితులు ప్రశాంత్, సరిత, ఆశీష్, చిరంజీవి, ఆశం తదితరులు మాట్లాడుతూ హుడా లేవుట్‌లో ప్లాట్లు కొని, బ్యాంకుల నుంచి లోన్లు తీసుకొని 20.ఏళ్లకిందనే ఇళ్లు కట్టుకున్నామని, నెలకు రూ.30వేల వరకు ఇఎంఐలు చెల్లిస్తున్నామని, సడన్‌గా ఇప్పుడు అధికారులు వచ్చి మీ ఇళ్లు మూసీ బఫర్ జోన్‌లో ఉన్నాయని, కూలుస్తామని మార్కింగ్ వేసి మాకు నిద్రలేకుండా చేస్తున్నారని కన్నీళ్ల పర్యంత మయ్యా రు. నా భర్త ఆర్మీ జవాన్ గా దేశంను రక్షిస్తున్నా డని, కానీ మా ఇంటిని కాపాడుకోలేక మేము బాధపడుతున్నామని జవాన్ భార్య కన్నీరు కార్చింది. బాధితుల మాటలు విన్న తరువాత హరీశ్‌రావు మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ మీకు అండగా ఉండాలని మమ్ములను మీ దగ్గరకు పంపించారని, కాంగ్రెస్ సర్కారు పంపించే బుల్డోజర్లు ముందు మాపై ఎక్కినాకనే మీ ఇళ్ల వద్దకు వస్తాయన్నారు. అర్ధరాత్రి పిలిచినా 15నిమిషాలలో మీ వద్దకు వస్తామని, బాధితులకు కాలనీల్లోని ఇతర ప్రజలంతా అండగా ఉండాలన్నారు.

హైడ్రా వలన ఇప్పటికే ముగ్గురు చనిపోయారని, మరొక్క ప్రాణం కూడా పోవడానికి వీలు లేదని, మా బిఆర్‌ఎస్ భవన్‌లో లీగల్‌సెల్ ప్రతినిధులు అన్ని వేళలా అందుబాటులో ఉన్నారని, ఎవరైనా వారిని సంప్రదించి మీ బాధలు చెప్పుకోవచ్చున్నారు. బీదలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, న్యాయపరంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. రాహూల్‌గాంధీ నోరు తెరిస్తే బుల్డోజర్ పాలన నడుస్తుందని పదేపదే విమర్శిస్తుంటాడని, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ సర్కారు కూడా అదే బుల్డోజర్ పాలన చేస్తుంటే ఎందుకు ఆపడం లేదని హరీష్‌రావ్ ప్రశ్నించారు. అనంతరం మాజీ మంత్రులు సబితారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలం బీదల గొంతుకగా మారుతామని, సీఎం రోమ్ చక్రవర్తిలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

మీరు ధైర్యంగా ఉండండి, మీకు మేము అండగా ఉంటాము, ఇక నుంచి ఒక్క ఇంటిని కూడా కూల్చకుండా పోరాడుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు మహ్మద్‌అలీ, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామీగౌడ్, నాయకులు కార్తిక్‌రెడ్డి, నాగరాజు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, పాండు, వెంకటేష్, సీతారాం, రూపారెడ్డి, ఆరిఫ్‌లతోపాటు వందలాది మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు, బాధిత ప్రజలు పాల్గొన్నారు.

## మూసీ బాధితులకు న్యాయం చేస్తాం

### తెలంగాణకు హైదారాబాద్ గుండెకాయ వంటిది: మంత్రి పొన్నం ప్రభాకర్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** హైదారాబాద్‌లోని మూసి పరివాహక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది...పర్యావరణాన్ని రక్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపడితే ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రాకు మూసి పరివాహక ప్రాంతా అభివృద్ధికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మూసి, హైడ్రా వేర్వేరన్నారు. మూసి పరివాక ప్రాంతంలో నివాసముంటున్న వారి నివాసాలను కూలగొట్టడం కానీ బలవంతంగా బయటకు పంపడం లేదన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాతనే తరలించడం జరుగుతుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో భూ నిర్వాసితులపై చేసినట్లు లాఠీ చార్జి చేయడం లేదు ప్రొక్లన్ల పెట్టడం లేదన్నారు. మూసి బాధితులకు న్యాయం చేస్తామే తప్ప అణివేసే ప్రసక్తి లేదన్నారు. ప్రజలను రెచ్చగొడుతూ వారి జీవితాలతో ఆడుకొవద్దని హెచ్చరించారు. మూసినది అభివృద్ధిపై బిఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ హరీష్‌రావు లాంటి నాయకులు రాజకీయం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదారాబాద్ తెలంగాణకు గుండె కాయలాంటిదని హైదారాబాద్ ఇమేజిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. హైడ్రాను యావత్ రాష్ట్రం స్వాగతిస్తుందన్నారు. భవిష్యత్‌లో చెరువు, కుంటలను రక్షిస్తామన్నారు.త్వరలోనే నామినేటేడ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి నామినేటేడ్ పోస్టులను కేటాయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం,పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, పూజల గోపికృష్ణ, గయాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురైన వారిని రక్షించడం కోసం

# ప్రతి ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

### చినజీయర్‌స్వామి




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చినజీయర్‌స్వామి

**హైదరాబాద్ (శంషాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** గుండెపోటుతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని గుండెపోటు వచ్చిన వారికి తక్షణం అందించే సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారయణ చిన్న జీయర్‌స్వామి సూచించారు. శంషాబాద్ మండలం శంకరపురం గ్రామానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మల్‌రెడ్డి హనుమంతరెడ్డి చర్మ వైద్యాన్ని పుణులు డాక్టర్ మిథిని రెడ్డి సంయుక్తంగా శ్రీరామనగరం లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి త్రిదండి చినజీయర్‌స్వామి ప్రారంభించారు. ఈసందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మారిన పరిస్థితుల కారణంగా ప్రతిఒక్కరు ఏదో ఒక అనారోగ్యానికి గురవుతున్నారని అయితే రోగం వల్ల వచ్చే వ్యాధి కన్నా ఫలానా వ్యాధి సోకిందని తెలిస్తేనే ప్రజలు అధికంగా భయ పడుతున్నారని అన్నారు. గుండె పోటు వచ్చిన వెంటనే ప్రథమ చికిత్స చేయడం కోసం సిపిఆర్ విధానం ఎంతో ఉపయోగ పడుతుందని సూచిం చారు. గుండెపోటు వచ్చిన వెంటనే గుర్తించి వైద్యులు సూచించిన విధంగా సిపిఆర్ చేస్తే మనిషి బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సూచించారు. సిపిఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ దంపతులు మితినిరెడ్డి హనుమంతరెడ్డిలనుఅభినందించారు. విద్యార్థులు ఉద్యోగులు వైద్య సిబందికి దీనిపై అవగాహన కల్పించడం మనుషుల ప్రాణాలపట్ల వారికి ఉన్న ఆప్యాయ తను తెలియజేస్తున్నదని అన్నారు. అక్కడికి విచ్చేసిన 3000 వేల మందికి సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో త్రిదండి అహోబిల స్వామి రిటైర్ట్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్ డాక్టర్ పార్థసారథి స్థానిక మాజీ సర్పంచ్ వడ్డే సుజాత చంద్రయ్య ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయంతో డెయిరీలకు నెయ్యి, పాల కష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** తెలంగాణలోని పాల డెయిరీలకు నెయ్యి, పాల కష్టాలు ప్రారంభ మయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని సహకార రంగంలో గల పాల డెయిరీలతో పాటు, ప్రైవేటు డైరీలకు శాపంగా పరిణమించింది. లక్షలాది మంది పాడి రైతులు వీటిల్లో సభ్యులుగా ఉండి వాటికి పాలను సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం కారణంగా ఈ డెయిరీల్లో నెయ్యి అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో వీటి పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. రాష్ట్రంలో కరీం నగర్, హెరిటేజ్, దొడ్ల, శ్రీచక్ర, అమృత తదితర డెయిరీ మనుగడ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విజయ డెయిరీ నుండి నెయ్యి కొను గోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో డెయిరీల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తమవుతోంది. పండుగలు, పబ్బాలు, జాతరలు తదితర సమయాల్లో ఏటా ఆలయాలకు ఈ డెయిరీల నుండే దాదాపు 1,000 కోట్ల రూపాయల వరకూ నెయ్యి విక్రయాలు జరుగుతున్నట్లు అంచనా. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఒక్క కరీంనగర్ డెయిరీకి ప్రతీ నెలా సాధారణ సమయాల్లో సుమారు 2 కోట్ల రూపాయల విలువ చేసే నెయ్యి విక్రయాలకు బ్రేక్ పడింది. ఇక పండుగలు, జాతర, బతుకమ్మ తదితర సమయాల్లో ఏటా కరీంనగర్ డెయిరీ 30 నుండి 40 కోట్ల రూపాయల వరకూ విలువ కలిగిన నెయ్యిని విక్రయిస్తోంది. ఈ డెయిరీ పరిధిలో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, జనగామ జిల్లాలకు చెందిన పాడి రైతులు పాలను సరఫరా చేస్తూ ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఈ డెయిరీ నుండి వేములవాడ రాజరాజేశ్వరీ, భద్రాచలం రామాలయం, బాసర సరస్వతీ, కొడగట్టు ఆంజనేయ, ధర్మపురి లక్ష్మీనరసింహా, కొమురవెల్లి మల్లిఖార్జున, కాళేశ్వరం ముక్తేశ్వరుడు, వరంగల్ భద్రకాళి తదితర ఆలయాలకు ప్రతీ నెలా 30 టన్నుల నెయ్యిని సరఫరా చేస్తోంది. ఇతర ఆలయాలకు మరో 30 టన్నుల నెయ్యిని విక్రయిస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆలయాలకు విజయ డెయిరీ నుండే నెయ్యి కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వ డంతో ఇప్పుడు వీటి మనుగడ ప్రశ్నార్థకమవు తోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పాల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురు కులాలు, మోడల్ స్కూళ్లు, హాస్టళ్లు తదితర వాటికి ఇతర డెయిరీల నుండి పాల సరఫరాను నిలిపివేసి, విజయ డెయిరీ నుండే విక్రయాలు జరుతుండటంతో రాష్ట్రంలోని డెయిరీలు కొంతకాలంలో కష్టాలను ఎదుర్కొంటున్నాయి. తాజాగా నెయ్యి అమ్మకాల విష యంలో నిబంధనలు విధించడంతో ఇక వాటి మనుగడకు ముప్ప తప్పదని డెయిరీల నిర్వహకులు వాపోతున్నారు.



## మహాకుంభ్‌మేళాకు 992 ప్రత్యేక రైళ్లు

**ప్రయాగరాజ్, సెప్టెంబరు 29:** కుంభమేళాకోసం పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడిపేందుకు రైల్వేశాఖ కసరత్తులు చేస్తోంది. వచ్చే ఏడాదిజనవరిలో ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళా జరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం దేశవ్యాప్తంగా 992 ప్రత్యేకరైళ్లనునడిపించనున్నట్లు సీనియర్ రైల్వే అధికారి తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లోజరిగే కుంభమేళా అతిపెద్ద మతసమ్మేళనం. ప్రత్యేక రైళ్లను నడపడంతోపాటు వివిధ మౌలిక సదుపాయాలు ప్రయాణీకులకు సౌకర్యాల కల్పనకోసం రైల్వే మంత్రిత్వశాఖ రూ.933 కోట్లను కూడా కేటాయించింది. రైళ్ల రాకపోకలకు ప్రయాగరాజ్ డివిజన్, పరిసర ప్రాంతాల్లోప్రస్తుతం 3700 కోట్లతో రైల్వేట్రాక్‌ల డబ్లింగ్‌పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాదిజనవరి 12నుంచి ప్రారంభం అయ్యే కుంభమేళా సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులరద్దీని తట్టుకునేందుకు ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, రవ్‌నీత్‌సింగ్ బిట్టు, వి.సోమన్న సమీక్షా సమావేశాలుకూడా నిర్వహించారు. ప్రయాగరాజ్, వారణాసి, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, లక్నో వంటి రైల్వే డివిజన్‌ల మేనేజర్లు కూడా ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కాగా కుంభమేళాకు 30 నుంచి 50 కోట్లమంది భక్తులు హాజరవుతారని అంచనా. వివిధ నగరాలనుంచి ప్రయాగరాజ్‌కు 6580 సాధారణ రైళ్లతోపాటు 992 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేమంత్రిత్వశాఖ నిర్ణయించింది. 2019 కుంభమేళాకు 24 కోట్లమంది వచ్చినట్లు తేలింది. ఇపుడు రద్దీపెరిగే అవకాశం ఉందని అందువల్లప్రత్యేక రైళ్లను 42శాతం పెంచి 992వరకూ నడిపించాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## విద్యుత్ స్తంభాల ట్రాక్టర్ బోల్తా

### ఇద్దరు రైతులు మృత్యువాత

### మహబూబ్‌నగ్ జిల్లా గంగాపూర్ శివారులో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** విద్యుత్ స్తంభాలు తీసుకెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో స్తంభాలు మీదపడి ఇద్దరు రైతులు మృతిచెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ శివారులో జాతీయ రహదారిపై 167పై చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..వ్యవసాయ పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించేందుకు కావాల్సిన విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్‌పై తీసుకెళ్తుండగా ట్రాలీ బోల్తాపడి ఇద్దరు రైతులు మృతిచెందారు. జడ్చర్ల మండల పరిధిలోని చిన్నఆదిరాల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు డీడీలు చెల్లించారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభాలను తీసుకెళ్లడానికి ట్రాక్టర్ తీసుకురావాలని విద్యుత్ అధికారులు,కాంట్రాక్టర్ సూచించారు. దీంతో వారు గ్రామానికి చెందిన ట్రాక్టర్ తీసుకొని విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ట్రాక్టర్‌లో 11 స్తంభాలను ఎక్కించి గ్రామానికి బయలుదేరారు. ఈ సమయంలో ట్రాక్టర్ చిన్నఆదిరాల గ్రామానికి చెందిన రైతుల పబ్బతి జంగయ్య(60),ఎద్దుల జంగయ్య(54) ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్నారు. ఈక్రమంలో గంగాపూర్ శివారులోకి చేరుకోగానే అదుపుతప్పి ట్రాక్టర్ కిందపడగా స్తంభాలు రైతుల మీద పడడంతో పబ్బతి జంగయ్య అక్కడికక్కడ మృతిచెందాడు. తీవ్ర గాయాలపాలైన ఎద్దుల జంగయ్య దవాఖానలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అయితే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇద్దరు రైతుల మృత్యువాత పడ్డట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మహబూబ్‌నగర్ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య డిమాండ్ చేశారు.

### గురువన్నపేటలో దారుణం..

## బాలికపై అత్యాచారం

### నిందితుని ఇంటిపై బాధితుల దాడి

### ఇంటికి నిప్పు.. పోలీసుల అదుపులో నిందితుడు

**కొమురవెల్లి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేటలో రెండు రోజుల క్రితం ఐదో తరగతి చదువుతున్న(9) సంవత్సరాల మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. బాలిక పక్క ఇంట్లో నివాసముంటున్న యువకుడు బాలిక ఇంట్లో ఒంటరిగా పని చేస్తుండగా ఇంట్లోకి చొరబడి బలవంతంగా మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బాధిత తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు కోపోద్రిక్తులై ఆందోళనకు దిగడంతో ఒక్కసారి ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. అత్యాచారం చేసిన యువకుడి ఇంటిపై పెట్రోల్ పోసి తగలబెట్టే ప్రయత్నం చేశారు. యువకుడి వాహనాలను ధ్వంసం చేశారు. గ్రామస్తులకు పోలీసులు నచ్చజేప్పేనప్రయత్నం చేయగా పట్టించుకోలేదు దీంతో పోలీసులు గ్రామస్తలను చెదరగొట్టారు. ఈ మేరకు నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకొని ఫోక్స్ కేసు నమోదు చేశారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా హుస్నా బాద్ ఏసీసీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో చేర్యాల సీఐ శ్రీనివాస్, కొమురవెల్లి ఎస్ఐ రాజుగౌడ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిందితుని ఇంటికి నిప్పు అంటించిన దృశ్యం

## ఖరీదైన మద్యం ముసుగులో కల్తీ మద్యం విక్రయాలు

### ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులకు పట్టుబడిన ముఠా.. ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యం నింపి విక్రయిస్తున్న ముఠా గుట్టును తెలంగాణ ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. బహిరంగ మార్కెట్లో కేవలం రూ. 500 నుంచి 600కు లభించే చవకైన మద్యాన్ని ఖరీదైన మద్యం బాటిళ్లలో నింపి సొమ్ము చేసుకుంటున్న బంజారాహిల్స్‌లోని ఇందిరానగర్‌లో ఈవెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన సత్య భారత్ శైల అనే వ్యక్తిని అరెస్టు చేసి రెండు ఫుల్ బాటిళ్లు, 42 ఖాళీ మద్యం బాటిళ్లను, 128 మద్యం బాటిళ్ల మూతలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిళ్ల విలువ రూ.40 వేలు ఉంటుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌టిఎఫ్ టీం లీడర్ నంధ్యాల అంజిరెడ్డి తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారు చేస్తున్న వెస్ట్ బెంగాల్‌కు చెందిన మలీనా దాసును అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సత్య భరత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా, మద్యం తక్కువ ధరకు ఇస్తామని ఎవరు చెప్పినా నమ్మవద్దని వారి వద్ద కొనుగోలు చేయవద్దని ఎక్సైజ్ పోలీసులు వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కల్తీ మద్యం ముఠాను పట్టుకున్న వారిలో ఎస్‌టిఎఫ్ సిఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు రాకేష్, ప్రకాశ్, మహేశ్ ఉన్నారు. కాగా కల్తీ మద్యం ముఠాను పట్టుకున్న ఎస్టీఎఫ్ టీంను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి అభినందించారు.

# ఈశాన్య సాంస్కృతిక కళావైభవం

## రాష్ట్రపతి నిలయంలో వైభవంగా భారతీయ కళామహోత్సవం




అసోం కళాకారుల జానపద నృత్యం

**హైదరాబాద్ (అల్వాల్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఈశాన్య సాంస్కృతిక కళా వైభవం ఆవిష్కృతమైంది. భారతీయ కళా మహోత్సవాన్ని సందర్శించడానికి ఆదివారం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈశాన్య భారతావని మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు వందలు మంది కళాకారులు మహోత్సవంలో పాలు పంచుకుంటున్నారు. ఎనిమిది రోజులు పాటు జరగనున్న కళా ఉత్సవంలో ఆయా రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలుతో పాటుగా ఆచార వ్యవహారలు చూసే అవకాశం నగర ప్రజలకు ఉంది. హస్తకళలకు సంబంధించిన పెద్ద సంఖ్యలో స్టాళ్ళు ఏర్పాటు చేశారు. కలర్స్ ఆఫ్ నార్త్ ఈస్ట్ పేరిట జరిగిన జానపద నృత్య ప్రదర్శన హైలెట్‌గా నిలిచింది.

కళా మహోత్సవంలో మరో ప్రత్యేకత లైవ్ డెమెన్ష్ట్రేషన్ జోన్‌గా చెప్పవచ్చు. సిల్క్ చీరలు నేయడం, వెదురుతో బాస్కెట్‌లు తయారీని ప్రజలు ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉంది. చేనేత వస్త్రాలు, బొమ్మలు, ఇంటి సామగ్రిని ఎగ్జిబిషన్‌లో పొందు పరిచారు. 300 వందలు మంది చేతి వృత్తులదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. అస్సాంకు చెందిన ప్రపంచ ప్రసిద్ధి సిక్స్ స్ట్రింగ్ బ్యాండ్, మణిపూర్ డాక్టర్ అండ్ ద బ్యాండ్‌లు లైవ్ ప్రదర్శన కూడా తిలకించే అవకాశం కల్పించారు. అష్టలక్ష్మి రంగోలిని తిలకించడానికి ప్రజలు ఆసక్తని ప్రదర్శించారు. సాయంత్రం సమయాలులో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. జానపద నృత్యాలుతో పాటగా రాష్ట్రాల చరిత్ర దానికి అనుగుణంగా కళాకారుల ప్రదర్శనలు నగర వాసులకు కొత్తదనాన్ని పంచుతున్నాయి.

ఈశాన్యంకు చెందిన ఆహార రుచులను ఆస్వాదిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ఫుట్ స్టాల్స్ కొలువుతీరి ఉన్నాయి. ఆదివారం పెద్ద సంఖ్యలో పిల్లలు పెద్దలు భారతీయ కళా మహోత్సవానికి తరలి వచ్చారు. మహోత్సవాన్ని తిలకించేందుకు నగరంలోని పలు ప్రాంతాలు నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. సికింద్రాబాద్ యాత్రి నివాస్, చార్మినార్, హైటెక్ సిటీ, ట్యాంక్ బండ్ ప్రాంతాలు నుంచి బొల్లారం రాష్ట్రపతి నిలయం వరకు ప్రత్యేక బస్సులు రాక పోకలు సాగిస్తున్నాయి.

ఈ నెల 28న ప్రారంభమైన కళా మహోత్సవం అక్టోబరు 8వ తేదీ వరకు సాగుతుంది. ఉదయం 10 గంటలు నుంచి రాత్రి 9 గంటలు వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆద్వర్యంలో ఉత్సవం జరుగుతోంది.

## మహారాష్ట్రలో రూ.11,200 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన పిఎం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మహారాష్ట్రలోని పూణె ప్రాంత అభివృద్ధికోసం ప్రధానిమోడీ రూ.11,200 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు. వర్చువల్ విధానంలో ఈ ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ అనంతరం మాట్లాడుతూ వాతావరణం అనుకూలించకపోవడం వల్లనే పూణెకు రాలేకపోయామని, అందువల్లనే ఇపుడు మన టెక్నాలజీ సాయంతో వర్చువల్‌గా ప్రారంభం చేయాల్సి వస్తోందని చెప్పారు.

ఈ ప్రాజెక్టులతో మహారాష్ట్రలో అభివృద్ధిపరంగా కొత్త అధ్యాయానికి నాందిపలికి నట్లయిందన్నారు. పూణెలోని జిల్లాకోర్టు నుంచి స్వరగేట్‌వరకూ అలాగే స్వరగేట్ నుంచి కాట్రాజ్ ఎక్స్‌టెన్షన్‌లకు భూమిపూజ చేసామని క్రాంతిజ్యోతి సావిత్రిభాయ్‌పూలే పేరిట మొట్టమొదటి బాలికల పాఠశాలకు కూడా శంకుస్థాపనచేసామని చెప్పారు. భిదేవాడలో ఈ స్కూలు నిరానమణం జరుగుతుందని, ఈ ప్రాజెక్టులతో పూణెలో ప్రజల జీవనశైలి మరింత సులభతరం అవుతుందని అన్నారు. అలాగే భగవాన్ విఠల్ భక్తులకు కూడా ఈ మెట్రోప్రాజెక్టులతో కనెక్టివిటీ ఎరుగుతుంది. సోలాపూర్ ఎయిర్‌పోర్టు ప్రారంభం అయితే నగరానికి కనెక్టివిటీ మరింతపెరుగుతుందని మోడీ చెప్పారు. సోలాపూర్ ఎయిర్‌పోర్టుప్రారంభం అయితే పర్యాటకరంగం, పారిశ్రామికరంగం వృద్ధిలోకి వస్తాయని, వాణిజ్య రంగం మరింత విస్తరిస్తుందనిఅన్నారు.

పట్టణాభివృద్ధిలో ఇకపై పూణె మార్గదర్శకంగా నిలుస్తుందని రోజురోజుకు పట్టణాల్లో జనాభా పెరుగుతున్నదని, అందుకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని మోడీ ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రస్తుత మహారాష్ట్ర ప్రభుత్వం పూణె పబ్లిక్‌ట్రాన్స్‌పోర్టును మరింత పెంచుతున్నదని, దీనివల్ల నగరానికి కనెక్టివిటీ కూడా పెరుగుతుందని చెప్పారు. 2008లోనే పూణె మెట్రోపై చర్చలుజరిగాయని, కానీ 2016లో శంకుస్థాపనచేసామన్నారు. ప్రభుత్వ సత్వరనిర్ణయాలవల్లనే ఇపుడు పూణె మెట్రో విస్తరణ వేగం అందుకున్నదన్నారు. ప్రస్తుతం జిల్లాకోర్టునుంచి స్వర్‌గేట్‌వరకూ ప్రారంభించామని, మరోపక్క స్వర్‌గేట్‌నుంచి కట్రాజ్‌లైన్ వేగంగాపనులు పూర్తవుతున్నాయన్నారు.

## కల్తీనెయ్యి ఘటనపై 'సిట్' లోతుగా విచారణ!

### మూలాలు కదిలిస్తున్న దర్యాప్తు బృందం

### నోటీసులు జారీ దిశగా కార్యాచరణ



**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులకు ఎంతో విశ్వాసమున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియో గించారనే సంచలనంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 9మంది సభ్యులు మూడు బృందాలుగా ఏర్పాటయ్యారు. ఇందులో ఐజి అధికారి చీఫ్‌గా వ్యవహరిస్తుండగా డిఐజి,ఎస్పీ నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు బృందాలుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు.

రెండవరోజు ఆదివారం ఉదయంనుండి సాయంత్రం వరకు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనం, పోలీసు అతిథిగృహంలో రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ, ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంత కాలం సరఫరాచేశారు అనేవివరాలు రాబట్టారు. ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయ దానికి టెం డర్లలో పాల్గొన్న సంస్థలు, సరఫరా చేసిన సంస్థలు ఉన్నవారి సమాచారంతో సిట్ విచారణకు కార్యా చరణ రూపొందించుకుంటంది. ఈ మేరకు టిటిడి నుంచి సేకరించిన వివరాలతో సంబంధిత నెయ్యిసరఫరా చేసిన సంస్థల ప్రతినిధులతో బాటు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీచేసేందుకు సిద్దమవుతున్నారు. ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. తమిళనాడు లోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో ఆదివారం సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, సభ్యులు డిఐజి గోపీనాథజెట్టీ బృందంతో వివరాలు రాబట్టారు. దీనిపై టిటిడి ఇఒ శ్యామలరావును కలసిన సిట్ అధికారులు కల్తీనెయ్యి ఎప్పుడు వెలుగులోకి వచ్చింది, ఎంతకాలంగా వాడారనే ప్రాథమిక సమాచారం సేకరించారు. టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును సిట్ పరిశీలించింది. ఈ కేసును సిట్ తన పరిధిలోకి తీసుకుని విచారణ చేపట్టనుంది. గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే.

ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఎఆర్ డైరీ నెయ్యి ట్యాంకర్లను తిప్పిపంపారు. జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంటి వద్ద తచ్చాడుతూ పట్టుబడిన యువకులు

**హైదరాబాద్, (గోషామహల్) సెప్టెంబరు, 29, ప్రభాతవార్త:** బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్ ఇంటి వద్ద శనివారం అర్థరాత్రి సమయంలో ఇద్దరు యువకులు అనుమానా స్పదంగా తచ్చాడు తుండగా స్థానికులు గమనించి పోలీసులకు అప్పగించారు. రాజాసింగ్‌కు గుర్తు తెలియని వ్యక్తులు కొంతకాలంగా ఫోన్‌లు చేస్తూ బెదిరిస్తుండడం తెలిసి ందే. కొన్నిసార్లు పాకిస్తాన్ నుంచి కూడా ఆయనకు బెదిరింపు కాల్స్ రావడం విదితమే. దీనిపై విచారించిన పోలీసులు రాజాసింగ్‌కు భద్రతను పెంచడంతో పాటు బుల్లెట్ ప్రూఫ్ కారును సమకూర్చారు. అయినప్పటికీ తనకు బెదిరింపులు ఆగడం లేదని రాజాసింగ్ పలుమార్లు మీడియా ఎదుట వాపోయారు. రెండేళ్ల క్రితం ఒక మతాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించగా రెండు నెలలకు పైగా జైల్లో వున్న తరువాత బెయిలుపై విడుదలయ్యారు. ఈ ఘటన తరువాత రాజాసింగ్‌కు బెదిరింపులు పెరిగాయి. ఈ తరుణంలో రాజాసింగ్ ఇంటి వద్ద ఇద్దరు శనివారం అర్థరాత్రి ఒంటి గంటన్నర సమయంలో ఇద్దరు యువకులు తచ్చాడుతుండగా వారిని స్థానికులు గమనించి ఆరాతీశారు. అయితే వారి నుంచి సరైన సమాధానాలు రాకపోవడంతో ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. వీరిని విచారించగా ఇద్దరు శివార్లలోని అల్లాపూర్‌కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఖాజాగా గుర్తించారు. వీరిద్దరు తమ సమస్యలను చెప్పు కునేందుకే ఎంఎల్ఎ రాజాసింగ్ వద్దకు వచ్చినట్లు తెలపగా వీరి మాటలను విశ్వసించని పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసి సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చే సి వారి బంధువులను పిలిపించి అప్పగించారు. వీరిపై ఇంతకు ముందు ఎలాంటి కేసులు లేవని నిర్ధారణకు వచ్చాక పెట్టి కేసు నమోదు చేశారు. కాగా ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇది చాలా చిన్న ఘటనగా పో లీసులు చెబుతుండగా ఇద్దరు యువకులు అర్థరాత్రి వేళ ఎంఎల్ఎ ఇంటి వద్దకు రావడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పోలీసులు లోతుగా విచారించాల ని వారు కోరుతున్నారు.

## రూ.156.41 కోట్ల సైబర్ నేరంలో కీలక పురోగతి

### మహమ్మద్ బిన్‌అహ్మద్ బవజీర్ రెండు ఖాతాల ద్వారా రూ.124.59 కోట్ల నగదు బదలాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** నగరంలోని పాతబస్తీ ఫలక్‌నుమాలో గల షంషీర్‌గంజ్ ఎస్‌బిఐ బ్యాంకులోని ఒకే ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు బదిలీ చేయించిన 156.41 కోట్ల రూపాయల నిధుల కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఇటీవల వెలుగుచూసిన ఈ కేసులో సైబర్ నేరగాళ్లకు నగదు బదలాయి ంపుకు ఆరు కరెంటు ఖాతాలు సమకూర్చిన ఇద్దరు ఆటో డ్రైవర్లతో పాటు వారికి సహకరించిన ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను కూడా అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కే సులో సైబర్ క్రైం పోలీసులు కొత్త విషయాలను వెలుగులోకి తెచ్చారు. మొత్తం ఆరు ఖాతాలను నిందితులు సైబర్ నేరగాళ్లకు ఇవ్వగా ఇందులో మహమ్మద్ బిన్ అహ మ్మద్ బవజీర్ పేరిట వున్న మొదటి ఖాతా నుంచి 124.25 కోట్ల రూపాయలు, రెండవ ఖాతా నుంచి 34.19 లక్షల రూపాయలు బదిలీ అయినట్లు తేలింది.

ప్రొవెన్ ఏహెచ్‌ఎం ఫ్యుజన్ అనే సంస్థ పేరిట వున్న మొదటి ఖాతాలోకి గత మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ 124.25 కోట్ల రూపాయల నగదు వచ్చి చేరింది. ఈ ఖాతా పాతబ స్తీకి చెందిన మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ పేరిట వున్నట్లు తేలింది. ఇతని పేరిట వున్న మరో కరెంటు ఖాతాక 34.19 లక్షల రూపాయలు వచ్చాయి. ఈ రెండు ఖాతాలను మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ దుబాయ్‌లో వున్న అసలు సైబర్ నేరగాడికి ఐదు శాతం కమీషన్ కోసం ఇచ్చినట్లు సైబర్ క్రైం పోలీసులు తేల్చారు. ఇతని ఖాతాలలోకి వచ్చిన 124 కోట్ల 59 లక్షల 41 వేల రూపాయలను దుబాయ్‌లోని అసలు నేరగాడు హవాలాతో పాటు ఫారిన్ ఎక్స్ఛేంజి ద్వారా చైనాతో పాటు ఇతర దే శాలకు తరలించాడని తేలింది. ఇదే సమయంలో ఈ బ్యాంకులో సైబర్ నేరాల తాలూకు సొమ్ము బదలాయింపుకు వాడిన మిగతా నాలుగు ఖాతాలు కూడా కమీషన్ కోసం ఇదే ప్రాంతానికి చెందిన మరో నిందితుడు సమకూర్చాడని తేలింది.

కాగా మొదటి ఖాతాలో వచ్చిన 124.25 కోట్ల రూపాయల నగదు దేశ వ్యాప్తంగా 234 నేరాలకు సంబం ధించినదిగా తేలింది. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌కు అందిన ఫిర్యాదుల ద్వారా ఈ విషయాలను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో గుర్తించిం ది. మొత్తం మీద ఈ బ్యాంకులోని ఆరు ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్ల బదలాయించిన నగదుపై మరింత లోతుగా విచారిస్తున్నారు.

## హైదరాబాద్ నగరం.. భిన్న సంస్కృతులకు నిలయం

### ఓనం వేడుకల్లో పంచాయతీ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరం ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుంటుందిన, అందుకే వివిధ రాష్ట్రాలకు, ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి రావడటానికి ఇష్టపడటమే కాకుండా వారి సొంతప్రాంతంగా భావిస్తారని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శేరిలింగంపల్లి, నల్లగండ్ల మళయాళీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓనం వేడుకలను నిర్వహించారు. 20 గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన దాదాపు 8వందలకు పైగా ఉన్న మళయాళీ కుటుంబాలు తమ కుటుంబసభ్యులతో కలిసి నల్లగండ్లలోని ఎపిస్టెమో స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు ప్రత్యేక అతిధిగా అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుత రావు బొప్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా చెప్పవచ్చని,వివిధ రాష్ట్రాలకు,సంస్కృతులకు చెందిన వారికి కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి,సంప్రదాయాలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం సైతం ఏలాంటి భేషాజాలకు పోకుండా ప్రతి ఒక్కరిని కడుపున పెట్టుకుని చూసుకుంటుందన్నారు ఈ కారణంగానే ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరానికి భారీ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి, తమ వ్యాపారాలను విస్తరించటానికి ముందుకు వస్తున్నాయన్నారు.

## ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడిగా కెఎస్ రామారావు ఎన్నిక

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ఫిలింనగర్ కల్చరల్ సొసైటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా కెఎస్ రామారావు భారీ మెజారిటీతో విజయం సాధించారు.ఆయన 795 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్ఎన్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా తుమ్మల రంగారావు,జాయింట్ సెక్రటరీగా సదాశివరెడ్డి, ట్రెజరర్‌గా శైలజ,పర్మినెంట్ కమిటీ సభ్యులుగాభవాని, కృష్ణంరాజు, సతీష్, వరప్రసాద్, సభ్యులుగా ఖాజా సూర్యనారాయణ, భాస్కరనాయుడు, మురళీమోహనరావు, నవకాంత్, బాలరాజ్‌లు ఎన్నికయ్యారు.

## నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడండి

### స్టేట్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సాంఘిక సంక్షేమ బాలికలు, బాలుర గురులాలు, అగన్వాడీ తదితర వాటిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ఫుడ్ క్వాలిటీని అడిగి తెలుసుకున్నారు.



ఆదివారం హైదరాబాద్‌లోని మణికొండలో మాంగళ్య షాపింగ్‌మాల్ 22వ స్టోర్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభించిన సినీనటి శ్రీలీల

## మణికొండలో మాంగళ్య షాపింగ్‌మాల్ ప్రారంభం

### అభిమానులను అలరించిన యువనటి శ్రీలీల

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని మణికొండలో మాంగళ్య షాపింగ్ మాల్ 22వ స్టోర్‌ను సినీనటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్‌తో నిత్యనూతన వెరైటీలతో అతిపెద్ద షాపింగ్ మాల్‌గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్‌ను మణికొండలో తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు ఫ్యాన్సీ, కంచి ధర్మవరం, ఉప్పాడ, పట్టుచీరలతోపాటు అధునాతన కలెక్షన్‌లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ మెన్స్‌వేర్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభాకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీలీల షాపింగ్‌మల్‌లోని పట్టు, ఫ్యాన్సీ సెక్షన్స్లు, ఎత్నివేర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వేర్ అంతా కలియ తిరిగి సందడి చేశారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్యలో చేయాలన్నారు. షాపింగ్‌మాల్ డైరక్టర్లు పిఎస్ మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరి అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజలు మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు 22 స్టోర్‌లు ప్రారంభించామన్నారు. అతి త్వరలో కర్నాటకలో కూడా మా స్టోర్‌ను ప్రారంభించబోతున్నామన్నారు. వస్త్రాలను ఎల్లప్పుడు ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అదునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో పాటు వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయికృష్ణ, కాసం ధీరజ్, డా.కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్‌కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్‌లు పాల్గొన్నారు. తొలుత అందాల తార సినినీటీ శ్రీలీల చూడడానికి ఉదయం నుంచి అభిమానులు, పరిసర ప్రాంతాలలో బారులు తీరారు. శ్రీలీల గుంటూరు కారం, ధమాకా పాటలకు స్టెప్పులు వేసి అభిమానులను అలరించారు.

# గ్రాండ్‌గా ఐఫా - 2024 అవార్డులు

**నేచురల్ స్టార్** నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు, ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసరా'లో తన అద్భుతమైన



నటనకు మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) అందుకున్న నాని ఇప్పుడు ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు(ఐఐఎఫ్ఎ) ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డుని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకిగానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసరా' అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్ లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్ తో విమర్శలు, ప్రేక్షకులని ప్రశంసలని పొందారు. అవార్డ్ అందుకున్న

## ఉత్తమ నటుడు నాని, ఉత్తమ చిత్రం దసరా, ఉత్తమ దర్శకుడు అనిల్ రావిపూడి

సందర్భంగా నాని మాట్లాడుతూ.. 'దసరాకు లభించిన ప్రేమ, గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ అవార్డులు మొత్తం నటీనటులు, టీం కృషి,అంకిత భావానికి నిదర్శనం. అందరికీ కృతజ్ఞతలు' తెలిపారు.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసరి' సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది. ఇప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎఐఎఫ్ఎలో భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్ సినిమాలు చేసే అనిల్ రావిపూడి 'భగవంత్ కేసరి'లో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాన్సెప్ట్‌తో బిగ్ హిట్ కొట్టారు. గొప్ప కథాంశంతో విమర్శకులు, ప్రేక్షకులు ప్రశంసలు అందుకొని ఇప్పుడు ఐఐఎఫ్ఎలో ఉత్తమ దర్శకుడు అవార్డ్‌ని అందుకున్నారు. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్‌తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబిలిటీ నిదర్శనంగా నిలిచింది. ప్రతిష్ఠాత్మక ఐఫా (ఐఐఎఫ్ఎ-2024) అవార్డుల ఉత్సవం అబుదాబి వేదికగా ఘనంగా జరిగింది. హీరో తేజ సజ్జా, రానా హోస్ట్ చేసిన ఈ వేడుక కన్నుల పండుగగా సాగింది. ఈ వేడుకలో తేజ సజ్జా ఎనర్జిటిక్ హోస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.

# 'జిగ్రా' మూవీని తెలుగులో విడుదల చేస్తున్న రానా దగ్గుబాటి..

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది 'జిగ్రా' మూవీ. ఆలియా భట్, వేదంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికి వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తనవంతు ఆదరణను ఎప్పుడూ తెలియజేసే హీరో రానా దగ్గుబాటి. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా.. ధర్మ ప్రొడక్షన్స్ సి.ఇ.ఒ అపూర్వ మెహతా మాట్లాడుతూ 'ప్రతిష్టాత్మక చిత్రమైన బాహుబలి, ఘాజి ఎటాక్ వంటి సినిమాలతో ధర్మ ప్రొడక్షన్స్‌తో రానా దగ్గుబాటికి మంచి అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు 'జిగ్రా' తెలుగులో విడుదల కోసం రానాతో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థతో చేతులు కలపటం గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులకు మంచి సినిమాలు అందించాలనే మా అంకితభావం మరోసారి దీంతో స్పష్టమవుతోంది. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండంగా విడుదల చేయడానికి సమాయత్తమవుతున్నాం.ఇండియన్ సినిమాలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవటానికి మరో ముందడుగుగా మేం భావిస్తున్నాం' అన్నారు.

రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'జిగ్రా' కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇది కనెక్ట్ అవుతుంది. ఇలాంటి వైవిధ్యమైన కథతో రూపొందిన ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలని భావించాం. అందుకనే ధర్మ ప్రొడక్షన్స్‌తో కలిసి నేను, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నామని గర్వంగా తెలియ జేస్తున్నాం. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భాష, సరిహద్దులతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందనటంలో సందేహం లేదు' అన్నారు.

ఆలియా భట్‌ను ఇప్పటి వరకు ఎన్నడూ చూడనటువంటి ఓ సరికొత్త యాక్షన్ ప్యాక్ట్ రోల్‌లో చూడబోతున్నాం అన్నారు. ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో విడుదలైన బాహుబలి ఫ్రాంచైజీ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ను సాధించిన సంగతి తెలిసిందే. అదే జోరుని ఘాజీ ఎటాక్‌తోనూ ఈ సంస్థ కొనసాగించింది. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటించిన దేవర పార్ట్1ను కూడా హిందీలో విడుదల చేసింది సంస్థ. వయాకామ్ 18 స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సమర్పణలో కరణ్‌జోహార్, అపూర్వమెహతా, ఆలియాభట్, షాహీన్ భట్, సోమెన్ మిశ్రా నిర్మాతలుగా రూపొందిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలవుతుంది.



## కర్ణాటక ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లోకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ



**పీపుల్స్ మీడియా** ఫ్యాక్టరీ అంటే కచ్చితత్వానికి, ఓ క్వాలిటీ ప్రొడక్ట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ తన విజన్‌తో నిర్మిస్తున్న చిత్రాలు, ముందుకు వెళ్తున్న తీరుతో టాలీవుడ్‌లో ఓ బ్రాండ్ ఏర్పడింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఓ స్థాయిలో ఉంటున్నాయి. భారీబడ్జెట్ చిత్రాలకు టీజీ విశ్వప్రసాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఓవర్సీస్‌లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న పట్టు గురించి అందరికీ తెలిసిందే.ఇప్పటి వరకు టాలీవుడ్‌లో సత్తా చాటిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై శాండిల్ వుడ్ ఏలేందుకు సిద్ధమైంది. కన్నడ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి టీజీ విశ్వప్రసాద్ అడుగు పెట్టబోతున్నారు. కేఆర్‌జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియాఫ్యాక్టరీ ఇకపై అక్కడ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

## దేవరలో అందంతో ఆకట్టుకున్న లత విశ్వనాథ్




**మన తెలుగు అమ్మాయి** లత విశ్వనాథ్ దేవర సినిమాలో కనిపించినంతసేపు తన అపూర్వమైన నటన శైలితో, అందం అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. రెగ్యులర్‌గా అప్డేట్స్‌తో పాటు గ్లామర్ ఫొటో షూట్‌లు కూడా షేర్ చేస్తుంది.

# 'స్వాగ్'లో మహారాణి రుక్మిణీదేవిగా రీతువర్మ



**అందం, ప్రతిభగల** అతితక్కువ మంది తెలుగు హీరోయిన్స్‌లో ఒకరు రీతువర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులు దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీతు వర్మ, పిలిం మేకర్స్‌లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్‌గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ 'స్వాగ్'తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది.

స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణి దేవి పాత్రలో రీతూ వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్‌లో రీతువర్మ క్యారెక్టర్ హైలెట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ. మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది.


తమన్నా

## హీరోయిన్ హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు

**నిన్నా చూనన్నా** సినివాతో వీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు - బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫొటో జెనిక్ ఉపశీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేసారు, గ్లామన్ డైరెక్టర్ మన్‌దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత గచ్చిబౌలిలోని డెక్కన్ సరై గ్రాండ్‌లో గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ హేమలతా రెడ్డి మాట్లాడుతూ, నేను ఎప్పటి నుండో ఇండస్ట్రీలో ఉన్నాను. జెమిని టీవిలో ఒక యాంకర్‌గా మొదలు పెట్టి



సీరియల్స్ చేశాను. ఆ తరువాత ప్రొడక్షన్ మీద ఇంట్రెస్ట్‌తో ప్రొడ్యూసర్ కావాలి అనుకుని ఒక సినిమా తీశాను. ఆ తర్వాత కోవిడ్ టైంలో ఫ్యాషన్ సైడ్ ట్రై చేశాను. సెలెక్ట్ అయ్యి రౌండ్స్ అన్ని వర్చువల్స్ కంప్లీట్ చేశాను. ఫైనల్ సెలక్షన్స్‌కి మలేషియా వెళ్లాను. దక్షిణాది నుండి నేను మాత్రమే వెళ్లగలిగాను. చివరిగా గెలిచాను. మన మాతృభాష తెలుగులోనే నేను అక్కడ ప్రశ్నలకు ఏ సమాధానాలు ఇచ్చాను. అక్కడ నార్త్ అండ్ సౌత్ అనే పార్షియాలిటీ లేదు.అటు నటన, అలాగే ఇటు గ్లామర్ రెండు కష్టమైన పనులే.నేను ప్రొడ్యూసర్‌గా హీరోయిన్‌గా చేసిన సినిమా నిన్ను చూస్తూ ఆ సినిమాలో సుహాసిని, సుమన్, సయాజి షిండే లాంటి సీనియర్ నటులతో నటించాను. వాళ్ల దగ్గర నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా సుహాసిని ఎన్నో మంచి టిప్స్ ఇచ్చారు.అలాగే నా కుటుంబం నుండి మంచి సపోర్ట్, ముఖ్యంగా మా నాన్నా నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారని అన్నారు.గ్లామన్ డైరెక్టర్ మన్ దువా మట్లాడుతూ, గ్లామన్ మిస్ అండ్ మిస్సెస్ ఇండియా పోటీని నిర్వహించడం చాలా ఆనందంగా వుంది. హేమలతా రెడ్డి గెలిచారు అన్నారు.

## 30న 'గేమ్ ఛేంజర్' నుంచి 'రా మచ్చా మచ్చా..' సాంగ్ రిలీజ్

**గ్లోబల్ స్టార్** రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్,ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా మూవీ నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు, తమిళంతో పాటు 'రా మచ్చా మచ్చా..' అంటూ సాగే ఈ పాట హిందీలో 'ధమ్ తు దికాజా ..' అంటూ అలరించనుంది.

రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాట సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. కాగా శనివారం ప్రోమో విడుదలైంది. రా మచ్చా మచ్చారా.. అంటూ సాగుతున్న ఈ పాటను ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బి ఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారని ప్రోమో చూస్తుంటే అర్థమవుతుంది. ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్ రామ్‌చరణ్ ఆకట్టుకుంటున్నారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈస్టెప్ నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు రామ్‌చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఇందులో భాగమవటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు. ఏపీలో గుసాడి, కొమ్ము, కోయ, తప్పెట గూళ్లు వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిన గుమ్రా, రానప్ప, పైకా దరువ వంటి వాటితోపాటు కర్ణాటకకు చెందిన హలారి, ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్యరీతులను కూడా భాగం చేశారు. గ్రాండియర్ లుక్, డిఫరెంట్ సౌండింగ్‌తో పాటు పల్లవి వింటుంటేనే డాన్స్ వేయాలనేంత ఎనర్జిటిక్‌గా వుంది. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాట రూపుదిద్దుకుంది. తెలుగు, తమిళం, హిందీలో నకాష్ అజీజ్ పాడిన ఈ పాటను తెలుగులో అనంత్ శ్రీరామ్ రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ రాశారు. ప్రోమోతో ఇక పూర్తి పాట వినాలనే ఆతృత అందరిలోనూ మరింతగా పెరిగింది.



సెప్టెంబరు 30న పూర్తి విడుదల కానుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించ డానికిరెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడి సిల్వర్ స్క్రీన్ చూడాలనే ఉత్సాహం అందరి లోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్ ఛేంజర్ రెడీ అంటోంది. లార్జర్ దెన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు.

గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తుండగా తిరుణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## 'మా నాన్నసూపర్ హీరో' వేడుకలో సాంగ్ రిలీజ్

**నవదళపతి** సుధీర్ బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లో ఎమోషనల్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'మా నాన్న సాంగ్' చార్ట్ బస్టర్ హిట్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఈ రోజు సెకెండ్ సింగిల్ వేడుకలో సాంగ్ రిలీజ్ చేశారు. జై క్రిష్ ఈ పాటని పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. సేనాపతి భరద్వాజ్ పాత్రుడు రాసిన బ్యూటీఫుల్ మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య దరూరి, బృందా, చైతు సత్సంగి, అఖిల్ చంద్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు.

ఈ సాంగ్‌లో సుధీర్ బాబు కూల్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎలిగెన్స్ డ్యాన్స్ మూమెంట్స్ అదరగొట్టారు. సుధీర్‌బాబు, సాయిచంద్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. వేడుకలో ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ సెలబ్రేషన్స్ సాంగ్‌గా నిలిచింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్,రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ ఎడిటర్ ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్‌రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్ వివిఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్ రెడ్డి కంకర ఈ చిత్రానికి కో రైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.



# మెడ మెరిసేలా..


ముఖం అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాల క్రీములు, ప్యాక్‌లు వాడతాం.కానీ మెడ భాగానికొచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇరవైల్లో పెద్దగా తేడా తెలియకపోయినా.. వయసు పెరిగేకొద్దీ ఆ ప్రభావం మెడ మీద బాగా కనిపిస్తుంది. మెడ చుట్టూ నల్లటి వలయం, సన్నటి ముడతలు, చిన్న చిన్న పొక్కులతో క్రమంగా చర్మం కాంతి విహీనంగా తయారవుతుంది. ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెడ సౌందర్యాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం..

**ఇలా శుభ్రపరచుకోవాలి..** ముఖంపై ఉండే చర్మం కన్నా మెడ చర్మం చాలా పల్చగా, సున్నితంగా ఉంటుంది. అందుకని ఎక్కువ గాఢత కలిగిన సబ్బులను వాడకూడదు. వీలైనంత వరకు రసాయనాలు లేని సబ్బు/బాడీ వాష్‌లను వాడాలి. అంతేకాదు.. ముఖాన్ని శుభ్రం చేసుకునే ప్రతిసారీ మెడను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**స్క్రబ్ వాడాలి ....** చెమట వల్ల మెడపై చాలా త్వరగా మురికి చేరుతుంది. అంటేకాదు నిత్యం మనం ధరించే చెయిన్ల వల్ల కూడా మెడ పైన మురికి పేరుకునే అవకాశం ఉంది. సబ్బుతో పైపై మురికి పోయినా, చర్మ రంధ్రాల్లో పేరుకున్న మలినాలు పోవాలంటే స్క్రబ్బర్ తప్పని సరి. ఆ జరగకుండా ఉండాలంటే మనం వేసుకునే చెయిన్లను శుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి నాలుగుసారునడుల స్క్రబ్బర్ వాడాలి.



◆ బాదం పలుకులని బరకగా పొడి చేసి, కొద్దిగా పాలుకలిపి పేస్ట్‌లా చేసి మెడకు పట్టించాలి. భుజాల నుంచి ముఖం వైపుగా ఐదు నిమిషాల పాటు స్క్రబ్ చేసి, చల్లటి నీటితో కడగేయాలి. ఐదు నిమిషాలకు మించి స్క్రబ్ చేయకూడదు. ఎందుకంటే



అతిగా స్క్రబ్ చేయడం వల్ల పల్చని మెడ చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంది.

**నెక్ ప్యాక్ !..** ఫేస్ ప్యాక్ వాడుతున్న ప్రతిసారీ మెడకి కూడా ప్యాక్ వేసుకోవడం తప్పనిసరి. బాగా పండిన అరటి పండు లేదా గుమ్మడి పండు, బొప్పాయి గుజ్జుతో ప్యాక్ వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఫ్రూట్ ప్యాక్‌లను వాడటం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.



◆ పాలమీగడలో పావు చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలిపి మెడకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే మెడ చుట్టూ పేరుకున్న నలుపు క్రమంగా తగ్గుతుంది.

**టోనింగ్...** ముఖంపై చర్మానికి టోనర్ వాడేప్పుడు మెడకు కూడా టోనర్ అప్లై చేయడం అలవాటు చేసుకోవాలి. కానీ మెడకి టోనర్ రాసుకునేప్పుడు నేరుగా చేతి వేళ్లతో కాకుండా దూదిని వాడాలి. ▫

# చెరువులను బతికించమంటూ పోరాటం

**బ్యాంకులో మేనేజర్ హోదా.. విదేశీ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి.. ఐఐఎం నుంచి పొలిటికల్ లీడర్‌షిప్‌లో పట్టా.. ఇన్ని చేసినావిడ ప్రముఖ సంస్థలో ఎంత పెద్ద హోదాలో ఉండాలి? కానీ లుబ్నా సార్వత్.. చెరువులను బతికించమంటూ పోరాడుతున్నారు. ఆమె ప్రయాణం అటువైపు ఎందుకు మళ్లిందో ఆవిడా మాటల్లో తెలుసుకుందాం.**



హుస్సేన్‌సాగర్.. దానిచుట్టూ 700 రకాల పక్షులు.. చూడటానికి ఎంత బాగుంటుందో ఊహించుకోండి. మరి ఇప్పుడు ఆ దృశ్యం కనిపిస్తోందా? హైదరాబాద్ పరిధిలో 3 వేలకుపైగా చెరువులుండాలి. రిజర్వాయర్లు అదనం. అయినా నీటికోసం ఎందుకు కష్టాలు పడుతున్నాం? ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ తరాల పరిస్థితేంటి? అందుకే నా పోరాటం. పుట్టిపెరిగిందంతా భాగ్యనగరంలోనే! బికాం పూర్తవ్వగానే బ్యాంకు ఉద్యోగం సాధించా. మేనేజీరియల్ హోదాకు చేరుకున్నా, నా దగ్గరికి చిరువ్యాపారులు, రైతులు లోన్లకోసం వచ్చేవారు. వాటికి వేసే వడ్డీ లెక్కలతో వారిపై భారం మోపుతున్నట్లే అనిపించేది. అది నచ్చకే రాజీనామా చేశా. కొన్నాళ్లు ఎంఎన్‌సిలో చేస్తూ ఎంబిఎ పూర్తిచేశా. ఎకానమీ గురించి లోతుగా తెలుసుకోవాలనిపించి ఇండోనేసియాలోని త్రిశక్తి యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్‌తో పిహెచ్‌డి చేశా. ఆ పరిశోధనలోనే ఎకానమీపై పర్యావరణ ప్రభావం ఉంటుందని తెలిసింది. కానీ పాలసీల్లో ప్రాధాన్యం ఇవ్వక.. పర్యావరణం, ఎకానమీ రెండూ దెబ్బతింటున్నాయని గ్రహించి దీనిపై లోతుగా పరిశోధన ప్రారంభించా.

**14 పిల్స్..** అప్పుడే చెరువులు క్రమంగా కనుమరుగవడం గ్రహించా. అప్పటికే వీటిపై చేస్తున్నవారితో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. ఐఐఎం బెంగళూరు నుంచి విమెన్ పొలిటికల్ లీడర్‌షిప్ కోర్సునీ చేశా. ఇంతలో ప్రభుత్వం హుస్సేన్ సాగర్ ప్రక్షాళన అంటూ నీళ్లన్నీ తోడి, మంచి నీటితో నింపుతానంది. కానీ మేం హైకోర్టు నుంచి స్టే తెప్పించి ఆపేశాం. వీళ్లు తోడేస్తారు. ఖాళీగా కనిపిస్తోంది కదాని ఆక్రమణదారులు కబ్జాచేస్తారు. అందరూ గుర్తించేసరికి హుస్సేన్‌సాగర్ కాస్తా మాయం అవుతుంది. అందుకే ఆపేయించాం. ఇలా కేవలం హైకోర్టులోనే చెరువులపై 14 పిల్స్ వేశా. మల్లకం, రామంతపూర్, కాప్రా.. ఇలా ఏ చెరువైనా 2017 వరకూ తాజా చేపలు దొరికేవి. కానీ నీటిలోకి కాలుష్యం చేరుతోందని అక్కడి అసోసియేషన్లకు లైసెన్స్ ఇవ్వడం ఆపేశారు. నిజానికి గతంలో నీటిని శుభ్రపరిచి చేపలు పట్టుకోనిచ్చేవారు లైసెన్స్ ఆపేయడంతో వారి ఉపాధి పోయింది. దేశంలో 90శాతం చిన్న, మధ్య తరహా వ్యాపారాలే. ఎవరిమీదా ఆధారపడకుండా స్వయం ఉపాధితో బతుకుతుంటారు. కాబట్టే, ఎంతపెద్ద ఆర్థికమాంద్యం వచ్చినా మనపై పెద్దగా ప్రభావం చూపలేదు. అలాంటిది కార్పొరేట్ వాళ్లకోసం ఈ వృత్తుల వాళ్లను వెళ్లగొట్టడం ఎంతవరకూ న్యాయం? ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థనీ ప్రభావితం చేస్తుంది. ఇప్పటికీ కొన్ని ప్రాంతాలవారికి తాగునీరే కరవు. ట్యాంకర్లతో పంపి, లీటర్ల చొప్పున కొలిచి ఇస్తుంటారు. వాటితో పరిశుభ్రంగా ఎలా బతకగలుగుతారు.

**వాటితో పనేముంది?** సాధారణంగా చెరువు నిండగానే నాలా ద్వారా మరో చెరువులోకినీరు చేరుతుంది. కానీ వాటిని ఆక్రమిస్తూ వెళ్తున్నారు. కాబట్టే.. కాస్త వర్షాలకే రోడ్లు నిండుతున్నాయి. ఇళ్లు మునుగుతున్నాయి. మనది కాని దానిమీద కన్నేయడం వల్లే కదా..ఇదంతా! నిజానికి చెరువులను కాపాడుకుంటే గోదావరి, కృష్ణా జలాల మీద పెద్దగా ఆధారపడాల్సి అవసరం ఉండదు. అందుకే చెరువులు ముఖ్యమంటూ తిరుగుతున్నా. రోజూ కనీసం 4-5 ఫిర్యాదులొస్తాయి. వాటి గురించి కనుక్కొని లేఖలు పెట్టడం, ఫిర్యాదు చేయడం చేస్తుంటా. ప్రభుత్వానికీ, సంబంధిత డిపార్ట్‌మెంట్లకీ చెరువుల్లో అక్రమ కట్టడాలు కనుమరుగైన, అవుతున్న తటాకాలపై ఎన్ని లేఖలు రాసుంటానో! ప్రస్తుతం హైడ్రాకీ, ముఖ్యమంత్రికీ రాస్తున్నా. వాటిని చూసి సన్నిహితులు.. ప్రభుత్వానికి ప్రేమలేఖలు రాస్తున్నావా అంటుంటారు. ఈ క్రమంలో బెదిరింపులూ వచ్చాయి. అయినా వెనక్కి తగ్గలేదు. హైకోర్టు, నేషనల్ ట్రైబ్యునల్, లోక్‌అదాలత్.. ఇలా అన్నిచోట్లా నేనే వాదించుకుంటున్నా కదా అని ఎల్ఎల్‌బి కూడా చేశా. ఎవరూ తాగునీటి కోసం ఇబ్బందిపడొద్దు. వరదల్లో చనిపోవద్దు.. ఇదే నా ఆశ. ▫

# పంచదారను పరిచయం చేసింది..



బూరెలు, బొబ్బట్లు, జిలేబి, జాంగ్రి, పాయసం, ఖీర్, రసమలై, గులాబ్ జామూన్..ఇలా మనదేశంలో ప్రసిద్ధమైన స్వీట్లు 200వరకు ఉన్నాయి. వాటిల్లో కొన్ని మాత్రమే బెల్లంతో చేసేవి కాగా, తక్కినవన్నీ పంచదారతో తయారయ్యేవే. హాని చేసే ఈ పంచదారను మనకు పరిచయం చేసింది పోర్చుగీసు వాళ్లు. అంతకుముందు మనవాళ్లు మిఠాయిలన్నిటినీ పండ్లగుజ్జు, తేనెతోనే చేసేవారు. ▫

# నిమ్స్‌లో చీరల నుంచి సూట్‌లకు..

కాలం మారుతోన్న కొద్దీ కట్టుబాట్లూ మారాలి. అప్పుడే సమాజంతోపాటు ముందుకువెళ్లగలం. ఈ స్ఫూర్తితోనే తాజాగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి కూడా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. 60ఏళ్ల నిమ్స్ చరిత్రలో తొలిసారి మహిళా నర్సుల యూనిఫామ్‌లో మార్పులు తీసుకొచ్చింది. ఒకప్పుడు నర్సులంటే తెల్లని చీర, ఫ్రాక్, తలపై టోపీ.. ఇలానే కనిపించేవారు. అయితే, కాలక్రమంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ డ్రెస్‌కోడ్ మారినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం కొనసాగుతోంది. అయితే, ఈ పద్ధతిలో మార్పు తెస్తూ.. ఇకపై నర్సులందరూ షర్ట్‌ప్యాంట్ సెట్( స్క్రబ్ సూట్లు), సల్వార్లను వేసుకోవచ్చని సూచించింది నిమ్స్. అంతేకాదు, అనాదిగా వస్తోన్న టోపీ ధరించే నియమాన్నీ సడలించింది. ఇందులో భాగంగా స్టాఫ్ నర్సులకు టర్కోయిస్ బ్లూ స్క్రబ్ సూట్ లేదా హాఫ్ స్లీవ్స్‌తో ఉన్న చుడీదార్, హెడ్ నర్స్‌లకైతే బర్గండీ స్క్రబ్ సూట్ లేదా త్రీఫోర్త్ స్లీవ్స్ ఉన్న చుడీదార్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లకు పీచ్ కలర్ స్క్రబ్ సూట్ లేదా చుడీదార్‌లు వేసుకునే అవకాశం ఇచ్చింది. ఒకప్పటి డ్రెస్ కోడ్ పనిచేయడానికి సౌకర్యంగా లేదంటూ మహిళా నర్సులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల్లో, ఎమర్జెన్సీ వింగ్స్‌లో పనిచేస్తున్నప్పుడు తరచూ ఈ తెల్లటి దుస్తులపై రసాయనాలు, మందుల్లాంటివి చిందడం, రక్తపు మరకలు అంటుతుండడం వల్ల శుభ్రం చేసుకోవడానికి కష్టమవుతోంది .ప్రతిసారీ కొత్తవి కొనాలంటే అదనపు భారం. పైగా నెలసరి సమయంలో ఈ తెల్లటి దుస్తులతో పనిచేయడం మరో సవాలు. ఈ సమస్యలనినన్నంటినీ వాళ్లు ఇంటర్నల్ కమిటీకి వివరించడంతో వాళ్లే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌ను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు, ప్రస్తుతం మిగతా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మహిళా నర్సులు కూడా ఈ డ్రెస్‌కోడ్‌ను తమకూ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏదిఏమైనా నిమ్స్ తీసుకున్న ఈ నూతన నిర్ణయం ప్రగతిశీల ఆలోచనా విధానాన్ని తెలియజేస్తోంది కదూ! ▫



# ఊసులు చెబుతున్న ఉల్లి కాడలు !

ఉల్లి కాడల్లో శనగపప్పు వేసి కూర చేస్తే సూపర్. అంతేనా.. సూప్, సలాడ్, పాన్‌కేక్, నూడుల్స్, ఫ్రిట్టర్స్, ఇలా ఏ వంటలో వేసినా అదుదర్స్! ఈ అందాల స్ప్రింగ్ ఆనియన్స్‌తో చేసిన సొగసరి చిత్రాలు చూడండి. ఊసులాడుతున్నట్టే ఉన్నాయి కదూ!






















## ఉల్లి పాయ కదలదిక..

చాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లిపాయలు, కూరగాయలు కొస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డవాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంట ఇబ్బందులేవీ లేకుండా చేస్తుంది హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. ▫



# దేవుడికి దగ్గరైతే..

వ్యర్థ వాగ్వాదాలు ఎన్నో వినిపిస్తాయి. దేవుడికి దగ్గరైతే ఆ పరమాత్మ లీలలు స్పష్టంగా తెలుస్తాయి అని ఒక సందర్భంలో వివరించారు రామకృష్ణ పరమహంస. ఇలాంటిదే మరొక ఉపమానాన్ని ఆయన చెప్పారు.

అన్నసమారాధనకు అతిథులు చాలామంది చేరినప్పుడు పెద్ద కోలాహలం చెలరేగుతుంది. తీరా వారు భోజనానికి కూర్చొని వడ్డన మొదలై ఒక్కో పదార్థం వస్తున్న కొద్దీ ఆ శబ్దం కనుమరుగు అవుతుంది. అలాగే భగవంతుడికీ మరింతగా దగ్గరయ్యే కొద్దీ ఆయనకు సంబంధించిన వాదవివాదాలన్నీ అంతరిస్తాయి. మనిషి సమాధి స్థితికి చేరి నిర్మలానందాన్ని అనుభవిస్తాడు అని వివరించారు పరమహంస. అలాగే తన

ఒక చోట పెద్ద సంత జరుగుతోంది. దానికి దూరంగా ఉన్నప్పుడు మనిషికి భారీ శబ్దం మాత్రమే వినిపిస్తుంది. అంతా గోలగోలగా ఉంటుంది. తీరా సంతలోకి వెళ్తే అంతకు ముందులాగా హోరు శబ్దం వినిపించదు. కేవలం అక్కడి బేరసారాలు మాత్రమే చెవిన పడతాయి. అలాగే భగవంతుడికి దూరంగా ఉన్న వారికి పాండిత్యం, ఐశ్వర్యం చూసి గర్వంతో మిడిసిపడే వారికి దివ్యజ్ఞానం లభించదని హెచ్చరించారు. ▫



ఆధ్యాత్మికం

# ఇంటికొచ్చినా ఆఫీసు గొడవేనా?

ఆయనకి ఆఫీసు కాల్ వచ్చింది.. పనులు నెమ్మదిగా చేస్తాం, పిల్లల్ని పక్కకి తీసుకెళతాం. తన పనికి ఆటంకం కలిగించొద్దని! మరి మన విషయానికొచ్చేసరికి.. ఇంట్లోనూ ఆఫీసు పని అంటూ చిరాకులు, పరాకులు, ఇలా అంటున్నారని కాకపోయినా రెంటికీ మధ్య హద్దు తప్పదు. లేంటే మనకే ఒత్తిడి. కాబట్ట.. వేళలు పక్కాకగా.. ఆఫీసు ఏదైనా పక్కా పనివేళలు ఉంటాయిగా! ఆ సమయంలోనే పని పూర్తవ్వాలి. రిమైండర్లే పెట్టుకుంటారో, టైమ్ టేబులే వేసుకుంటారో.. ఆ సమయం దాటాక బ్యాగు సర్దుకోవాల్సిందే అలాగని అర్జెంటు పనులున్నా వదిలేయమని కాదు. అత్యవసరాల్లో అయితే ఎవరైనా అర్థం చేసుకుంటారు. రోజూ ఇదే పరిస్థితి అయితేనే సమస్య. కాబట్టి, వివరంగా మెయిల్ పెట్టేయండి. అలాగే ఇంట్లో ఉన్నప్పుడు అత్య వసరమైతే తప్ప కాంటాక్ట్ అవ్వొద్దనీ చెబితే.. ఇల్లు ఆఫీసు సమన్వయం ఇబ్బంది అవదు.

నో చెప్పాలి... పని నేర్చుకోవాలి, గుర్తింపు తెచ్చుకోవాలి అనికొత్తల్లో చెప్పిన పనల్లా చేసేస్తాం. మరి తరవాత? ఏమనుకుంటారో అని కొనసాగిస్తాం.కొన్నిసార్లు మొహమాటమూ అడ్డొస్తుంది. పూర్తవక ఇంటిదాకా తెచ్చేస్తుంటాం. పని తప్పించుకోమని ఎవరూ చెప్పరు.కానీ భారమవుతోంటే మృదువుగానైనా కష్టమవుతుంది, చేయలను అని చెప్పేయండి. చెప్పక పోతే ఎలా?.. పనిపై ఎప్పుడు విరక్తి కలుగుతుందో తెలుసా? భారమైనా చేయాల్సి వచ్చినప్పుడే!



శారీరంగా ఆరోగ్యంగా ఉన్నా.. మానసికంగా కొన్నిసార్లు అలసిపోతుంటాం. ఆ సమయంలో విరామం కావాలని పిస్తుంది. కానీ మొహమాటం కొద్దీ పూర్తి చేస్తూ వస్తుంటాం. అదేమో విరక్తికి కారణమవు తుంది. దీన్నే 'బర్నవుట్'గా చెబుతున్నారు. అంతవరకూ రావొద్దంటే పైవాళ్లకి విరామం కావాలని చెప్పండి, తీసుకోండి. సెలవులు దాచు కోవడం మనకి అలవాటు భవిష్యత్తులో అవసరమవుతుంది అన్న బెంగ. తీరా సెలవు సమయానికి వేరెవరికో అవసరం రావొచ్చు. దీంతో అసంతృప్తి. కాబట్టి, భవిష్యత్తు సంగతి తరవాత. అప్పటికి తీసుకోండి. ఒత్తిడి ఇంటిదాకా చేరదు. ▫

# నూనె మరకలు మాయమైపోతాయి !

తాలింపు వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు,, బూరెల్లాంటి పిండివంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే లేదు. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చిందే 'గ్రీజ్ స్ప్లాటర్ గార్డ్' లేదా 'స్టవ్ షీల్డ్' ఇది నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైనందున తుప్పు పట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసరమైనట్లు అమర్చడానికి వీలుగా ఉంటుంది.





నాన్‌స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపు తుందీ సాధనం. ▫







# భారత్-బంగ్లా టెస్ట్ మూడో రోజు ఔట్

## బంతి పడకుండానే రద్దయిన మ్యాచ్

**ఢిల్లీ:** వర్షంతో పాటు, స్టేడియంలో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ వరుసగా రద్దవుతున్నాయి. తాజాగా మూడోరోజు ఆదివారం ఆటకూడా క్యాన్సిల్ అయింది. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. ఆదివారం ఉదయం నుండి వర్షం పడనప్పటికీ నిర్వహకులు కాన్పూర్ గ్రౌండ్‌ను సిద్ధం చేయలేకపోయారు. మ్యాచ్ పూర్తిగా రద్దు కావడం వరుసగా ఇది రెండో రోజు. ఈ మ్యాచ్ మరో రెండురోజుల ఆట మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఈ 2రోజుల ఆటకూడా సజావుగా సాగే అవకాశాలు కనిపించడం లేదు. కాగా తొలి రోజు ఆటలో కేవలం 35 ఓవర్లు మాత్రమే సాధ్యం కాగా, ఆ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. వర్షం కురువడంతో మ్యాచ్ ఆలస్యంగా మొదలైంది. బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. అయితే ఇక వర్షం జోరు కావడంతో తొలి రోజు ఆటను అర్థంతరంగా నిలిపేశారు. ఇక రెండో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. ఇప్పుడు మూడో రోజు కూడా వర్షం లేనప్పటికీ ఆడేందుకు గ్రౌండ్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను కూడా రద్దు చేశారు.

## యోగిబో ఛాలెంజ్ కప్ టోర్నీలో.. గుల్‌వీర్‌కు స్వర్ణం




**ఢిల్లీ:** యోగిబో అథ్లెటిక్స్ ఛాలెంజ్ కప్ టోర్నీలో భారత్ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఈ ఛాలెంజ్ కప్ టోర్నమెంట్ భారత్ అథ్లెట్ గుల్‌వీర్ సింగ్ 5000 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం నెగ్గడంతో పాటు, కొత్త జాతీయ రికార్డును సైతం నెలకొల్పాడు. ఈరేసులో 26 ఏళ్ల గుల్‌వీర్ 5000 మీటర్ల దూరాన్ని 13 నిముషాల 11.82 సెకన్లలో పూర్తి చేశాడు. తద్వారా 13 నిముషాల 18.92 సెకన్లతో తన పేరిట ఉన్న జాతీయ రికార్డును గుల్‌వీర్ బద్దలు కొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో పోర్ట్‌లాండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో గుల్‌వీర్ ఈ సమయాన్ని నమోదు చేశాడు.

## బెంగళూరు ఫుట్‌బాల్ టీమ్ హ్యాట్రిక్



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసింది. మోహన్ బగాన్ సపర్ జెయింట్ క్లబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగుళూరు ఫుట్‌బాట్ క్లబ్ 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. బెంగుళూరు తరపున ఎడ్గర్ మెండెజ్ 9వ నిముషంలో, సురేశ్ సింగ్ 20వ నిముషంలో, భారత్ మాజీ కెప్టెన్ సునీల్ ఛైత్రి 51వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఇండియన్ సూపర్ లీగ్ చరిత్రలోనే సునీల్ ఛైత్రికిది 64వ గోల్ కావడం విశేషం. దీంతో ఈ గోల్‌తో ఇండియన్ సూపర్ లీగ్‌లో అత్యదిక గోల్స్ చేసిన ప్లేయర్‌గా సునీల్ అవతరించాడు. 63 గోల్స్‌తో నైజీరియా (హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్)కు చెందిన బార్ట్ ఒగ్బెచె పేరిట ఉన్న రికార్డును సునీల్ అధిగమించాడు. ఇక మరో మ్యాచ్‌లో ఒడిశా ఫుట్‌బాల్ క్లబ్ 2-1తోట జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ కల్బ్ జట్టును ఓడించింది.

# ఆరుగురు ఆటగాళ్లు రిటైన్

### పర్స్ వాల్యూ రూ.120 కోట్లకు పెంపు

### ఆర్టీఎం కార్డు మళ్లీ అమలు

### ఐపిఎల్ మెగా వేలం నిబంధనలు ఖరారు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 టోర్నీ నిమిత్తం రెండు నెలల్లో జరగాల్సిన ఆటగాళ్ల వేలానికి సంబంధించిన నిబంధనలు ఖరారయ్యాయి. ఇందులో రిటైన్, పర్స్ వాల్యూ, ఆర్టీఎం కార్డు తదితర అంశాలల్లో ఫ్రాంచైజీలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఈ నిబంధనలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తాజగా జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ఫ్రాంచైజీలు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతినిచ్చింది. ఇప్పటి వరకూ నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు (జట్టులో అట్టిపెట్టుకోవడం) అవకాశం ఉండగా, తాజాగా దాన్ని ఆరుగురుకు పెంచింది. అతేకాకుండా ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ వాల్యూను 120 కోట్ల రూపాయలకు పెంచారు. గతంలో ఈపర్స్ విలువ90 కోట్ల రూపాయలుగా ఉండేది. దానికి అదనంగా మరో 30 కోట్ల రూపాయలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక అట్టిపెట్టుకున్న ఆరుగురు కోసం పర్స్ విలువ నుండి ఒక్కో ఫ్రాంచైజీ 75 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సిఉంటుంది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ఉంది. అలాగే ఆర్టీఎం కార్డును ఈ సీజను నుండి తిరిగి తెరవాలని మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త రూల్స్ ప్రకారం అంటిపెట్టుకునే ఆరుగురు ఆటగాళ్లలో ఒకరు కచ్చితంగా అన్ క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. అన్ క్యాప్డ్ ప్లేయర్లు ఇద్దరైనా ఫర్వాలేని నిబంధనల్లో పేర్కొంది. ఇత తమ జట్టులో అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి 18 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు చొప్పున ఫ్రాంచైజీ చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రెండు రిటెన్షలకు వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను వెచ్చించాలి. అదేవిధంగా నాలుగు, ఐదో ప్లేయర్‌ను రిటైన చేసుకోవడానికి వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను ఇవ్వాల్సి ఉంటుంది. దీతో ఫ్రాచంఐజీ ఐదుగురు ఆటగాళ్లపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అవుతుంది. అంటే ఆయా ఫ్రాంచైజీల పర్స్‌లో ఇంకా 45 కోట్ల రూపాయలు మిగిలి ఉంటాయి. ఆ మొత్తాన్ని మెగా వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఉపయోగించుకోవచ్చు. మరోపక్క ఇకపై ఐపీఎల్‌లో ఆడే క్రికెటర్లపై కాసుల వర్షం కురవనుంది. ఐపీఎల్-2025 నుండి క్రికెటర్లకు మ్యాచ్ ఫీజు కింద 7.50 లక్షల రూపాయలను అందిచేయాలని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్ణయించారు. గతంలో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజు 3 లక్షల రూపాయల నుండి 4 కోట్ల రూపాయల వరకూ ఉండేది. అలాగే గత ఏడాది తీసుకువచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన కూడా 2027 ఐపీఎల్ సీజను వరకూ కొనసాగనుంది.



### ఓపెన్ సూపర్ టోర్నీలో..

## గాయత్రి, త్రిసా జోడీకి కాంస్యం

**ఢిల్లీ:** మకావు ఓపెన్ సూపర్-300 టోర్నీలో భారతన యువ ద్వయం గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీకి కాంస్య పతకం దక్కింది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లోగాయత్రి-త్రిసా జోడీ 17-21, 21-16, 10-21తో చైనీస్ తైపీ జంట హు పీ షాన్, హంగ్ ఎన్‌జు చేతిలో పోరాడి ఓడింది. మూడో సీడ్‌గా బరిలోకి దిగినగాయత్రి, త్రిసా చైనీస్ జోడీకి ధీటైన పోటీనివ్వడంలో విఫలయ్యారు. తొలి గేమ్‌లో ఒకింత ప్రతిఘటన కనబరిచినా వీరు రెండోగేమ్ గెలిచి పోటీలోకి వచ్చారు. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థి నుండి ఊహించని పరాజయం ఎదురైంది. వీరి నిష్క్రమణతో మకావు ఓపెన్‌లో భారత్ పోరాటం కాంస్య పతకంతో ముగిసింది.

# టెస్టు సిరీస్ లంక కైవసం

### న్యూజిలాండ్‌పై 2-0తో ఘన విజయం



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో శ్రీలంకక ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో లంక క్లీన్ స్వీప్ చేసింది. 514 పరుగుల భారీ వెనకంజతో ఫాలో ఆన్ ఆడిన కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక అరంగేట్ర పేసర్ నిషాన్ పీరిస్ అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు పీరిస్ 6 వికెట్లతో సత్తా చాటాడు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కాన్వే 61 పరుగులు, టామ్ బ్లండెల్ 60 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 78 పరుగులు, మిచెల్ శాంట్నర్ 67 పరుగులతో హాఫ్ సెంచరీలు చేశారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కాస్త పోరాట పటిమ చూపిన న్యూజిలాండ్ తొలి ఇన్నంగ్స్‌లో మాత్రం దారుణంగా ప్రదర్శన కనపరచింది.. కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయి ఘోర అప్రతిష్టను మూటగట్టుకుంది.

లంక బౌలర్లు ధాటికి న్యూజిలాండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. న్యూజిలాండ్ బ్యాటర్లలో మిచెల్ శాంట్నర్ 51 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సుతో టాప్ స్కోరర్ కాగా, రచిన రవీంద్ర 10 పరుగులు, డారిల్ మిషెల్ 13 పరుగులు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టామ్ లాథమ్ 2 పరుగులు, డ్వేన్ కాన్వే 9 పరుగులు, కేన్ విలియమ్సన్ 77 పరుగులు, ఎజాజ్ పటేల్ 8 పరుగులు, టామ్ బ్లండెల్ ఒక పరుగు, గ్లెన్ ఫిలిప్స్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 6 వికెట్లు, నిషాన్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల భారీ స్కోర్ చేసింది. కమిందు మెండిస్ 182 పరుగులు, చండీమాల్ 116 పరుగులు, కుశాల్ మెండిస్ 106 పరుగులతో అద్భుతమైన సెంచరీలతో మెరిశారు. అనంతరం బ్లాక్ క్యాప్స్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులకే ఆలౌట్ కావడంతో, శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 514 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# అక్టోబరు 1 నుంచి మారనున్న రూల్స్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రతి నెలలో మాదిరిగానే వచ్చే నెలలో కూడా ఇన్వెస్ట్‌మెంట్స్, సేవింగ్స్ వంటి వాటికి సంబంధించిన చాలా నిబంధనలను మారతాయి. ఈ కథనంలో వచ్చే నెలలో ఏ రూల్స్ మారుతాయనే విషయం తెలుసుకుందాం. 2024 అక్టోబర్ 1 నుంచి స్మాల్ సేవింగ్ రూల్స్ మారనున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఖాతాల వంటి పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు ఖాతాలు కొత్త సర్దుబాట్లకు లోబడి ఉంటాయి. రెగ్యులర్ కానీ నేషనల్ స్మాల్ సేవింగ్ (ఎన్ఎస్ఎస్) ఖాతాలపై కూడా కొంత ప్రభావం ఉంటుంది. కొన్ని అకౌంట్స్ క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, 2024 అక్టోబర్ 1 నుంచి మీరు రూ.10వేలు ఖర్చు చేయడం ద్వారా రెండు కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందవచ్చు. మునుపటి కేలండర్ త్రైమాసికంలో చేసిన ఖర్చులు తర్వాత కేలండర్ త్రైమాసికానికి యాక్సెస్‌ను అన్‌లాక్ చేస్తాయి.

వచ్చే నెల ప్రారంభం నుంచే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డులో కొన్ని మార్పులు జరగనున్నాయి. స్మార్ట్ బై ప్లాట్‌ఫామ్‌లో, ఆపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే, అందులో వచ్చే రివార్డ్ పాయింట్స్ కేవలం ప్రొడక్ట్‌కు మాత్రమే వర్తిస్తాయి. ఇప్పుడు 1వ తేదీ నుంచి స్మార్ట్‌బై పోర్టల్ ప్రతి క్యాలెండర్ త్రైమాసికానికి 50వేల రివార్డ్ పాయింట్ల చొప్పున తనిష్క్ వోచర్ల కోసం రివార్డ్ పాయింట్ల రిడీమ్‌ను పరిమితం చేస్తుంది. ఈ మార్పులు ఇన్ఫినియా, ఇన్ఫినియా మెటల్ కార్డులకు మాత్రమే వర్తిస్తాయి. కేంద్ర బడ్జెట్ సమయంలో సెక్షన్ 194డిఎ-జీవిత బీమా పాలసీకి సంబంధించి చెల్లింపును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. ఇది అక్టోబర్ 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. సెక్షన్ 194జి లాటరీ టిక్కెట్ల విక్రయంపై కమీషన్ తదితరాలను కూడా 5 నుంచి 2 శాతానికి తగ్గించాలని పేర్కొన్నారు. ఇది కూడా 1వతేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది. కమిషన్ లేదా బ్రోకరేజీ చెల్లింపులు, హెచ్‌యుఎఫ్‌లు చేసే అద్దె చెల్లింపులు వంటి వాటికి అక్టోబర్ 1 నుంచి టిడిఎస్ రేట్లు తగ్గుతున్నట్లు తెలిసింది.




## ఈక్విటీల్లోకి రికార్డుస్థాయిలో ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:** భారత ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాల కంటే వేగంగా వృద్ధిచెందుతున్న తరుణంలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. తాజాగా డిపాజిటరీల డేటా చూపించిన దాని ప్రకారం, విదేశీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 27 నాటికి భారతీయ ఈక్విటీల్లోకి రూ.57,359 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఇది గత తొమ్మిది నెలలతో పోలిస్తే, రికార్డు స్థాయిగా నిలిచింది. రూ.66,135 కోట్ల పెట్టుబడులు పెట్టిన డిసెంబర్ 2023 తర్వాత ఇదే అత్యధిక నికర ఇన్‌ఫ్లో. ప్రస్తుత డేటాను చూసినట్లయితే, ఈక్విటీలలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు 2024లో రూ.లక్ష కోట్ల మార్కును అధిగమించాయి. ప్రపంచ వడ్డీ రేటు సడలింపు, బలమైన ఫండమెంటల్స్‌తో భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో రాబోయే రోజుల్లో ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు బలంగా ఉండే అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా ద్రవ్యోల్బణం నిర్వహణ, లిక్విడిటీకి సంబంధించి ఆర్‌బిఐ నిర్ణయాలు ఈ ఊపును కొనసాగించడంలో కీలకం అవుతాయని స్మాల్‌కేస్ మేనేజర్, రీసెర్చ్ అనలిస్ట్ సంస్థ గోల్ఫిఐ వ్యవస్థాపకుడు అండ్ సిఇఒ రాబిన్ ఆర్య అన్నారు. సెప్టెంబర్ 18న అమెరికా ఫెడ్ 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీరేటును తగ్గించడంతో భారతీయ మార్కెట్లో లిక్విడిటీ పెరుగుతుంది. సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను తగ్గించడంతో తమ డబ్బులను భారత ఈక్విటీ మార్కెట్లోకి తరలించారు. మొత్తంగా




## వాణిజ్యం

## బ్లాక్ టికెట్ల వ్యవహారంపై బుక్‌మై షో వివరణ

**ముంబై, సెప్టెంబరు 29:** బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బ్లాక్ టికెట్లు విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి ముంబై పోలీసులు శనివారం సమన్లు జారీచేశారు. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనిపై తాజాగా బుక్‌మై షో స్పందించింది. అనధికారంగా టికెట్లు విక్రయించిన వారితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై బుక్‌మై షో అధికారిక ప్రతినిధి మాట్లాడుతూ, కోల్డ్ ప్లే కన్సర్ట్ కోసం సెప్టెంబర్ 22న బుక్‌మై షోలో టికెట్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఏకంగా 1.2 మిలియన్ల మంది టిక్కెట్ బుకింగ్ కోసం లాగిన్ అయ్యారు. ప్రతి అభిమానికి టిక్కెట్లు అందాలనే ఉద్దేశంతో ఒక్కో వినియోగదారుడు 4 టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు పరిమితి విధించాం అని ఆయన అన్నారు. అభిమానుల కోరిక మేరకు మూడో షోను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టికెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అమిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌పై టికెట్ ధర వాస్తవానికి రూ.2,500 ఉందని, కానీ థర్డ్ పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. దీంతో ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ బుక్‌మై షో కంపెనీ సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపిన విషయం విదితమే.




## ట్రాఫిక్ జరిమానాలతో బీమా పాలసీల లింక్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇటీవలికాలంలో మృతుల సంఖ్య బాగా పెరిగింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా భారతీయ రోడ్లు, వాహనాలను సురక్షితంగా మార్చాలని చెబు తున్నారు. ఈ నేపథ్యంలో వాహన బీమా ప్రీమియం లను ట్రాఫిక్ జరిమానాల సంఖ్యతో లింక్ చేయడం వల్ల ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే అలవాటు ఉన్న వారిని కట్టడి చేయవచ్చని చెబుతున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2022లో 4.57 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దీనివల్ల 1.55 లక్షల మంది మరణించారు. ఉల్లంఘనల్లో, అతి వేగం ప్రమాదాలకు మొదటి కారణం కాగా, ట్రాఫిక్ సిగ్నల్ ఉల్లంఘనల తర్వాతి స్థానంలో ఉంది. మెరుగైన రోడ్లు, సురక్షితమైన వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల నుంచి అవగాహన వంటి అంశాల్లో కచ్చితంగా వాహనదారులు అవగాహనతో ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చేయాలంటే కచ్చితంగా బీమా ప్రీమియంను లింక్‌చేయడమే మార్గమని కొంత మంది నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యవస్థను అమలు చేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి బీమ నియంత్రణ, ఐఆర్‌డిఎఐతో చర్చలను ప్రారంభించేందుకు జోక్యం చేసుకోవాలని సక్సేనా కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



## 280% పెరిగిన క్విక్ కామర్స్ పరిశ్రమ

**ముంబై, సెప్టెంబర్ 29:** కూరగాయలు, కిరాణా సరుకులు మొదలగు నిత్యావసరాలను విక్రయించే క్విక్ కామర్స్ పరిశ్రమ ద్వారా అమ్మకాలు గత రెండేళ్లలో 280శాతం పెరిగినట్లు ఆర్థిక సేవల సంస్థ క్రిసియం నివేదిక వివరించింది. ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను 15 నిమిషాల్లో గుమ్మంలోకి చేరుస్తూ వేగంగా దూసుకుపోతున్న క్విక్ కామర్స్ పరిశ్రమ వాణిజ్య విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో 500 మిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 280 శాతం పెరుగుదలను నమోదు చేసిందని నివేదిక పేర్కొంది. తక్కువ సమయంలోనే చిన్న ఆర్డర్లను వేగంగా డెలివరీ చేయడం, సంస్థలు ఉత్పత్తులపై ఆఫర్లు ప్రకటించడం వంటి కారణాల వల్ల క్విక్ కామర్స్ పరిశ్రమ సాంప్రదాయ ఇ-కామర్స్ పరిశ్రమ కంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది. నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్విక్ కామర్స్ పరిశ్రమ వార్షికంగా 73శాతం వృద్ధి చెందింది. అలాగే ఇ-కామర్స్ విభాగం వార్షికంగా 14శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2024లో క్విక్ కామర్స్ పరిశ్రమ విలువ 3.34 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 2029 నాటికి 9.95 బిలియన్లకు చేరుతుందని అంచనా. మార్కెట్లో ఉన్న పోటీ కారణంగా ఖర్చులను తగ్గించుకుని, వినియోగదారులకు మరింత తక్కువకు ఉత్పత్తులను అందించడానికి చాలా కంపెనీలు ప్రాముఖ్యతను ఇస్తున్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.